

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**Voice of the leader**

నా తప్పు ఉంటే విచారణ చేసి అరెస్ట్ చేయాల్సింది. చట్టం ముందు అందరూ సమానమే. చట్టాన్ని గౌరవిస్తా. నోటీసు ఇవ్వకుండా నన్ను అన్యాయంగా అరెస్టు చేశారు. ఇదే నా బాధ... నా ఆవేదన... నా ఆక్రందన. జైల్లో ఉంచి మానసిక క్షోభకు గురి చేస్తున్నారు. ఈ వయసులో నాకు పెద్ద పనిష్మెంట్ ఇచ్చారు. 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో నేను చేసిన అభివృద్ధి తెలుగు రాష్ట్రాల్లో కనిపిస్తుంది. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER





# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


**Voice of the leader**

నా తప్పు ఉంటే విచారణ చేసి అరెస్ట్ చేయాల్సింది. చట్టం ముందు అందరూ సమానమే. చట్టాన్ని గౌరవిస్తా. నోటీసు ఇవ్వకుండా నన్ను అన్యాయంగా అరెస్టు చేశారు. ఇదే నా బాధ... నా ఆవేదన... నా ఆక్రందన. జైల్లో ఉంచి మానసిక క్షోభకు గురి చేస్తున్నారు. ఈ వయసులో నాకు పెద్ద పనిష్మెంట్ ఇచ్చారు. 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో నేను చేసిన అభివృద్ధి తెలుగు రాష్ట్రాల్లో కనిపిస్తుంది. - నారా చంద్రబాబునాయుడు


తెలుగుదేశం.. మీసం తిప్పుతోంది! 2

చంద్రబాబుని నిర్దోషిగా నిరూపించి ప్రజలముందుకు తీసుకొస్తాం 4

సుప్రీంకోర్టుకు వెళతాం: పట్టాభి 4




# అంతులేని మానసిక క్షోభ!

**ఈ వయసులో పెద్ద శిక్ష.. ఇది నా బాధ, ఆవేదన, ఆక్రందన ◆ చట్టాన్ని గౌరవిస్తా, న్యాయం గెలవాలి: చంద్రబాబు**

**24 వరకు రిమాండ్ పొడిగింపు ◆ రెండు రోజులు పోలీస్ కస్టడీకి అనుమతి**

విజయవాడ: జైలులో ఉంచి తనను మానసిక క్షోభకు గురిచేస్తున్నారని తెదేపా అధినేత చంద్రబాబు ఏసీబీ కోర్టు న్యాయ మూర్తికి తెలిపారు. తన హక్కులను రక్షించాలని... న్యాయాన్ని కాపాడాలని ఆయన కోరారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టయిన చంద్రబాబు రిమాండ్ ముగియడంతో పోలీసులు ఆయన్ను వర్చువల్‌గా కోర్టులో హాజరు పరిచారు. ఈ సందర్భంగా కస్టడీపై న్యాయమూర్తి చంద్రబాబు అభిప్రాయాన్ని కోరారు.

45ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితం నాది. నోటీ సు ఇవ్వకుండా నన్ను అరెస్ట్ చేశారు. నా తప్పు ఉంటే విచారణచేసి అరెస్ట్ చేయాల్సింది. నేను చేసి న అభివృద్ధి తెలుగు రాష్ట్రాల్లో కనిపిస్తుంది. అన్యా యంగా అరెస్ట్ చేశారు. ఇది నాబాధ... నా ఆవేదన... నా ఆక్రందన. ఈ వయసులో నాకు పెద్ద పనిష్మెంట్ ఇచ్చారు. నాపై ఉన్నవి ఆరోపణలు మాత్రమే... అవి నిర్ధారణ కాలేదు. చట్టం ముందు అందరూ సమానమే...చట్టాన్ని గౌరవిస్తా, న్యాయం గెలవాలి అని చంద్రబాబు న్యాయమూర్తితో చెప్పారు.

- మిగతా 2లో..

### ఆరోపణలు మాత్రమే... నేర నిరూపణ కాలేదు:

**చంద్రబాబుతో న్యాయమూర్తి**

అనంతరం చంద్రబాబుతో న్యాయమూర్తి మాట్లాడుతూ మీరు పోలీసు కస్టడీలో లేరు... జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నారు. మీరు దీన్ని శిక్షగా భావించొద్దు. మీపై వచ్చినవి ఆరోపణలు మాత్రమే... నేరనిరూపణ కాలేదు. చట్టం, నిబంధనల ప్రకారమే మీకు రిమాండ్ విధించాం. జైలులో సౌకర్యాల విషయంలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా? సౌకర్యాలు అవసరమైతే దానికి అనుగుణంగా ఆదేశిస్తాం అని చెప్పారు.

## అసెంబ్లీని బహిష్కరిస్తున్నాం!



◆ ఈ సమావేశాలు ముగిసేవరకు ఉభయసభలకు వెళ్లబోమని ప్రకటించిన అచ్చెన్నాయుడు

◆ స్పీకర్‌పై ఉన్న గౌరవం పోయింది

◆ సభలో జరిగేవి ప్రజలకు తెలియకుండా కట్టడి చేస్తున్నారు

2

### అక్రమ సస్పెన్షన్లు..

## అసభ్య దూషణలు!



- వైసీపీ కార్యాలయంలా అసెంబ్లీని మార్చేశారు
- కౌరవసభలో ధృతరాష్ట్రుడిలా స్పీకర్ తీరు
- ముఖ్యమంత్రి సైగ చేస్తాడు.. ఆయన పాటిస్తాడు

3

## చంద్రబాబుకు దక్కని ఊరట

◆ క్వాష్ పిటిషన్ కొట్టివేసిన హైకోర్టు

◆ సుప్రీంకోర్టుకు వెళ్లాలని నిర్ణయం

3



### న్యాయస్థానాల మీద మాకు గౌరవం ఉంది

హైకోర్టు తీర్పుతో టీడీపీ వెనకడుగు వేయదు: అచ్చెన్నాయుడు

4




**చంద్రబాబుపై అవినీతి బురద చల్లేందుకే**

## స్కిల్‌పై జగన్ ప్రభుత్వ దుష్ప్రచారం: కేశవ్

- ఏ దేశానికి, ఏ రాష్ట్రానికి కనిపించని అవినీతి జగన్‌కు మాత్రమే కనిపిస్తోంది
- వ్యక్తిగత విద్వేషాలతో చంద్రబాబుకి కష్టం కలిగించారు.. అంతిమంగా రాష్ట్ర యువత భవితపై నిప్పులు పోశారు
- పేద, మధ్యతరగతి కుటుంబాల యువత ఆశల్ని జగన్ సర్కార్ మొగ్గ దశలోనే చిదిమేసింది
- 40 శిక్షణా కేంద్రాల్లోని పరికరాలు, సాఫ్ట్‌వేర్ జగన్ ప్రభుత్వానికి, సీఐడీకి కనిపించవు
- ఎక్కడా జరగని, ఎలాంటి ఆధారాలులేని అవినీతి మాత్రమే కనిపిస్తుంది
- ముందు అరెస్ట్ చేసి తరువాత ఆధారాలు చూపిస్తారట • రివర్స్ టెండరింగ్ మాదిరే రివర్స్ ఇన్వెస్టిగేషన్ చేస్తున్నారు

5,6

# అసెంబ్లీని బహిష్కరిస్తున్నాం!

అమరావతి: ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తున్నట్లు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. ఈ సమావేశాలు పూర్తయ్యే వరకు ఉభయ సభలకు టీడీపీ సభ్యులు వెళ్లబోరని స్పష్టం చేశారు. శుక్రవారం అసెంబ్లీ నుంచి సస్పెండైన అనంతరం పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడుతూ టీడీపీ వాయిదా తీర్మానం చదివే స్థితిలో కూడా స్పీకర్ లేరని విమర్శించారు. మేం మాట్లాడుతుంటే మైకులు ఆపేస్తారు. ముఖ్యమంత్రి, మంత్రులకు మాత్రం గంటల తరబడి అవకాశమిస్తారు.. నాలుగున్నరేళ్లుగా ఇదే తంతు. స్పీకర్ వైఖరి... అధికారపక్షం తీరును నిరసిస్తూ ఈ సమావేశాలు ముగిసేవరకు ఉభయసభల్ని టీడీపీ బహిష్కరిస్తోందని స్పష్టం చేశారు. టీడీపీ ఇచ్చిన వాయిదా తీర్మానం చాలా స్పష్టంగా ఉంది. ప్రధానప్రతిపక్షం ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని ఒక్క అక్షరం పొల్లు పోకుండా చదవాల్సిన స్పీకర్ దాన్ని పక్కన పెట్టడం నిజంగా బాధాకరం. చంద్రబాబునాయుడిపై పెట్టిన అక్రమకేసులు వెంటనే ఎత్తి వేయాలి.. ఆయన విషయంలో తప్పుచేసినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని కోరుతూ మేం తీర్మానం ఇచ్చాం. మా తీర్మానంపై చర్చిస్తామని చెబుతున్నవారు గతంలో శాసనసభలో చర్చలు ఎలాజరిగాయో, ఒక్కసారి గుర్తుచేసుకుంటే మంచిదని అచ్చెన్నాయుడు హితవు పలికారు.

**నాలుగున్నరేళ్ల నుంచి ఏనాడైనా ఈ ప్రభుత్వం ప్రజాసమస్యలపై చర్చించిందా?**

రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న స్పీకర్ ఏకపక్షంగా వ్యవహరించడం వల్ల, వైసీపీ శాసన సభ్యుడిగా పని చేయడం వల్ల అధికార పక్షానిదిపై చేయి అవుతోంది తప్ప నాలుగున్నరేళ్లలో ఎప్పుడూ ప్రతిపక్షానికి అవకాశమివ్వలేదు. మమ్మల్ని మాట్లాడకుండా చేసి, వాళ్లు మాత్రం సినిమాలు చూపిస్తుంటారు. చాలా సందర్భాల్లో చెప్పాం.. మీరు చూపించే సినిమాలకంటే మేం చూపించే సినిమాలు ప్రజలకు చూపిస్తే వాస్తవాలు తెలుస్తాయని. ముఖ్యమంత్రి, మంత్రులు ఎప్పుడూ టీడీపీ ప్రభుత్వం చేసిన పనులపైనా, చంద్రబాబునాయుడిపైనా దుమ్మెత్తి పోయడం తప్ప ఏనాడూ అర్థవంతంగా చర్చ జరిపింది లేదు. మేం వాస్తవాలు చెప్పడానికి ప్రయత్నిస్తే మా మైకులు ఆపేస్తారు. ఈ ప్రభుత్వం వచ్చినప్పటినుంచీ ఇదే జరుగుతోంది. ఈ ముఖ్యమంత్రి.. ప్రభుత్వం ముందు చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి, చేసిన తప్పుకి ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి. అది చేశాక ప్రత్యేకంగా ఒక ఐదురోజులు అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి, అచ్చం అవినీతిపైనే చర్చిద్దాం. ఆ సమావేశాల్లో జగన్‌రెడ్డి చేసిన అవినీతి..ఆయనపై ఉన్న కేసులు.. న్యాయస్థానాల్లో విచారణ ఎదుర్కొంటున్న తీరుతో పాటు, ఈ ప్రభుత్వం కక్షతో చంద్రబాబుపై పెట్టిన తప్పుడు కేసులపై కూడా చర్చిద్దాం. ఈ విధంగా జరిగే సమావేశాలను స్థానిక, జాతీయ మీడియాకు ప్రత్యక్ష ప్రసారం చేసే అవకాశం కల్పిద్దాం. అప్పుడు ఎవరి బాగోతం ఏమిటో ప్రజలకు కూడా అర్థమవుతోంది. ముందు ప్రభుత్వం ఈ పనిచేస్తే అన్ని అంశాలపై ఎన్నిరోజులైనా చర్చించడానికి మేము సిద్ధమే. అవసరమైతే ఈవిధంగా నిర్వహించే ప్రత్యేక సమావేశాలకు మా నాయకుడిని కూడా తీసుకొస్తాం. సభలో అడుగుపెట్టనని ఆయన గతంలోనే చెప్పారు. కానీ మేం ఆయన్ని ఒప్పించి తీసుకొస్తాం. మేం చేసిన ప్రతిపాదనకు అధికారపార్టీ సిద్ధమేనా అని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు.

**మమ్మల్ని యూజ్‌లెస్ ఫెలోస్ అని.. వైసీపీ వాళ్లను మన సభ్యులు అన్నప్పుడే స్పీకర్‌పై ఉన్న గౌరవం పోయింది**

శాసనసభను వైసీపీ కార్యాలయం కంటే దారుణంగా మార్చిన ఘనత ఈ స్పీకర్ దే. మమ్మల్ని 'యూజ్ లెస్ ఫెలోస్' అన్నారు.. మమ్మల్ని అలా తిట్టిన వ్యక్తి చెప్పేది మేం ఎందుకు వినాలి. అనుభవం ఉన్న వ్యక్తి స్పీకర్ స్థానంలో ఉన్నప్పుడు, ఆ స్థానం విలువను ఎలా కాపాడాలో కూడా తెలియకపోతే ఎలా? మమ్మల్ని యూజ్ లెస్ ఫెలోస్ అని వైసీపీ వాళ్లను 'మన సభ్యులు' అని గౌరవంగా మాట్లాడటం ఏమిటి? తన వ్యాఖ్యలతో స్పీకర్ స్థానాన్నే ఆయన అగౌరవపరిచారని అచ్చెన్నాయుడు తప్పుబట్టారు.

**సభలో జరిగేవి ప్రజలకు తెలియకుండా స్పీకర్ కట్టడి చేస్తున్నారు కాబట్టే.. మేం సెల్ ఫోన్లలో వీడియాలు తీశాం**

వీడియోలు తీశామంటున్నారు... వీళ్లకు నచ్చినట్టు చేస్తుంటే మేం వీడియోలు తీయక ఏం చేయాలి? మేం 17 మందిమి ఉంటే, మా చుట్టూ 200మంది మార్షల్స్‌ను పెట్టారు. మా చుట్టూ గోడ కట్టినట్టు మార్షల్స్ నిలబడితే, స్పీకర్ ఏం చేస్తున్నాడో.. అధికారపార్టీ సభ్యులు ఏం చేస్తున్నారో మాకెలా తెలుస్తుంది? వాళ్లు ఒకరితో ఒకరు మాట్లాడుకోవచ్చు.. స్పీకర్‌కు మంత్రులు సైగలు చేయవచ్చు.. మేం మాత్రం నోరెత్తకూడదు? సాక్షి టీవీ ప్రసారాలకోసం ఆ ఛానెల్ సిబ్బందిని సభలోనే ఉంచుతున్నారు. మేం చేసేవి మాత్రమే సాక్షి టీవీలో వస్తాయి... వాళ్లు చేసేవి రావు. ఒక్క ఛానల్‌ను మాత్రమే సభ లోనికి ఎలా అనుమతిస్తారు? మీడియా అంటే సాక్షి పత్రిక.. సాక్షి ఛానల్ మాత్రమేనా? ధైర్యముంటే శాసనసభలో జరిగే ప్రతి పరిణామాన్ని నిరంతరాయంగా ప్రత్యక్ష ప్రసారం చేయగలరా? మేం మాట్లాడేటప్పుడు బయటికి తెలియకుండా ప్రకటనలు ప్రసారం చేస్తారు.. వాళ్లు మమ్మల్ని తిట్టేది మాత్రం ఆపకుండా ప్రసారం చేస్తారు. శాసనసభలో జరిగేది సభ్య సమాజానికి తెలియకుండా స్పీకర్ నియంత్రిస్తున్నారు కాబట్టే.. మేం సెల్ ఫోన్లలో వీడియోలు తీశాం. దానికే ఏదో మేం హత్యాయత్నం చేసినంతగా భావించి, మాపై కక్షతో సభాపతి వ్యవహరించారు. మేం ఎప్పుడూ ప్రజాస్వామ్యబద్ధంగానే వ్యవహరించాం. ఈ ముఖ్యమంత్రి, ఈ ప్రభుత్వం చేసే దుర్మార్గాలు, శాసనసభ ముసుగులో ఇష్టానుసారం రెచ్చిపోతుంటే మేం చూస్తూ ఊరుకోవాలా? మేం ఇచ్చిన వాయిదా తీర్మానం చదవడానికి కూడా స్పీకర్ నోరు తెరవనందునే మేం సభను బహిష్కరించి బయటకు వచ్చామని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

**ఈ సమావేశాలు ముగిసేవరకు ఉభయ సభలకు వెళ్లకూడదని నిర్ణయించుకున్నాం**

స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్‌పై చర్చిస్తామంటున్నారు. గత పదిరోజుల నుంచీ ఆ ప్రాజెక్ట్‌పై ఎలా దుష్ప్రచారం చేస్తున్నారో... వాస్తవాలు ఎలా తొక్కిపెట్టి చంద్రబాబుని తప్పుడు మనిషిగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారో చూస్తూనే ఉన్నాం కదా! మంత్రులు, ప్రభుత్వం, సీఐడీ అధికారులు ఎలా మాట్లాడుతున్నారో చూస్తున్నాం. శాసనసభలో జరుగుతున్న పరిణామాలకు కలతచెంది, అధికారపార్టీ సభ్యుల వైఖరిని నిరసిస్తూ ఈ సమావేశాలు ముగిసేవరకు టీడీపీ శాసనసభ్యులు, మండలి సభ్యులు ఉభయసభలకు వెళ్లకూడదని నిర్ణయించుకున్నాం. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లో వాస్తవాలు ప్రజలకు తెలియచేయడానికి మేం ఇప్పటికే అన్ని ఆధారాలను... వాస్తవాలను ప్రజల ముందు ఉంచామని అచ్చెన్నాయుడు తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించండి

### కేంద్ర న్యాయశాఖా మంత్రికి వినతి పత్రం

న్యూ ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కేంద్రానికి ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సంచాలకులు అట్లూరి నారాయణరావు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిందని, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అన్యాయంగా అరెస్ట్ చేసారని, కేంద్ర ప్రభుత్వం స్పందించి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరారు. ఆ మేరకు కేంద్ర న్యాయశాఖా మంత్రి అర్జున్ రామ్ మెఘ్వాల్‌ను ఢిల్లీలో కలిసి నారాయణరావు వినతిపత్రం సమర్పించారు.

## అంతులేని మానసిక క్షోభ!

(మొదటి పేజీ తరువాయి)

**రిమాండ్ ఈ నెల 24 వరకు పొడిగింపు**

టీడీపీ అధినేత చంద్రబాబు జుడిషియల్ రిమాండ్‌ను ఈ నెల 24 వరకు ఏసీబీ కోర్టు పొడిగించింది. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఆయనకు ఇతకు ముందు ఏసీబీ కోర్టు విధించిన రిమాండ్ ముగియడంతో రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ఉన్న చంద్రబాబును శుక్రవారం వర్చువల్‌గా న్యాయమూర్తి ముందు హాజరుపరిచారు.

**రెండు రోజులు సీఐడీ కస్టడీకి చంద్రబాబు**

స్కిల్ డెవలప్‌మెంట్ అక్రమ కేసులో అరెస్టయిన మాజీ ముఖ్య మంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబును రెండు రోజులపాటు సీఐడీ కస్టడీకి అప్పగిస్తూ ఏసీబీ కోర్టుఉత్తర్వులు ఇచ్చింది. 5 రోజులపాటు కస్టడీకి అప్పగించాలని సీఐడీ అధికారులు కోరినప్పటికీ 2రోజులు ఇస్తున్నట్టు ఏసీబీ కోర్టు స్పష్టం చేసింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో నిధులు ఎటుమళ్ళించారనే దానిపై విచారించాల్సి ఉందని ప్రభుత్వ న్యాయవాదులు కోర్టులో వాదించారు. ఆయనను విచారి స్తేనే ఈ కేసులో ఇంకా ఎవరెవరు ఉన్నార నేది వెలుగులోకి వస్తాయని ఏసీబీ కోర్టుకు సీఐడీ తరుపున న్యాయవాదులు విన్నవించారు.దీంతో సీఐడీ తరపు న్యాయవాది వాదనలతో న్యాయమూర్తి ఏకీభవించారు.చంద్రబాబును రెండురోజులు పాటు కస్టడీకి అప్పగిస్తూ ఏసీబీ కోర్టు ఉత్తర్వులు వెలువరించింది. మరోవైపు చంద్రబాబును రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లోనే విచారించాలని న్యాయమూర్తి ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

**విచారణకు ఏసీబీ కోర్టు జడ్జి విధించిన షరతులు:**

ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే విచారించాలి. విచారణ ఫొటోలు, వీడియోలు బయటకు రాకూడదు. విచారణ వివరాలను మీడియాకు వెల్లడించకూడదు. కస్టడీ విచారణ నివేదికను సీల్డ్ కవర్‌లో ఇవ్వాలి. విచారణ అధికారుల వివరాలు ఇవ్వాలి. చంద్రబాబును ఆయన లాయర్ల సమక్షంలోనే విచారించాలి. చంద్రబాబు ఆరోగ్యం, వయస్సు దృష్ట్యా అన్నిజాగ్రత్తలు తీసుకోవాలి. చంద్రబాబు విచారణను మేము ఎప్పటి కప్పుడు మానిటర్ చేస్తాం. కస్టడీ ముగిసిన వెంటనే కోర్టులో ప్రవేశ పెట్టాలి.

**అంగళ్లు కేసులో చంద్రబాబు బెయిల్‌పై విచారణ ఈ నెల 26కి వాయిదా**

ఉమ్మడి చిత్తూరు జిల్లా అంగళ్లలో చంద్రబాబు పర్యటన సందర్భంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. టీడీపీ శ్రేణులను చంద్రబాబు రెచ్చగొట్టడం వల్లే అల్లర్లు జరిగాయంటూ పోలీసులు కేసు నమోదుచేశారు. ఈ కేసులో చంద్రబాబును ఏ1గా చేర్చారు. మరోవైపు ఈ కేసులో ముందస్తు బెయిల్‌కోసం ఏపీ హైకోర్టులో చంద్రబాబు పిటిషన్‌దాఖలు చేశారు. చంద్రబాబు యాంటిసిపేటరీ బెయిల్ పిటిషన్‌ను శుక్రవారం విచారించిన హైకోర్టు తదుపరి విచారణను ఈనెల 26కి వాయిదా వేసింది.

## తెలుగుదేశం.. మీసం తిప్పుతోంది!

- చంద్రబాబు అక్రమ అరెస్టుపై గళమెత్తిన టీడీపీ ఎంపీలను అభినందించిన లోకేష్
- పార్లమెంటులో పార్టీ వాణిని ఘనంగా వినిపించారని ప్రశంసలు



న్యూఢిల్లీ: టీడీపీ అధినేత చంద్రబాబుని తప్పుడుకేసులో అక్రమంగా అరెస్టు చేయించిన సైకో జగన్‌తీరుపై దేశమంతాచర్చకు వచ్చేలా చేసిన టీడీపీ ఎంపీలను పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అభినందించారు. ఢిల్లీలో పార్టీ ఎం పీలతో శుక్రవారం ఆయన సమావేశం అయ్యారు. చంద్రబాబు అక్రమఅరెస్టుని పార్లమెంటులో చర్చకి తెచ్చి, దేశం దృష్టికి తీసుకెళ్లేందుకు ఎంపీలు గట్టిపోరాటం చేశారని ప్రశంసించారు. వైకాపా ఎంపీల హేళనలు, మాటల దాడులని తట్టుకుని సమర్థవంతంగా తెలుగుదేశం వాణిని పార్లమెంటులో వినిపించారని కొనియాడారు. భవిష్యత్ కార్యాచరణ, అనుసరించాల్సిన వ్యూహంపైచర్చించారు. ఈ సమావేశంలో ఎంపీలు కేశినేని నాని, గల్లా జయదేవ్, కింజరాపు రామ్మోహన్‌నాయుడు, కనకమేడల రవీంద్రకుమార్ పాల్గొన్నారు.

## టాంపా నగరంలో చంద్రబాబుకు మద్దతుగా నిరసనలు



మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా పార్టీ పిలుపు మేరకు జరుగుతున్న 'బాబుతో నేను' అనే కార్యక్రమంలో భాగంగా అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంలోగల టాంపా నగరంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. టాంపా ఎన్నారై టీడీపీ ఆధ్వర్యంలో 'బాబుతో నేను'అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నారై టీడీపీ టాంపా అధ్వర్యంలో నిర్వహించిన నిరసన ప్రదర్శనకు పెద్దఎత్తున యువకులు,టీడీపీ సానుభూతిపరులు,ఐటీ ఉద్యోగులు తరలివచ్చారు.చంద్రబాబు చేసిన తప్పేంటి? అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. నైపుణ్య శిక్షణ కేంద్రాలతో మన బిడ్డలకు ఉద్యోగాలు కల్పించడం నేరమా అని ప్రశ్నించారు. కుటుంబం కన్నా ప్రజలే ముఖ్యం అంటూ పగలు, రాత్రి కష్టపడటం తప్పా?.. ప్రజా సమస్యలు కోసం రోడ్డెక్కి ప్రభుత్వాన్ని నిలదీయడం అపరాధమా?.. అవినీతిపై జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం పాపమా? రాజకీయ కక్షతో చంద్రబాబుపై పెట్టినకేసును ఖండిద్దాం.. తప్పుడు కేసులపై గళమెత్తుదాం.. జగన్ కుట్రను ఎండగడదాం.. 'బాబుతో నేను' అని చాటి చెపుదాం అని రాసి ప్లకార్డులు చేతబట్టి ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు ఎన్నారై టీడీపీ టాంపా కమిటీ సభ్యుల బృందాన్ని చంద్రబాబు మద్దతుదారులు మనస్పూర్తిగా అభినందించారు.

## చంద్రబాబుకు
# దక్కని ఊరట

**క్వాష్ పిటిషన్ కొట్టివేసిన హైకోర్టు ◆ సుప్రీంకోర్టుకు వెళ్లాలని నిర్ణయం**



అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అక్రమ అరెస్టును సవాలు చేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించిన మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబుకు ఊరటదక్కలేదు.చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను ఏపీ హైకోర్ట్ కొట్టివేసింది.సీఐడీ తరుపు లాయర్లతో జడ్జి ఏకీభవించారు. పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్టు ఏకవాఖ్యంతో కోర్ట్ తీర్పునిచ్చింది. కాగా.. స్కిల్ డెవలప్‌మెంట్ అక్రమ కేసు, అక్రమ అరెస్టు వ్యవహారాలకు సంబంధించి తనపై నమోదైన ఎఫ్ఐఆర్, అనంతరం ఏసీబీ కోర్టు జారీ చేసిన రిమాండ్ ఉత్తర్వులను సవాలు చేస్తూ చంద్రబాబు క్వాష్ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఈ కేసులో రిమాండ్ చెల్లదని సవాలు చేసిన విషయం విధితమే. దీనిపై ఈనెల 19న వాదనలు జరిగాయి. చంద్రబాబు తరఫున సుప్రీంకోర్టు న్యాయవాదులు హరీశ్ సాల్వే, సిద్ధార్థ లూథ్రా, సీఐడీ తరపున సుప్రీంకోర్టు న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు తీర్పుని శుక్రవారానికి రిజర్వు చేసిన విషయం తెలిసిందే.

**ఇక సుప్రీంకోర్టుకు..**

ఏపీ హైకోర్టులో ఊరట దక్కకపోవడంతో దేశసర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టును ఆశ్రయించాలని టీడీపీ నిర్ణయించింది. హైకోర్ట్ తీర్పును సుప్రీంలో సవాలు చేయాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. దీనిపై ఇప్పటికే పార్టీ సీనియర్ నేతలు చర్చించి నిర్ణయం తీసుకున్నారు. సీఐడీ కస్టడీ పిటిషన్‌పై ఏసీబీ కోర్టు తీర్పు వెల్లడించిన నేపథ్యంలో జడ్జిమెంట్ కాపీలను పరిశీలించి శనివారం లేదా సోమవారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసే యోచనలో చంద్రబాబు తరఫు న్యాయవాదులు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ అంశంపై ఢిల్లీ పర్యట నలో ఉన్న నారా లోకేష్ సహా పలువురు టీడీపీ నేతలు సీనియర్ లాయర్లతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం అందుతోంది. దీంతో ఈరోజు లేదా రేపు సుప్రీంకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసే అవకాశం ఉంది. ఏపీ సర్కారు అక్రమ కేసులను సుప్రీంకోర్టులోనే తేల్చుకోవాలని చంద్రబాబు లాయర్లు నిర్ణయం తీసుకున్నట్లు టీడీపీ వర్గాలు చెప్తున్నాయి.

# అక్రమ సస్పెన్షన్లు.. అసభ్య దూషణలు!

- వైసీపీ కార్యాలయంలా అసెంబ్లీని మార్చేశారు
- కౌరవసభలో ధ్రుతరాష్ట్రుడిలా స్పీకర్ తీరు
- ముఖ్యమంత్రి సైగ చేస్తాడు.. ఆయన పాటిస్తాడు



అమరావతి: గౌరవ శాసనసభను కౌరవ సభగా మార్చేశారు. కౌరవసభలో ధ్రుతరాష్ట్రుడు అంధుడు. నేటి సభలో స్పీకర్ మాత్రం కళ్లుండీ చూడలేని గుడ్డివాడిలా వ్యవహరిస్తున్నారు. అంత కంటే దారుణంగా వైసీపీ కార్యాలయంగా మార్చే శారన్నా ఆశ్చర్యం లేదు. ముఖ్యమంత్రి సైగ చేస్తాడు. స్పీకర్ పాటిస్తాడన్నట్లుగా పరిస్థితి తయారయింది. నోరెత్తి మాట్లాడితే టీడీపీ సభ్యుల్ని అక్రమంగా సస్పెండ్ చేయటం, హేళనగా మాట్లాడుతూ, ఛీత్కరించుకోవటం స్పీకర్‌కు అలవాటుగా మారింది. టీడీపీ సభ్యుల్ని ఏదో విధంగా బయటకు పంపేసి తరువాత వైసీపీకి నచ్చినట్లుగా సభను నడుపుకోవటం.. ఏ సమావేశాల తీరు చూసినా ఇంతే. అసత్యాలతో, అభూత కల్పనలతో టీడీపీని, చంద్రబాబుని తిట్టడం... వైసీపీ సభ్యులంతా పోటీలు పడి పొగుడుతుంటే జగన్ రెడ్డి ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ ఉంటాడు. అసెంబ్లీలో వైసీపీకి 151 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. టీడీపీకి ఉన్న సభ్యులే బాగా తక్కువ. వారిలో మహా అయితే గట్టిగా ఓ పది మంది టీడీపీ సభ్యులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారు. కానీ వీరికి కూడా సమధానం చెప్పలేక వైసీపీ నైతికంగా మరోసారి పతనం అయింది. ప్రస్తుత సమావేశాల తొలిరోజే గురువారం 15 మంది టీడీపీ సభ్యుల్ని సస్పెండ్ చేశారు. వారిలో ముగుర్ని సమావేశాలు ముగిసేవరకూ సస్పెండ్ చేశామన్నారు. రెండో రోజు సభ ప్రారంభం కాగానే టీడీపీ సభ్యులు అచ్చెన్నాయుడు, అశోక్‌లపై సస్పెన్షన్ వేటు వేశారు. దీంతో సమావేశాల బహిష్కరణకు టీడీపీ నిర్ణయం తీసుకుంది. అసెంబ్లీ సమావేశాల తొలిరోజు చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై స్పీకర్ పోడియం వద్ద టీడీపీ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైసీపీ ఎమ్మెల్యేలు రెచ్చిపోయారు. బాలకృష్ణపై మంత్రులు మేరుగ నాగార్జున, అంబటి రాంబాబు అనుచిత వ్యాఖ్యలు చేశారు. బాలకృష్ణ కూడా రివర్స్ కౌంటర్ ఇచ్చారు. మీసాలు తిప్పి తొడకొట్టి హెచ్చరించారు. ఇలాంటి దాని కోసం చూస్తున్న అంబటి రాంబబు, మేరుగ నాగార్జున చెలరేగిపోయారు. ఇష్టారీతిన మాట్లాడారు. ఈ సందర్భంలో స్పీకర్ తీరు మరింత వివాదాస్పదమయింది. ఓ టీడీపీ సభ్యుడిని యూజ్ లెస్ ఫెలో అని తిట్టడమే కాకుండా.. టీడీపీ సభ్యులను చుట్టు ముట్టిన వైసీపీ సభ్యులను.. ఉద్దేశించి.. మన వాళ్లు అంతా వెనక్కి రావాలని పిలుపునిచ్చారు. స్పీకర్ అంపైర్ లాంటి వారు. కానీ ఆయన వైసీపీ తరపునే వ్యవహరిస్తున్నానని చెప్పకనే చెబుతున్నారు. ప్రతిపక్ష సభ్యుల్ని అవమానిస్తున్నా ఆయన నోటి వెంట మాట రాదు. పట్టుమని పది మంది సభ్యులకు సమాధానం చెప్పలేని దుస్థితికి అధికార పార్టీ దిగజారిపోయిందన్న విమర్శలు వస్తున్నాయి. అప్పటికీ పయ్యావుల, అనగాని సత్యప్రసాద్, కోటంరెడ్డిలను ఈ సెషన్ మొత్తం నుంచి ముందుగానే సస్పెండ్ చేశారు. మిగతా వారిని ఒక రోజు వరకూ సస్పెండ్ చేశారు.

ప్రతిపక్ష టీడీపీ ఇచ్చిన వాయిదా తీర్మానం చదివే స్థితిలో కూడా స్పీకర్ లేరు. టీడీపీ సభ్యులు వాస్తవాలు చెప్పడానికి ప్రయత్నిస్తే మైకులు ఆపేస్తారు. ముఖ్యమంత్రి, మంత్రులకు మాత్రం గంటల తరబడి అవకాశమిస్తారు.. నాలుగున్నరేళ్లుగా ఇదే తంతు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న స్పీకర్ ఏకపక్షంగా వ్యవహరిస్తూ, వైసీపీ శాసన సభ్యుడిగానే పనిచేయడం వల్ల అధికార పక్షం చెప్పే అసత్యాలే బయటకు వెళుతున్నాయి.. నాలుగున్నరేళ్లలో ఎప్పుడూ ప్రతిపక్షానికి సరిగా మాట్లాడే అవకాశం కూడా రాలేదు. ఎన్ని సార్లు సమావేశాలు జరిగినా.. టీడీపీ సభ్యులను సస్పెండ్ చేయడం.. అధికారపక్షం తమ సొది అంతా తాము చెప్పడం పరిపాటిగా మారింది. అసెంబ్లీ అంటే ప్రజాస్వామ్య దేవాలయం. ఆ స్థానాన్ని వైసీపీ నేతలు అవమనిస్తూ ఉన్నారు. అతి తక్కువ సంఖ్యాబలం ఉన్న ప్రతిపక్షాల్ని వేధించి.. బెదిరించి.. తిట్టి చివరికి సస్పెండ్ చేసి సభను నడుపుకుంటున్నారు.




# మరికొన్ని రోజులు ఢిల్లీలోనే లోకేష్



న్యూఢిల్లీ: మరికొన్ని రోజులు ఢిల్లీలోనే ఉండాలని తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్ణయం తీసుకున్నారు.వాస్తవానికి శుక్రవారం సాయం త్రం లోకేష్ రాజమండ్రికి తిరిగిరావాలి అనుకున్నారు. కాగా హైకోర్టులో టీడీపీ అధినేత చంద్రబాబు క్వాష్ పిటిషన్ కొట్టివేయడంతో పరిణామాలు వేగంగా మారి పోయాయి. సుప్రీంకోర్టులో న్యాయ పోరాటానికి సిద్ధం అయిన నేపథ్యంలో మరికొన్ని రోజులు ఢిల్లీలోనే ఉండా లని లోకేష్ నిర్ణయం తీసుకున్నారు. ఎప్పటికప్పుడు న్యాయవాదులతో లోకేష్ సంప్రదింపులు జరుపుతున్నారు. సుప్రీంకోర్టులో వేయాల్సిన పిటిషన్, తదితర అంశాలపై న్యాయవాదులతో లోకేష్ చర్చిస్తున్నారు.






# న్యాయస్థానాల మీద మాకు గౌరవం ఉంది

- హైకోర్టు తీర్పుతో టీడీపీ వెనకడుగు వేయదు: అచ్చెన్నాయుడు
- జగన్మోహన్ రెడ్డిపై, ఈ దుర్మార్గపు ప్రభుత్వంపై పోరాటం ఆపదు
- కేవలం చంద్రబాబునాయుడిని ఇబ్బందిపెట్టడానికి, బెయిల్ జాప్యం చేయడానికే సీఐడీ కస్టడీ కోరింది
- మా నాయకుడిని అరెస్ట్ చేసి 12 రోజులైనా సీఐడీ ఏమీ తేల్చలేదు.
- చంద్రబాబుని జైల్లోనే ఉంచితే టీడీపీ డీలా పడుతుందనే పిచ్చి భ్రమల్లో ముఖ్యమంత్రి
- సంక్షోభాలు అవకాశాలుగా మలుచుకోవడం తెలుగుదేశానికి కొత్తకాదు



అమరావతి: చంద్రబాబునాయుడి క్వాష్ పిటిషన్ కొట్టివేసిన హైకోర్టు న్యాయమూర్తి కేసు పూర్వాపరాలను పరిగణనలోకి తీసుకోలేదని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. కేసులో అవినీతి జరిగిందనిగానీ.. జరగలేదనిగానీ ఎక్కడా ప్రస్తావించలేదని, క్వాష్ పిటిషన్లోనే రిమాండ్ అంశం చేర్చారు కాబట్టి, పిటిషనే తిరస్కరించినప్పుడు రిమాండ్ తిరస్కరించే అంశం ప్రత్యేకంగా పరిశీలనకు రాదని చెప్పారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఇప్పటికే చాలా మందికి హైకోర్ట్ బెయిల్ ఇచ్చినందున, చంద్రబాబుకి బెయిల్ ఇవ్వాలన్న మా న్యాయవాదుల విజ్ఞప్తిపై న్యాయమూర్తి స్పందిస్తూ అసలు మీరు బెయిల్ కు అప్లై చేయలేదు కాబట్టి అ పాయింట్ కూడా ఇక్కడ వర్తించదని చెప్పారన్నారు. హైకోర్టు తీర్పుపై టీడీపీ న్యాయవిభాగం సమగ్రంగా విశ్లేషిస్తోంది. కచ్చితంగా ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి న్యాయపరంగా ముందుకెళతాం. ఈ తీర్పుతో టీడీపీ వెనకడుగు వేయదు. క్షేత్రస్థాయిలో ఎప్పటిలానే ఈ ప్రభుత్వ అరాచకాలపై పోరాటం కొనసాగిస్తుంది. జగన్మోహన్ రెడ్డి కావాలనే కక్షపూరితంగా వ్యవహరిస్తున్నాడు. చంద్రబాబునాయుడిని అరెస్ట్ చేసి జైలుకు పంపితే టీడీపీ డీలా పడిపోతుందనే పిచ్చి భ్రమల్లో ఉన్నాడు. టీడీపీలో ప్రతి నాయకుడు, కార్యకర్త ఒక చంద్రబాబునాయుడే. సంక్షోభాలను అవకాశాలుగా మలుచుకోవడం తెలుగుదేశానికి కొత్తకాదు. ఈ సంక్షోభం కూడా టీడీపీకి అనుకూలమే. ఎందుకంటే 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి, తెలుగురాష్ట్రాలను అభివృద్ధిపథంలో నిలిపిన వ్యక్తి, తన అనుభవం, ఆలోచనలతో తెలుగుయువత శక్తిసామర్థ్యాలు, మేథస్సుని ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తి తప్పుచేశాడంటే ప్రజలు నమ్ముతారా? మా నాయకుడు దూరదృష్టితో తీసుకొచ్చిన ప్రాజెక్ట్ వల్ల, ఆయన యువతకు అందించిన సాంకేతిక పరిజ్ఞానం వల్ల నేడు అనేక దేశాల్లో తెలుగుయువత ఉద్యోగాలు చేస్తూ లక్షల సంపాదిస్తున్నారు. అలాంటి వ్యక్తిపై కక్ష సాధింపులకు పాల్పడుతున్న ఈ ముఖ్యమంత్రిని యావత్ దేశమే అసహ్యించుకుంటోంది. చంద్రబాబు నాయుడి విజన్‌తో లబ్ధిపొందిన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా నిరసన వ్యక్తం చేయడమే ఆయన తప్పు చేయలేదు అనడానికి నిదర్శనం. ఆయన మాకు అందించిన స్ఫూర్తితో గ్రామస్థాయిలో ఈ ప్రభుత్వ దుర్మార్గాలపై పోరాడతాం. చంద్రబాబునాయుడిని అక్రమంగా అరెస్ట్ చేసిన సీఐడీ మరలా ఆయన్ని కస్టడీకి అడగడం కేవలం ఇబ్బంది పెట్టడానికి.. బెయిల్ ఆలస్యం చేయడానికే. ఒక ప్రణాళిక బద్ధంగా పథకం ప్రకారమే సీఐడీ, ప్రభుత్వం ఈ కేసును నడిపిస్తు న్నాయి. ఆయన్ని అరెస్ట్ చేసినప్పుడు విచారిస్తాం.. ఆధారాలు సంపాదిస్తామన్న సీఐడీ, 12 రోజులనుంచీ ఏం తేల్చింది? ఒక్క పైసా అవినీతి జరిగిందని నిర్ధారించిందా? ఇలాంటి కుట్రలు, కుతంత్రాలు ఎన్ని చేసినా టీడీపీ న్యాయవ్యవస్థపై నమ్మకం కోల్పోదని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## సుప్రీంకోర్టుకు వెళతాం: పట్టాభి



అమరావతి: తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైసీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుపై సుప్రీంకోర్టులో పిటిషన్ వేస్తామని అ పార్టీ జాతీయ అధికార ప్రతినిది కొమ్మారెడ్డి పట్టాభిరాం తెలిపారు. శుక్రవారం టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఐడీ కస్టడీ పిటిషన్‌కు చంద్రబాబు భయపడరు. స్కిల్ డైవలప్‌మెంట్‌లో ఏం అవినీతి జరిగిందని సీఐడీ అధికారులు ప్రశ్నిస్తారు. అసలు ఈ కేసులో ఏముంది. జగన్ నీకేమో కోర్టులు పదిసార్లు విచారించాలా. చంద్రబాబును విచారణ చేయకుండానే అరెస్ట్ చేస్తారా? న్యాయ పోరాటంతో పాటు ప్రజా పోరాటం చేస్తాం. టీడీపీ నేతలతో కలిసి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రజా పోరాటం చేస్తారు. ఇకనుంచి నిత్యం ప్రజలతో ఉంటారు. కుటుంబ సభ్యులు కూడా ప్రజా పోరాటం చేస్తారు" అని కొమ్మారెడ్డి పట్టాభిరాం పేర్కొన్నారు.

### ఉండవల్లీ నిజాలు తెలుసుకో

రాజమండ్రి: టీడీపీ అధినేత చంద్రబాబుపై తప్పుడు కేసు పెట్టి జైలులో పెట్టారని పార్టీ జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి విమర్శించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రెండు వారాలుగా ఏపీలో భయంకర పరిస్థితులు చూస్తున్నామన్నారు. స్కిల్‌డెవలప్‌మెంట్ శిక్షణ కేంద్రాలను జగన్ నిర్వీర్యం చేశారన్నారు. సీఐడీ అధికారులు పొరుగు రాష్ట్రాల్లోను, ఢిల్లీలోను మీడియా సమావేశాలు పెట్టి అభాసుపాలయ్యారని తెలిపారు. రాజమండ్రి మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ ఈ కేసులో సీబీఐ విచారణ కోరటం దుర్మార్గమన్నారు. వైసీపీ పాలనలో అవినీతి, లిక్కర్ స్కాంలో అవినీతి ఉండవల్లికి కన్పించలేదా ప్రశ్నించారు. వైసీపీ అవినీతిపై సీబీఐ విచారణను ఉండవల్లి అరుణ్ కుమార్ ఎందుకు కోరలేదని ఆయన నిలదీశారు. ఉండవల్లి ఎవరో రాసిన పిటిషన్లపై సంతకాలు పెట్టి హైకోర్టులో పిల్ దాఖలు చేశారా అని అన్నారు. స్కిల్ డెవలప్ మెంట్‌లో నిజాలు ఉండవల్లి తెలుసుకోవాలని సూచించారు. ఉండవల్లి ప్రజల్లో చులకన అయ్యారన్నారు. జగన్ ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా చంద్రబాబు నుంచి ప్రజలను వేరుచేయలేరన్నారు. స్నేహ బ్లాక్‌లో తాను 20 రోజులు ఉన్నానని.. స్నేహ బ్లాక్‌లో కోర్టు ఆదేశాలు పాటించకుండా చంద్రబాబును ఇబ్బంది పెడుతున్నారన్నారు. జగన్‌కు జ్వరం రావటం రాజకీయ సమాధికి పునాదని చెప్పుకొచ్చారు. ఎన్ని మందులు వేసుకున్నా జగన్‌కు జ్వరం తగ్గదన్నారు. చంద్రబాబు జైలులో నుంచి వచ్చిన తర్వాత జగన్ మెడలు వంచుతామని హెచ్చరించారు. పారిపోయే అలవాటు జగన్‌కు ఉందని.. తమకు లేదన్నారు. ఇన్ని సంవత్సరాలు బెయిల్‌పై బతకటానికి జగన్‌కు సిగ్గులేదా అని పట్టాభి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ప్రతి రాత్రి తర్వాత ఉషోదయం ఉంటుంది సిద్ధార్థ లూథ్రా తాజా ట్వీట్

అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెదేపా అధినేత చంద్రబాబు తరపున వాదిస్తున్న సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూథ్రా తాజాగా ఎక్స్ (ట్విటర్) వేదికగా మరో పోస్ట్ పెట్టారు. ప్రతి రాత్రి తర్వాత ఉషోదయం ఉంటుంది. అది మన జీవితాల్లోకి కొత్త వెలుగులను మోసుకొస్తుంది అంటూ ఆయన శుక్రవారం ట్వీట్ చేశారు. చంద్రబాబు తరపున హైకోర్టులో వేసిన క్వాష్ పిటిషన్‌ను కొట్టేసిన నేపథ్యంలో లూథ్రా ఈ ట్వీట్ చేయడం రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది. చంద్రబాబు కేసును వాదిస్తునప్పటి నుంచి లూథ్రా వరుస ట్వీట్లు చేస్తున్నారు. తమకు ఎదురవుతున్న అవమానాలను, అపహాస్యాన్ని పట్టించుకోవద్దన్న స్వామి వివేకానంద వ్యాఖ్యలను ఓ పోస్ట్‌లో ప్రస్తావించారు. అన్ని ప్రయత్నాలూ చేసినా న్యాయం కనుచూపుమేర కనిపించనప్పుడు కత్తి పట్టడమే సరైందని, పోరాటమే శరణ్యం అంటూ లూథ్రా చేసిన ట్వీట్ కూడా ఆసక్తిని రేకెత్తించింది.

## హైకోర్టు తీర్పుపై ఉన్నత న్యాయస్థానాల్ని ఆశ్రయిస్తాం

- చంద్రబాబుని నిర్దోషిగా నిరూపించి ప్రజలముందుకు తీసుకొస్తాం
- స్పష్టం చేసిన టీడీపీ ఎమ్మెల్యేలు డోలా, ఏలూరి, రామరాజు



అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ కేసుకు సంబంధించి ప్రభుత్వం తరుపున హైకోర్టులో వాదనలు వినిపించిన ముకుల్ రోహత్గీ.. గతంలో కర్ణాటక మాజీ సీఎం యడ్యూరప్ప కేసులో యాక్ట్ 17(ఏ) వర్తిస్తుందని చెప్పి, చంద్రబాబు విషయంలో అది వర్తించదని చెప్పడం చూస్తే భారత దేశంలో తీర్పుతీర్పులకు మార్పులు ఎలా ఉంటాయనే సందేహం ప్రజలకు కలుగుతోందని టీడీపీ శాసనసభ్యులు డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యేలు డోలా బాలవీరాంజనేయస్వామి, ఏలూరి సాంబశివరావు, మంతెన రామరాజు విలేకరులతో మాట్లాడారు. తొలుత డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ హైకోర్ట్ జడ్జిమెంట్ లోని పేజీ నెం -5 లో 2014-15 నుంచి 2018-19 వరకు సీఐడీ విచారణ జరిగిందని చెప్పారు. పేజీనెం-29లో ఈ కేసు విచారణ 2015 నుంచి అని మెన్షన్ చేశారు. అవకతవకలు 2019 మార్చి వరకు జరిగాయని ఫిర్యాదుదారు, ఫోరెన్సిక్ ఆడిట్ నివేదికలో చెప్పారు. అలాంటప్పుడు స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబుకి 17 (ఏ) యాక్ట్ వర్తిస్తుందని మేము భావిస్తున్నాం. ఈ కేసు విచారణలో న్యాయమూర్తులు సరైన దృక్పథంలో ఆలోచించలేదన్నది మా అభిప్రాయం. కాబట్టి ఈ కేసులో కిందికోర్టు ఇచ్చిన తీర్పులపై ఉన్నత న్యాయస్థానాలను ఆశ్రయించాలని నిర్ణయించుకున్నామని బాలవీరాంజనేయ స్వామి స్పష్టం చేశారు.

### న్యాయస్థానాల్లో చంద్రబాబును నిర్దోషిగా నిరూపించి ప్రజలముందుకు తీసుకొస్తాం : ఏలూరి సాంబశివరావు



టీడీపీ అధినేత చంద్రబాబునాయుడిపై అక్రమ కేసు పెట్టి, ఆయన్ని దోషిగా చిత్రీకరించడానికి ఈ ప్రభుత్వం చేస్తున్న కుట్రల్ని ప్రజలు గమనిస్తున్నారు. టీడీపీ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానంపై చర్చించకుండా, మాకు మాట్లాడే అవకాశమివ్వకుండా వందలమంది మార్షల్స్ సాయంతో సభను నడపాలని ప్రయత్నించారు. ఆ క్రమంలో వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు మాపై తిట్ల దండకం మొదలుపెట్టి, దౌర్జన్యకాండకు దిగారు. ఒక కల్పిత కేసుతో చంద్రబాబుపై బురదజల్లడానికి ఈ ప్రభుత్వం చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేస్తోంది. ఎటువంటి ఆధారాలు.. సాక్ష్యాలు లేని కేసులో మా అధినేత తరుపున హైకోర్టులో వేసిన క్వాష్ పిటిషన్ కొట్టివేశారు. అయినప్పటికీ న్యాయవ్యవస్థపై మాకు ఉన్న అచంచల విశ్వాసం చెక్కుచెదరదు. ఉన్నత న్యాయస్థానంలో వాదనలు వినిపించి, చంద్రబాబుని నిర్దోషిగా ప్రజలముందు ఉంచుతాం. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చాలామందికి ఇప్పటికే యాంటిసిపేటరీ బెయిల్స్ వచ్చాయి. అనేకమంది రిమాండ్ రిజక్ట్ అయ్యింది. అలాంటి కేసులో చంద్రబాబుని 37వ ముద్దాయిగా అరెస్ట్ చేసి జైల్లో పెట్టడం.. ఆయన్ని మానసికంగా వేధిస్తూ, అసత్యాలు ప్రచారం చేస్తున్నా రు. జగన్ రెడ్డి 38 కేసుల్లో ముద్దాయిగా ఉన్నాడు. అవినీతి కేసుల విచారణకు హాజరు కాకుండా బయట తిరుగుతున్నాడు. వైసీపీ ప్రభుత్వ, జగన్ రెడ్డి కుట్రలు, కుతంత్రాలు ప్రజలకు తెలియచేసి, ప్రజాక్షేత్రంలో ఈ ప్రభుత్వాన్ని దోషిగా నిలబెడతామని సాంబశివరావు స్పష్టం చేశారు.

### కక్షసాధింపుల్లో భాగమే ఒక కేసు తర్వాత మరో కేసు : మంతెన రామరాజు

చంద్రబాబు అక్రమ అరెస్ట్ పై మేము అసెంబ్లీలో వాయిదా తీర్మానం ప్రవేశపెడితే, మాకు మాట్లాడే అవకాశమివ్వలేదు. వైసీపీ ఎమ్మెల్యేలు ఇష్టమొచ్చినట్టు బూతులు తిట్టారు. మా తీర్మానంపై చర్చించలేదు సరే.. కనీసం ప్రజల సమస్యలపై అయినా చర్చించారా అంటే అదీ లేదు. అటువైపు న్యాయస్థానాల్లో చంద్రబాబుకు బెయిల్ రాకూడదని ప్రభుత్వం చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేస్తోంది. ప్రభుత్వం తరుపున వాదించే ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి, సీఐడీ చీఫ్ సంజయ్



ప్రభుత్వ ఆదేశాల ప్రకారమే పనిచేస్తూ, కక్షసాధింపుల కోసమే ఒక కేసు తర్వాత మరో కేసు వేస్తున్నారు. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ పై మాట్లా డుతున్నారు... దాని అలైన్‌మెంట్ మారింది అంటున్నారు. దానికంటే ముందు రాజధాని అమరావతికాదని మూడు రాజధానులని స్వలాభం కోసం ఇష్టమొచ్చినట్టు ప్రకటనలు చేసిన ఈ ప్రభుత్వాన్ని ఏమనాలి? ప్రభుత్వంపై, అధికారులపై భూములిచ్చిన రైతులు ఎందుకు న్యాయస్థానాల్ని ఆశ్రయించకూడదు? ప్రజలు ఆశీస్సులతో చంద్రబాబు త్వరలోనే బయటకు వస్తారని రామరాజు ఆశాభావం వ్యక్తంచేశారు.

## చంద్రబాబుపై అవినీతి బురద చల్లేందుకే

# స్కిల్‌పై జగన్ ప్రభుత్వ దుష్ప్రచారం: కేశవ్



అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఎవరికీ కనిపించని అవినీతి జగన్ ప్రభుత్వానికి మాత్రమే ఎందుకు కనిపిస్తోందని టీడీపీ సీనియర్ నాయకుడు, శాసనసభ ప్రజాపద్దుల కమిటీ(పీఏసీ) చైర్మన్ పయ్యావుల కేశవ్ విమర్శించారు. సీమెన్స్ సంస్థతో కలిసి పనిచేసిన ఏ దేశానికి, ఏ రాష్ట్రానికి కనిపించని అవినీతి జగన్ ప్రభుత్వానికే కనిపిస్తోందంటే ఏమనాలని ప్రశ్నించారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుపై బురద చల్లడం ద్వారా తెదేపా అధినేత చంద్రబాబుకు రాష్ట్ర ప్రభుత్వం కష్టం మాత్రమే కలిగించిందని, కానీ రాష్ట్రంలోని లక్షలాది మంది యువతకు తీరని నష్టం వాటిల్లిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర యువత నైపుణ్యాభివృద్ధి కోసం మాత్రమే చంద్రబాబు ఈ ప్రాజెక్టును చేపట్టారని తేల్చి చెప్పారు. కేవలం అవినీతి బురద చల్లేందుకే వైకాపా ప్రభుత్వం అవాస్తవాలను ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు మొదలు... తదనంతర పరిణామాలను అసెంబ్లీ ప్రాంగణంలో పాత్రికేయుల సాక్షిగా ఆధారాలతో సహా వాస్తవాలు కేశవ్ శుక్రవారం ప్రజల ముందు ఉంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ గత 20 రోజుల నుంచీ జగన్ ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు సంబంధించి అవాస్తవాలు... అసత్యాలు... అర్థసత్యాలను ప్రజలకు చెప్పడానికి నానా తంటాలు పడుతోందన్నారు. మొత్తం స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ గురించి వివరించాలంటే 2, 3 గంటల సమయం పడుతుంది... మొత్తం సమాచారాన్ని సంక్షిప్తంగా మీడియా సమక్షంలో ప్రజలకు తెలియచేస్తున్నామని కేశవ్ చెప్పారు.

### ఒక్క విధాన నిర్ణయంతో 350కి పైగా ఇంజనీరింగ్ కళాశాలలు తెచ్చారు

స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు.. దాని ఆవశ్యకత గురించి తెలుసుకునే ముందు గతంలోకి వెళ్లాల్సిన అవసరముంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంజనీరింగ్ కళాశాలలు అనేవి అంత తేలిగ్గా అందుబాటులోకి రానివిగా కనిపించేవి. ఇంజనీరింగ్ చదవాలంటే కర్నాటక, గుల్బర్గా, చెన్నై వంటి ప్రాంతాలకు వెళ్లాలనుకునే రోజుల్లో అనాడు అప్పుడప్పుడే కొత్త పుంతలు తొక్కుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని రాష్ట్ర యువత సైతం అందిపుచ్చుకోవాలనే సత్సంకల్పంతో ఒకే ఒక్క విధాన నిర్ణయంతో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు 350కి పైగా ఇంజనీరింగ్ కళాశాలలు రాష్ట్రానికి అందించారు. ఇంజనీరింగ్ కళాశాల.. దానికి సంబంధించిన విద్య నేడు పెద్ద విశేషంగా కనిపించకపోవచ్చు గానీ,అనాడు అది చాలా విలువైనది.. గొప్పదని ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు భావించేవారు. ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేసినందుకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రులు రాజీనామాలు చేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఎందుకంటే అనాడు వారు ఆశ్రిత పక్షపాతంతో వ్యవహరించారు. కానీ చంద్రబాబునాయుడు ఒక గొప్ప పాలసీ ఫ్రేమ్ వర్క్ తయారుచేసి, ఆ పాలసీ నిబంధనల ప్రకారం ఎవరు వచ్చినా అర్హులేనని స్పష్టం చేశారు. నేడు చంద్రబాబునాయుడి అరెస్ట్ అక్రమమని నిరసిస్తూ రోడ్లపైకి వస్తున్న ఐటీ, ఇతర రంగాల ఉద్యోగులంతా అనాడు చంద్రబాబు తీసుకొచ్చిన పాలసీ డెసిషన్ వల్ల ఉన్నత స్థానాల్లో నిలిచిన వారే. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌పై మేం చర్చకు పట్టుబడితే మాకు సినిమా చూపిస్తామని మంత్రులు అంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారు.. ముఖ్యంగా ఐటీ ఉద్యోగులు చంద్రబాబుకు మద్దతుగా ఆయన తప్పుచేయరని నినదిస్తూ ఈ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి త్రీ డీలో సినిమా చూపిస్తున్నారు. చంద్రబాబు తీసుకున్న ఒక్క పాలసీ నిర్ణయం ఎంతమార్పు తీసుకొచ్చిందో చెప్పడానికి ఇదే నిదర్శనం. ఈ తరహా విధానం కంటే మిన్నగా మరేదైనా గొప్పగా చేయాలని విభజనానంతర ఏపీలోని యువతను దృష్టిలో పెట్టుకొని చంద్రబాబు 2014లో ఆలోచించారని కేశవ్ వివరించారు.

### అన్ని దేశాల్లోనూ 90 : 10 నిష్పత్తే

స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ అనేది కేవలం ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే పెట్టారా.. 90 : 10 శాతం వాటా అనేది ఈరాష్ట్రానికే పరిమితం చేశారా... అంటే, కానేకాదు. నేను దీనిపై కొంత పరిశోధన చేశాను. జర్మనీలో ఉండే సీమెన్స్ ఏజీ అనే సంస్థ... ప్రతి దేశంలో సీమెన్స్ ఇండస్ట్రియల్ సాఫ్ట్ వేర్, డిజిటల్ సాఫ్ట్ వేర్ అమలు చేయాలని భావించి, రెండు.. మూడు అనుబంధ సంస్థలు ప్రారంభించారు. వారి పరిధిలోని సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్ని దేశాలకు అందించడం కోసం 90:10 నిష్పత్తి ప్రతిపాదన తీసుకొచ్చారు. ఆ నిష్పత్తి ప్రకారం సీమెన్స్ ఏజీ సంస్థ నిధులు కళాశాలలకు, స్కూళ్లకు, స్వచ్ఛంద సంస్థలకు, ప్రభుత్వాలకు అందిస్తున్నారు. నేను వ్యక్తిగతంగా కొనాలంటే కోటి రూపాయలు అయ్యే సాఫ్ట్‌వేర్‌ను కేవలం రూ.10 లక్షలకే అందిస్తున్నారు. ఎందుకంటే భవిష్యత్‌లో వారి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానానికే డిమాండ్ ఉండాలనే ఉద్దేశం తోనే ఇదంతా చేశారు. ప్రపంచవ్యాప్తంగా అనేక సంస్థలు ఇదే విధమైన ఆలోచనలతో ముందుకెళ్తుంటాయని కేశవ్ చెప్పారు.

జర్మనీ సీమెన్స్ ఏజీ సంస్థ అందించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అమెరికాలో దాదాపు 25 ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలు వినియోగించుకున్నాయి. ఆ విద్యా సంస్థలన్నీ 90:10నిష్పత్తినే అనుసరించాయి. అలాంటప్పుడు అక్కడకూడా అవినీతి జరిగినట్టేనా? మనదేశంలో తొలుత గుజరాత్ రాష్ట్రంలో నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సీమెన్స్ సంస్థతో ఒప్పందం చేసుకొని, ఆ రాష్ట్ర యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించారు.

ఆ లెక్కన ఆ రాష్ట్రంలో కూడా అవినీతి జరిగినట్టేనా? తరువాత 5 రాష్ట్రాలు అమలు చేశాయి.. అవి కూడా అవినీతి చేశాయా? వీటన్నింటినీ మించి గవర్నమెంట్ అఫ్ ఇండియాకు చెందిన మినిస్ట్రీ అఫ్ షిప్పింగ్ వారు 90:10 కింద ఈప్రాజెక్ట్ అమలు చేశారు.ముంబైలో,విశాఖపట్నంలో ట్రైనింగ్ సెంటర్లు పెట్టి, షిప్ టెక్నాలజీపై శిక్షణ అందించారు. దాని ఫలితాలు చూశాకే, షిప్పింగ్ శాఖ కార్యదర్శి కేంద్ర ప్రభుత్వానికి ఒక లేఖ రాశారు.తాము అమలుచేసింది ఎంతో మంచి కార్యక్రమమని,కేంద్రప్రభుత్వంలో అనేక శాఖలు ఉన్నాయి కాబట్టి.. మినిమమ్ కాంట్రిబ్యూషన్‌తో వాటిలో కూడా అమలయ్యే లా చేస్తే, అద్భుతమైన పరిజ్ఞానంతో కూడిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ తయారుచేయవచ్చని ఆ లేఖలో పేర్కొన్నారని కేశవ్ తెలిపారు.

ప్రపంచంలో ఏ దేశానికి, ఏ రాష్ట్రానికి కనిపించని అవినీతి జగన్ ప్రభుత్వానికే కనిపించడాన్ని ఏమనాలి?

స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లోప్రపంచంలో ఏ దేశానికి, భారత ప్రభుత్వానికి, ఇతర రాష్ట్రాలకు కనిపించని లోపాలు.. అవినీతి కేవలం జగన్‌రెడ్డి ప్రభుత్వానికే కనిపించింది. కారణం ఏమిటంటే లేనిది ఉన్నట్టు ప్రచారం చేయాలని ప్రయత్నిస్తున్నారు కాబట్టి. ఫలానా వ్యక్తి జేబులో నుంచి ఫలానా వ్యక్తి 100రూపాయలు తీస్తుంటే, ఫలానా వ్యక్తి చూశాడు... ఆ సొమ్ము మరో వ్యక్తికి ఇదిగో ఇలా చేరింది.. ఇదిగో ఆ 100 రూపాయలు అని చెప్పగల ఆధారాలు లేవు. ప్రొసీడ్స్ ఆఫ్ క్రైమ్ అనేది రికవర్ కావాలి. రికవర్ అయితేనే కేసు అనేది ప్రాథమికంగా నిర్ధారణ అయినట్టు. కానీ ఈ ప్రభుత్వం ఆరోపిస్తు న్న స్కిల్‌డెవల్ మెంట్ కేసులో రూపాయి బయటకు పోయినట్టు ఎక్కడా నిరూపణ కాలేదు.. అది తిరిగి టీడీపీ నేతలకు వచ్చినట్టు ఎలాంటి ఆధారాలు లేవు. ఇవేవీ లేకుండానే ముందు అరెస్ట్‌చేస్తాం.. తరువాత విచారణ చేస్తామనే రివర్స్ ప్రాసెస్ ఈ ప్రభుత్వం అవలంబిస్తోంది. రివర్స్ టెండరింగ్ మాదిరే రివర్స్ ఇన్వెస్టిగేషన్ చేస్తోందని కేశవ్ విమర్శించారు.

### అధికారుల బృందం నివేదిక తరువాతే నిర్ణయం

2014లో టీడీపీ ప్రభుత్వం వచ్చాక గుజరాత్ లో అమలవుతున్న స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పనితీరు పరిశీలనకు నలుగురు అధికారులతో కూడిన బృందం ఆ రాష్ట్రానికి వెళ్లింది. వారు తిరిగొచ్చి నివేదిక ఇచ్చాకే ఏపీ ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని జీవో ఇచ్చింది. 10-09-2014న కార్పొరేషన్ ఏర్పాటుకు సంబంధించి జీవో నెం:47 విడుదలచేశారు. తరువాత 26-09-2014న జీవోనెం:48ని హయ్యర్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ద్వారా అప్పటి ప్రిన్సిపల్ సెక్రటరీ నీలం సహానీ జారీ చేశారు. ఆ విధంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్‌కు అంకురార్పణ జరిగింది. సీమెన్స్ సంస్థ కార్యకలాపాలు భారతదేశంలో 1980 ల నుంచే జరుగుతున్నాయి. 1997 తర్వాత వారి కార్యకలాపాలు మరింత విస్తృతమయ్యాయి. 2013లో గుజరాత్ ప్రభుత్వంతో పాటు, అనేక రాష్ట్ర ప్రభుత్వాలతో నైపుణ్యాభివృద్ధికి సంబంధించిన ఒప్పందాలను సీమెన్స్ సంస్థ కుదుర్చుకుంది. ఫిబ్రవరి 09, 2015న ఒక ప్రజంటేషన్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా అమలుచేసినట్టే ఆంధ్రప్రదేశ్‌లో కూడా స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించేందుకు సీమెన్స్ సంస్థ ప్రతిపాదనలు పెట్టింది.

రూ.546,84,18,908లతో ఒకసెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాన్ని (సీవోఈ), 5 టెక్నికల్ స్కిల్ డెవలప్ మెంట్ ఇన్‌స్టిట్యూట్స్(టీఎస్‌డీఐ)తో కూడిన 6 క్లస్టర్లను ఏర్పాటు చేస్తూ తొలుత గుజరాత్ ప్రభుత్వం జీవోనెం: 4 ను 30జూన్ 2015న విడుదల చేసింది. ప్రతి క్లస్టర్ని సీమెన్స్ మరియు డిజైన్‌టెక్ సంయుక్తంగా గ్రాంట్ ఇన్-ఎయిడ్ రూ.491,84,18,908లు(90 శాతం వాటా)తోపాటు ప్రభుత్వ వాటా రూ.55,00,00,000లు (10శాతం) వాటాతో ఏర్పాటు చేసేందుకు గుజరాత్ ప్రభుత్వం ఆమోదించింది. అలానే ఆంధ్రప్రదేశ్‌లో కూడా నాటి రాష్ట్రప్రభుత్వం సిమెన్స్,

- (మిగతా వివరాలు 6లో)

### దూరదృష్టితో ఆలోచించిన మేధావి చంద్రబాబు, దాన్ని అర్థం చేసుకోలేని మూర్ఖులు వీళ్లు

చంద్రబాబు నవ్యాంధ్ర యువత గురించి ఆలోచిస్తున్న సమయంలోనే సీమెన్స్ సంస్థవారు వచ్చి గుజరా త్‌లో తాము అమలుచేస్తున్న ప్రాజెక్ట్ గురించి చెప్పారు. చంద్రబాబులాంటి వ్యక్తి తమను గుర్తిస్తే, తమకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపువస్తుందని భావించి సీమెన్స్ సంస్థ వారే ఆయన వెంటపడ్డారు. వారి ప్రజంటేషన్ చూశాకే ఇక్కడి అధికారుల్ని నాటి టీడీపీ ప్రభుత్వం ప్రాజెక్ట్ అమలు తీరుతెన్నుల పరిశీలనకు గుజరాత్ పంపింది.స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌అనేది రాష్ట్రం లోని యువతకు కేవలం ప్లంబింగ్... ఎలక్ట్రీషి యన్... కార్పెంటర్ వంటి వృత్తులు నేర్పడానికి పెట్టింది కాదు.. సాంకేతిక పరిజ్ఞానంలో రాబోయే నెక్స్ట్ వేవ్ ను మన పిల్లలకు అందించాలనే ఆశయంతో మొదలు పెట్టింది. ప్రపంచంలో వస్తున్న మార్పులు మనపిల్లలు అందిపుచ్చుకుంటే, ప్రపంచ వ్యాప్తంగా మనవారే అగ్రస్థానం లో ఉంటారన్న గొప్ప ఆశయంతో చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కు శ్రీకారం చుట్టారు. ఇది నిజమని చెప్పడానికి రాజకీయాలకు అతీతంగా దీని గొప్పతనం వివరిస్తూ మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం రాసిన లేఖే నిదర్శనం. ఇది అనుకున్న విధంగా సమర్థవంతంగా అమలైతే భారతదేశంలోనే 50 కోట్ల ఉద్యోగాలు వస్తాయని చెప్పడంతో పాటు, స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ శిక్షణను పదో తరగతి నుంచే ఇంప్లిమెంట్ చేయాలని కూడా కలాం సూచించారు. ఒక నెక్స్ట్ జనరేషన్‌కు ఏం కావాలో ముందే విజువలై జేషన్ చేసిన మేధావి చంద్రబాబు నాయుడు అయితే, దాన్ని అర్థం చేసుకోలేని మూర్ఖులు ఇప్పుడు అధికారం లో ఉన్న వాళ్లు. వీళ్లు వ్యక్తిగత విద్వేషాలతో చంద్ర బాబుకి కష్టం కలిగించారు కానీ, అంతిమంగా భర్తీ చేయలేని నష్టం జరిగింది రాష్ట్ర యువతకే. మన యువత జీవితాల్లో ఈ ప్రభుత్వం నిప్పులు పోసింది. రైతులు, కూలీలు, చేతివృత్తిదారుల బిడ్డలు తమ తెలివి తేటలతో తలరాత మార్చుకునేలా చేసే పరిజ్ఞానాన్ని చేజేతులా నాశనంచేశారు.యువతీ, యువకుల కలల్ని, వారి ఆశయాల్ని మొగ్గదశలోనే చిదిమేశారు. స్కిల్ డెవ లప్‌మెంట్ కార్పొరేషన్ అనుకున్నట్టు సక్రమంగా అమ లైతే ఇంజనీరింగ్ చదివిన వారితోపాటు..పది, ఇంటర్, డిగ్రీ చదివిన యువతకు కూడా మంచి భవిష్యత్ ఏర్పడేదని కేశవ్ అన్నారు.

## చంద్రబాబుపై అవినీతి బురద చల్లేందుకే

# స్కిల్‌పై జగన్ ప్రభుత్వ దుష్ప్రచారం: కేశవ్



డిజైన్ టెక్ సంస్థలతో త్రైపాక్షిక ఒప్పందం చేసుకొని స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కార్యకలా పాలు ప్రారంభించింది. గుజరాత్‌లో తొలుత ఒక క్లస్టర్ పెడితే, ఏపీలో 6క్లస్టర్లు పెట్టాలని నిర్ణయించారు. దానిలో భాగంగా 6 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాలు, 34టెక్నికల్ స్కిల్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్లతో మొత్తం 40సెంటర్లు ఏర్పాటు చేశారని కేశవ్ వివరించారు.

### వారిని ఈ ప్రభుత్వం ఎందుకు విచారించడంలేదు?

ఇదంతా అనుకున్నాక ఊరికే ఏదో స్కిల్ డెవలప్ మెంట్‌సెంటర్లు పెట్టామంటే పెట్టామని కాకుండా నాటి టీడీపీ ప్రభుత్వం కొందరు ఐ.ఏ.ఎస్ అధికారులతో సెలక్షన్ అండ్ మానిటరింగ్ కమిటీ కూడా వేసింది. దానిలో అజయ్ జైన్,షంషేర్ సింగ్ రావత్, రవిచంద్ర, గంటా సుబ్బారావు, ఉదయలక్ష్మి, కే.లక్ష్మీనారాయణ, సిమెన్స్‌సంస్థ ప్రతినిధి ప్రకాశ్‌తోలే, డిజైన్ టెక్ ప్రతినిధి సచిన్ చొగే ఉన్నారు. ఈ మానిటరింగ్ కమిటీ కంటే ముందు ప్రాజెక్ట్ తీరుతెన్నుల పరిశీలనకు గుజరాత్ వెళ్లిన కమిటీలో సభ్యులుగా ఎల్.ప్రేమచంద్రారెడ్డి, కే.సునీత, కే.లక్ష్మీనారాయణ, గంటా సుబ్బారావు ఉన్నారు. ఈ రెండు కమిటీల్లో కీలకంగా వ్యవహరించిన ప్రేమచంద్రారెడ్డి, అజయ్ జైన్, షంషేర్ సింగ్ రావత్ ఇప్పుడు జగన్ ప్రభుత్వంలో కీలకస్థానాల్లో ఉన్నారు. అవినీతి జరిగిందంటున్న ఈ ప్రభుత్వం వారిని మాత్రం ఒక్కసారి కూడా విచారించలేదు. అలానే గుజరాత్ వెళ్లిన కమిటీలో సభ్యురాలైన సునీత ఈ ప్రాజెక్ట్ వద్దంటే ప్రభుత్వం అమలు చేసిందని, వీళ్లు దుష్ప్రచారం చేస్తున్నారు. అనాడు ఆమె వద్దని చెప్పలేదు.. చాలా స్పష్టంగా నోట్ ఫైల్‌లో ముందు ఒక సెంటర్ పెట్టి అమలు తీరు తెన్నులు చూశాక, మిగిలిన సెంటర్లు పెట్టాలి.. అని తన అభిప్రాయం రాశారు.

కానీ ఆమెపై అధికారి మొత్తం రాష్ట్రంలోని యువతకు శిక్షణఅందాలంటే అను కున్న విధంగా అన్ని సెంటర్లు పెట్టాల్సిందే అని తన అభిప్రాయం వెలిబుచ్చారు. దానిలో వీళ్లకు అవినీతి ఎక్కడ కనిపించింది? ఎక్కువ మంది యువతకు శిక్షణ ఇవ్వడం తప్పా అని కేశవ్ ప్రశ్నించారు.

### ఇవేవీ ఈ ప్రభుత్వానికి కనిపించవు

శిక్షణా కేంద్రాల్లో అన్నిరకాల పరికరాలు.. సాఫ్ట్ వేర్ ఉన్నట్టు సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ (సీఐటీడీ) సంస్థ నివేదిక ఉంది. శిక్షణా కేంద్రాల ప్రిన్సిపాల్స్ తమకు అన్నీ అందాయని చెబుతూ ఇచ్చిన లేఖలున్నాయి. శిక్షణా కేంద్రాల్లోని పరికరాలు సాఫ్ట్‌వేర్ కు సంబంధించిన వీడియోలున్నాయి... శిక్షణ పొందిన 2లక్షలమంది యువతకు ఇచ్చిన సర్టిఫికెట్లు ఉన్నాయి. కానీ ఇవేవీ ఈ ప్రభుత్వానికి కనిపించవు

ఇక వీళ్లు చేస్తున్న ప్రధాన అభియోగం రూ.371 కోట్లు కేటాయించారు...దానిలో కొంత సొమ్ము పక్కదారి పట్టిందని. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటయ్యాక గుజరాత్ ప్రభుత్వం తొలిరోజునే మొత్తం సొమ్ము చెల్లించింది. కానీ ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం అలా చేయలేదు. నాడు నిధులు విడుదల చేసిన ఎల్.ప్రేమచంద్రారెడ్డి ముందుగా సిమెన్స్, డిజైన్ టెక్ వారితో ఒక మాట చెప్పారు. ముందు ప్రాజెక్ట్ ఒప్పందం ప్రకారం 50శాతం నిధులు చెల్లించి తరువాత మిగిలినవి ఇస్తామన్నారు. దానిలో భాగంగా శిక్షణా కేంద్రాలకు మీరు అందించే పరికరాలు సాఫ్ట్‌వేర్,తదితరాలు ఎంత విలువచేస్తాయో నాకు తెలియదు కాబట్టి, కేంద్రప్రభుత్వ సంస్థ సెంట్రల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ (సీఐటీడీ) వారితో పరికరాలు, ఇతరాలను మదింపు చేయించి, తరువాత మిగిలిన 50శాతం నిధులు ఇస్తామన్నారు. 18డిసెంబర్ 2015న ప్రాజెక్ట్ వ్యాల్యుయేషన్ కోరుతూ ప్రేమచంద్రారెడ్డి సెంట్రల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ వారికి లేఖరాశారు. ప్రాజెక్ట్ లోని ఒక్కో క్లస్టర్ నిర్వహణకు అవుతుందనుకున్న వ్యయం రూ.559.33 కోట్లు సబబేనని నిర్ధారిస్తూ సీఐటీడీ వారు వ్యాల్యుయేషన్ నివేదికను 22 మార్చి 2016న సమర్పించారు. ఇదంతా సక్రమంగా జరిగాకే తరువాత 5 విడతలుగా సిమెన్స్ సంస్థ కు రాష్ట్రప్రభుత్వం నుంచి చెల్లించాల్సిన నిధులు చెల్లించారు. సీఐటీడీ వ్యాల్యుయేషన్ నివేదికలో సర్వీసెస్‌కు ఎంత.. డిజిటల్ కోర్సులకు ఎంత...సాఫ్ట్‌వేర్‌కు ఎంత...హార్డ్‌వేర్‌కు ఎంత అనే వివరాలు కూడా క్షుణ్ణంగా ఉన్నాయి. ఈ ప్రభుత్వం తప్పు జరిగింది అంటున్న 40 సెంటర్లలో నట్లు, బోల్టులు సహా అన్ని పరికరాలు, సాఫ్ట్ వేర్ ను వీడియో కూడా తీశారు. ఒక్కో సెంటర్ వీడియో నిడివి 30 నుంచి 40 నిమిషాలు ఉంటుంది. 40సెంటర్లకు పరికరాలు, సాఫ్ట్ వేర్, ఇతరాలు మొత్తం అందించాక ఆయా విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్ నుంచి సర్టిఫికెట్ ఆఫ్‌అసెట్ కంప్లీషన్.. హ్యాండింగ్ ఓవర్ ఆఫ్ ది అసెట్స్ కు సంబంధించి ధృవీకరణ పత్రాలు కూడా తీసుకున్నారు. ప్రిన్సిపాల్ సంతకంతో కూడిన ధృవీకరణ పత్రాలకు తోడు, అయా కేంద్రాల్లో తీసిన వీడియోలు కూడా ఉన్నాయి. తరువాత యువత శిక్షణ పొందడం, సర్టిఫికెట్లు పొందడం.. ఉద్యోగాలు పొందడం కూడా జరిగింది. 2లక్షల మంది విద్యార్థులకు ఏ ఏకోర్సుల్లో ఎన్నాళ్లు శిక్షణ పొందారో తెలియచేస్తూ ఇచ్చిన సర్టిఫికెట్లు కూడా ఉన్నాయి. ఈ వివరాలన్నీ టీడీపీ విడుదల చేసిన వెబ్ సైట్లో ఉంచాము. ఇంత జరిగినా ఈ ప్రభుత్వం నిరాధార ఆరోపణలతో డబ్బులు పోయాయని చెప్పడాన్ని ఏమనాలి? వోక్స్ వ్యాగన్ వ్యవహారంలో గతంలో సొమ్ములు పోనాయ్ నానేటి సేత్తాను అన్న బొత్స సత్యనారాయణ కూడా దీనిపై మాట్లాడుతున్నాడు. ఇంతకంటే దారుణం ఉంటుందా? ఈ ప్రాజెక్ట్ ను వైసీపీ ప్రభుత్వం నాశనం చేయకుండా, సక్రమంగా నిర్వహించి ఉంటే, ఈ పాటికే మనరాష్ట్ర పిల్లలు ప్రపంచవ్యాప్తంగా వేరే స్థాయిలో ఉండేవారని కేశవ్ అన్నారు.

### దేశంలో ఎక్కడా తప్పుకానిది ఇక్కడెలా తప్పు అవుతుంది?

వైసీపీ ప్రభుత్వం వచ్చాకకూడా స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా పనిచేసిన ఐఏఎస్ అధికారి అర్జా శ్రీకాంత్ 2021లో ప్రాజెక్ట్ ను డిజైన్‌టెక్ సంస్థ అద్భుతంగా అమలు చేసిందని ప్రశంసిస్తూ అభినందన పూర్వక లేఖను కూడా ఇచ్చారు. లక్షలాది యువతకు శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానం అందించి వారిని ఉద్యోగులకు సిద్ధం చేశారని కూడా ఆయన తన లేఖలో పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం అమలుచేసిన స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ అద్భుతంగా ఉందని, అత్యుత్తమ ఫలితాలు వెలువడుతున్నాయని కేపీఎంజీ, నీతిఅయోగ్ వంటి విభాగాలు ప్రశంసించాయి. కేంద్రప్రభుత్వం కూడా ఈ ప్రాజెక్ట్ అమలుచేయాలని నీతి అయోగ్ సూచించింది. సెంట్రల్ మినిస్ట్రీ ఆఫ్ షిప్పింగ్ వారు తాము అమలుచేసిన స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ లో కూడా 90:10 శాతం నిష్పత్తి ప్రకారమే నిధులు కేటాయించామని చెప్పారు. కేంద్రప్రభుత్వంలోని షిప్పింగ్‌శాఖ, గుజరాత్, ఝార్ఖండ్, తమిళనాడు, కర్ణాటక అన్ని రాష్ట్రాలు అదే నిష్పత్తి ప్రకారం నిధులు కేటాయించాయి. అయా రాష్ట్రాల్లో వేటికీ కనిపించని తప్పు జగన్ ప్రభుత్వానికి కనిపించింది. 90శాతం నిధులిచ్చి యువతకు శిక్షణ అందిస్తామంటే ఎవరైనా ఎగిరి గంతేస్తారు..కానీ వీళ్లు మాత్రం అదే తప్పంటున్నారు.

ఈ ప్రాజెక్ట్ లో అవినీతి జరిగింది అంటున్న వైసీపీ ప్రభుత్వ వాదనను, సీఐడీ చేస్తున్న పసలేని ఆరోపణలను హైకోర్టులో ప్రముఖ న్యాయవాది హరీశ్ సాల్వే కూడా తీవ్రంగా ఖండించారు. జరుగుతున్న పరిణామాలను "రాష్ట్రప్రభుత్వ ప్రతీకార చర్య" గా ఆయన అభివర్ణించారు. స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్రవ్యాప్తంగా అమలై యువత శిక్షణ పొంది, ఉద్యోగాలు పొందాక, అంతా అయిపోయాక నాలుగేళ్ల తర్వాత ఇప్పుడు మాట్లాడటాన్ని కూడా ఆయన హైకోర్టుకు తెలియచేశారని కేశవ్ చెప్పారు.

### సీమెన్స్ సంస్థను ప్రతివాదిగా చేర్చలేదు... పాలకుల కుట్ర బట్టబయలు అవుతుందనా?

స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్లో అవినీతి జరిగింది అంటున్న వైసీపీ ప్రభుత్వం సీమెన్స్ సంస్థను ఎందుకు ప్రతివాదిగా చేర్చి విచారించలేదు? సీమెన్స్ సంస్థ వస్తే ఇందులో ఏం జరిగిందో, ఈ ప్రభుత్వ కుట్ర ఏమిటో బట్టబయలవుతుంది. సీమెన్స్ సంస్థకు తెలి యకుండా రాష్ట్ర ప్రభుత్వంతో తానే ఒప్పందం చేసుకున్నాననే తప్పుడు ప్రచారాన్ని కూడా ఆ సంస్థ మాజీ ఎండీ సుమన్ బోస్ ఖండించారు. తన కంటే ముందు ఏపీ ప్రభుత్వంతో ప్రాజెక్ట్ అమలు కు సంబంధించి జరిగిన అన్ని వ్యవహారాల్లో సీమెన్స్ ప్రతినిధులు పాల్గొన్నారని కూడా ఆయన చెప్పారు కూడా. డిజైన్ టెక్ సంస్థకు చెందిన వికాస్ కన్వేల్కర్ తమకు పరికరాలు అందించిన వెండార్స్ కు తాము ట్యాక్స్ లు చెల్లించామని, కానీ వాళ్లు వారి కింది వారికి చెల్లించడంలో కొంత గందరగోళం నెలకొందని, దాంతో జీఎస్టీ చెల్లింపుల సమస్య తలెత్తిందని స్పష్టంగా చెప్పారు. ఈ వ్యవహారానికి సంబంధించి జీఎస్టీ చెల్లింపులు జరగలేదని 2017లో పెట్టిన కేసు నేటికీ రుజువు కాలేదు. డిజైన్ టెక్ సంస్థకు పరికరాలు, సాఫ్ట్ వేర్ అందించిన 3, 4 సంస్థల్లో ఏదో ఒకసంస్థ జీఎస్టీ చెల్లింపుల్లో సక్రమంగా వ్యవహరించకపోతే దానికి ఏపీ ప్రభుత్వానికి (నాటి టీడీపీ ప్రభుత్వం) ఏమిటి సంబంధం? డిజైన్ టెక్ సంస్థ వారు స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణా కేంద్రాలకు ఒప్పందంలో పేర్కొన్న విధంగానే అన్నిరకాల పరికరాలు, సాఫ్ట్ వేర్ అందించారు. డిజైన్ టెక్ సంస్థ తమ వెండార్స్ కు చేసిన చెల్లింపులను ఈ ప్రభుత్వం షెల్ కంపెనీలు అని చెప్పడం ఎలాంటి విధానమో సీఐడీనే చెప్పాలి. ఈ విధంగా నాటి టీడీపీ ప్రభుత్వం ఏపీ యువత భవిష్యత్ కోసం సమర్థవంతంగా అమలుచేసిన స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ ను.. జగన్ రెడ్డి తన కక్షసాధింపులకు బలిచేసి కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ గా మార్చారని కేశవ్ మండిపడ్డారు.

### ముమ్మాటికీ కక్షసాధింపే

స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ లో అంతా తామై సర్వం నడిపించిన అధికారులు ఎవరూ తప్పు చేయలేదని, రూ.370 కోట్లు వెంటనే విడుదల చేయాలని చంద్రబాబునాయుడు ఒత్తిడిచేశారని ముఖ్యమంత్రి, సీఐడీ చెప్పడం విడ్డూరం. అందుబాటులో ఉన్న నిధుల్ని ఏ ప్రాజెక్ట్ కు ఎంత కేటాయించాలి.. ప్రాధాన్యతా క్రమంలో దేన్ని తొలుత అమలు చేయాలని నిర్ణయించే అధికారం ముఖ్యమంత్రిది. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ నా తొలి ప్రాధాన్యత అని చెప్పడం ముఖ్యమంత్రి ఛాయిస్. అయనతో పాటు అయన నిర్ణయాన్ని కేబినెట్ సహచరులు పరిశీలిస్తారు. దానిలో తప్పేముంది? జగన్ రెడ్డికి విశాఖపట్నం రుషికొండలో గెస్ట్ హౌస్ కట్టుకోవడం తన తొలి ప్రాధాన్యత కావచ్చు. చంద్రబాబు కి రాయలసీమలో ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం తొలి ప్రాధాన్యత కావచ్చు. ఇలా ఎవరి ప్రాధాన్యతలు వారివి. స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ కు నిధులు విడుదల చేసిన ఐఏఎస్ అధికారి పీవీ రమేశే.. ఇందులో ఎలాంటి తప్పు జరగలేదు అన్నారు. గతంలో ఈ ప్రభుత్వంలో చీఫ్ సెక్రటరీగా పనిచేసిన ఎల్వీ సుబ్రహ్మణ్యం ఈ ప్రభుత్వం చేసిన దానితో .. భవిష్యత్ లో ఏ అధికారి.. ఏ ముఖ్యమంత్రి తనకు తానుగా సొంత నిర్ణయాలు తీసుకోలేరు అని చెప్పారు. అందుకే 17 ఏ క్లాజ్ అమలు చేశారు. ఆ క్లాజ్ లో ఏముంది అంటే ఒక స్థాయి అధికారి తప్పు చేశాడని భావించి అతనిపై కేవలం విచారణ మాత్రమే జరపాలన్నా, అతని కంటే పై అధికారి, లేదా అతనికి జీతమిచ్చే అధికారి అనుమతి తీసుకోవాలని స్పష్టంగా ఉంది. అలానే ఈ స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ లో నిజంగా తప్పు జరిగిందని భావిస్తే, కేబినెట్ తప్పుచేసిందని నిర్ధారణకు వస్తే, దానిపైనుండే వ్యవస్థ అయిన గవర్నర్ అనుమతి తప్పనిసరి. వైసీపీ ప్రభుత్వం ఈ పనిచేసిందా? గవర్నర్ అనుమతి తర్వాతే విచారణ చేపట్టాల్సిన దాన్ని, వీళ్లకు నచ్చినట్టు చేయడం, ఆధారాలు లేకుండా అరెస్ట్ చేసి, విచారించి ఆధారాలు సంపాదిస్తామని చెప్పడం ముమ్మాటికీ కక్షసాధింపే అని పయ్యావుల తేల్చిచెప్పారు.

రాజకీయ కక్షతోనే చంద్రబాబుపై అక్రమ కేసులు

## అవాకులు, చవాకులు పేలితే ఊరుకునే ప్రసక్తి లేదు : చింతమనేని

దెందులూరు (చైతన్యరథం): వైసీపీ నేతలు మాట్లాడే టప్పుడు ముందు వెనుకా చూసుకుని మాట్లాడితే మంచిదని, అధికారం ఉంది కాదా? అని ఏదిపడితే అది మాట్లాడితే ఊరుకునే ప్రసక్తి లేదని దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ హెచ్చరించారు. గత రెండు రోజులుగా అసెంబ్లీ వేదికగా జరుగు తున్న అధికారపార్టీ మాటల దాడిపై ఆయన స్పందించారు. వైసీపీ నాయకులు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై అవాకులు, చెవాకులు పేలుతున్నారని, అక్రమ కేసులో ఇరికించి నంత మాత్రనా సంబరపడిపోవడం కాదన్నారు. చంద్రబాబుపై రాజకీయ కక్షతోనే కేసులు పెట్టారని, 2024 ఎన్నికల్లో వైసీపీ నేతలకు ప్రజలు రాజకీయ సమాధి కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

## ఉండవల్లి దమ్ముంటే జగన్‌పై హైకోర్టులో పిల్ వెయ్యాలి: దేవినేని

రాజమండ్రి: న్యాయస్థానాలపై తెలుగుదేశం పార్టీకి పూర్తి నమ్మకం ఉందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం టీడీపీ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎలాంటి ఆధారాలు లేకుండా వైసీపీ ప్రభుత్వం రాజకీయ కక్షతో చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసింది. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జగన్‌రెడ్డి కుట్రతో చంద్రబాబును జైలులో పెట్టారు. 52 నెలలుగా జగన్ కోర్టుకు ఎందుకు హాజరుకావటం లేదు. బాబాయ్ హత్య కేసులో అవినాష్‌రెడ్డి జైలుకు వెళ్తారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసి జగన్‌రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నాడు. రాజమండ్రి మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ ఓ సన్నాసి... వైసీపీ ప్రభుత్వానికి తొత్తు. లిక్కర్‌పై ఎందుకు హైకోర్టులో రిట్ వేయవు. దమ్ము ధైర్యం ఉంటే 2.50 లక్షల కోట్లు తిన్న జగన్‌పై హైకోర్టులో పిల్ వేయండి. జగన్ పనై పోయింది. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలు జగన్‌కు బుద్ధి చెబుతారు" అని దేవినేని ఉమామహేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అసెంబ్లీ లాబీలో అనిల్, గోరంట్ల మధ్య ఆసక్తికర సంభాషణ

అమరావతి: ఏపీ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా వైసీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరికి మధ్య ఆసక్తికర చర్చ జరిగింది. అసెంబ్లీ లాబీలో ఇద్దరూ ఒకరికొకరు ఎదురుప డ్డారు. ఈ సందర్భంగా బుచ్చయ్య చౌదరిని ఉద్దేశించి మీకు ఇదే చివరి సభ అని అనిల్ అన్నారు. దీనికి సమాధానంగా... నాకు కాదు, మొత్తం మీ పార్టీకి ఇదే చివరి సభ అని గోరంట్ల కౌంటర్ ఇచ్చారు. బుచ్చయ్య వ్యాఖ్యలపై అనిల్ స్పందిస్తూ... మీరొక్కరు మళ్లీ సభకొస్తారేమో కానీ, మీ పార్టీలో ఇంకెవరూ రారని అన్నారు. దీనికి సమాధానంగా.. తానే కాదు, తమ పార్టీ మొత్తం సభకు రావడం ఖాయమని గోరంట్ల అన్నారు.

## జగన్ వైఫల్యాలను కప్పి పుచ్చడానికే చంద్రబాబు అరెస్ట్

- అరాచక పాలనకు వ్యతిరేకంగా టీడీపీ పనిచేయాలి
- నులుకుర్తి ఇంట దీక్షలో చిక్కాల పిలుపు

కాకినాడ (చైతన్యరథం): రాష్ట్రంలో అన్ని రంగాల్లోనూ వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలం చెంది ప్రజలకు మేలు కంటే కీడు కలగజేసిన సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించేందుకు, ప్రభుత్వ వైఫల్యాన్ని తప్పించుకు నేందుకు తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేశారని మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు తీవ్రంగా దుయ్యబట్టారు. శుక్రవారం కాకినాడ రూరల్లోని చీడిగలో తెలుగుదేశం పార్టీ నాయకుడు నులుకుర్తి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అతని ఇంటి వద్ద చేపట్టిన నిరాహార దీక్ష శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక దశావతార వెంకటేశ్వరస్వామి ఆలయంలో 114 కొబ్బరికాయలు కొట్టి చంద్రబాబుపై ఉన్న కేసులు ఎత్తివేయాలని తక్షణం ఆయనను నిరపరాధిగా విడుదల చేయాలని కోరి ప్రార్థించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు మాట్లాడుతూ ఎటువంటి ఆధారాలు లేకుండా చంద్రబాబుని ఎలా అరెస్టు చేశారనీ ప్రశ్నించారు. అనాడు నిరుద్యోగ యువత భవిష్యత్తు కోసం ఆయన స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి దాని ద్వారా రాష్ట్రంలో 6 క్లస్టర్లో కార్యకలాపాలు నిర్వహించారన్నారు. తద్వారా 11 లక్షల మంది లబ్ధి పొందగా దాని ఫలితంగా 7వేల మంది ఉద్యోగాలు సంపాదించి విదేశాల్లో ఉన్నారని చిక్కాల చెప్పారు. జగన్ ప్రభుత్వంలో యువతకు ఉపాధి కల్పించడంలో ఘోరంగా విఫలమై ఆనాటి స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నిర్వీర్యం చేసి దాని ఆనవాళ్లు లేకుండా చేశారన్నారు.

వైసీపీ ప్రభుత్వానికి తొత్తులుగా మారారు

# సుప్రీంకోర్టులో చంద్రబాబుకు న్యాయం జరుగుతుంది : షరీఫ్



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్ వ్యాఖ్యానించారు. శుక్రవారం నాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. శాసనసభలో వైసీపీ ఎమ్మెల్యేలు చేస్తున్న అరాచకాలు, దాడులను బయటకు రానివ్వడం లేదు. సభలో తెలుగుదేశం సభ్యులపై దాడులకు పాల్పడడం దారుణం. చంద్రబాబుపై ప్రభుత్వం పెట్టిన ఒక్క కేసు కూడా నిలవదు. సీఎం జగన్‌రెడ్డి నియంత ధోరణికి రాష్ట్రం అతలాకుతలం అయిపోతోంది. రాజకీయ కక్ష్యతోనే చంద్రబాబుపై కేసు పెట్టారు. అధికారులు వైసీపీ ప్రభుత్వానికి తొత్తులుగా మారారు. సుప్రీంకోర్టులో చంద్రబాబుకు న్యాయం జరుగుతుందని షరీఫ్ పేర్కొన్నారు.

# చంద్రబాబును అక్రమంగా కేసులో ఇరికించారు: జేసీ ప్రభాకర్ రెడ్డి



అనంతపురం (చైతన్యరథం): వివేకానందరెడ్డి హత్యకేసులో అవినాష్‌రెడ్డి అరెస్టుకు సిబ్బంది కొరత ఉందన్న పోలీసులు.. చంద్రబాబుని వందల మంది చుట్టుముట్టి అరెస్టుకు అంతమంది ఎక్కడి నుంచి వచ్చారని మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. అనంతపురం జిల్లా యాడికిలో టీడీపీ, సీపీఐ, జనసేన పార్టీల శ్రేణులు నిరాహార దీక్షలు నిర్వహించాయి. ఈ దీక్షలో పాల్గొన్న జేసీ ప్రభాకర్‌రెడ్డి అధికారుల తీరుపై మండిపడ్డారు. అక్రమ అరెస్టులు చేస్తున్న పోలీసులు, అక్రమాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులకు కూడా ఇదే గతి పడుతుందని ఆగ్రం వ్యక్తం చేశారు. ఇంత దుర్మార్గమైన అధికార వ్యవస్థ ఎప్పుడూ లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. పదహారు నెలలు జైల్లో ఉండి 32 కేసుల్లో నిందితుడిగా ఉన్న వ్యక్తికి చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టడం ఆశ్చర్యం లేదన్నారు. వేల కోట్ల స్కాంలు చేసిన జగన్, చంద్రబాబుని జైలులో పెట్టించినంత మాత్రాన ఏమీ కాదని అన్నారు. యువత భవిష్యత్తు కోసం నిరంతరం ఆలోచించే చంద్రబాబుని అక్రమ అరెస్టుతో జైలులో పెట్టారని.. ఇప్పుడైనా ప్రజలు రోడ్లమీదకు రాకపోతే ఇక ఈ రాష్ట్రాన్ని ఎవరూ కాపాడలేరని జేసీ హెచ్చరించారు.

# చంద్రబాబుకు మద్దతుగా కాల్వ శ్రీనివాసులు ఆమరణ దీక్ష




రాయదుర్గం (చైతన్యరథం): నారా చంద్రబాబునాయుడుకు మద్దతుగా మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు అమరణ దీక్ష చేపట్టారు. అనంతపురం జిల్లా రాయదుర్గం పట్టణంలోని శాంతి నగర్లో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ నాయకులతో కలిసి దీక్ష ప్రారంభించారు. కాల్వ శ్రీనివాసులు దీక్షకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పూర్తి మద్దతు ప్రకటిస్తూ పెద్ద ఎత్తున తరలివచ్చి పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి.. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్ బాబును రాజమండ్రి జైలులో చంపాలని కుట్ర పన్నినట్లు కాలవ శ్రీనివాసులు తెలిపారు. చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ ప్రజల సొత్తు అని, ఆయనను కాపాడుకోవాల్సిన బాధ్యత తెలుగుదేశం పార్టీ శ్రేణులపైన ప్రజలపైన ఉందని పేర్కొ న్నారు. చంద్రబాబు అరెస్టుపై మేధావులు, రాజకీయ నాయకులు, ప్రజా సంఘాలు, ప్రజలు గళం విప్పాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నారా చంద్రబాబు నాయుడు విడుదలయ్యేంత వరకు రాయదుర్గం పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం పక్కన తాను నిరాహార దీక్ష కొనసాగిస్తానని కాల్వ శ్రీనివాసులు ప్రకటించారు. ఆమరణ నిరాహార దీక్షకు మద్దతుగా రాయదుర్గం పట్టణం, నియోజకవర్గం లోని ఐదు మండలాల టీడీపీ శ్రేణులు తరలివచ్చాయి.

# ఏపీలో శాంతి భద్రతలకు విఘాతం

కేంద్ర న్యాయ శాఖా మంత్రికి సేవ్ డెమోక్రసీ వినతి



న్యూఢిల్లీ (చైతన్యరథం): ఏపీలో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతోందని, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అక్రమ కేసులో ఇరికించి అన్యాయంగా అరెస్ట్ చేశారని, ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఏపీలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సంచాలకులు అట్లూరి నారాయణరావు కేంద్ర న్యాయ శాఖా మంత్రి అర్జున్ రామ్ మెఘ్వాల్‌ను ఢిల్లీలో కలసి వినతిపత్రం అందజేశారు. నిజాయతీకి నిప్పంటించే రాజకీయ రాక్షస కుట్ర ఫలితంగా ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు జైలు పాలయ్యారని అన్నారు. వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించిన ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లలో ఎలాంటి అవినీతి లేకపోయినా... ఎలాంటి ఆధారాలు లభించకపోయినా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కక్ష పూరితంగా కేసులు పెట్టించారని అన్నారు. ఈ ఏపీఎస్ఎస్ డీసీ కింద, ప్రభుత్వం మొత్తం ఖర్చులో 10 శాతం ఖర్చు చేస్తే, మిగిలిన 90 శాతం ప్రైవేట్ సంస్థలు ఖర్చు చేయడం జరిగిందని, దీని ద్వారా నాడు ఏపీలో 2.13 లక్షల మంది ఇప్పటికే శిక్షణ పొంది వివిధ హోదాల్లో మంచి ఉద్యోగాలు చేస్తున్నారని అన్నారు. నాడు టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను మరింత నైపుణ్యానికి పదును పెట్టడానికి, ప్రస్తుత జగన్ ప్రభుత్వం వాటిని సద్వినియోగం చేసుకోవాలి కానీ నిరుద్యోగుల భవితవ్యాన్ని నిర్లక్ష్యం చేయడం విచారకరమన్నారు. 1995-2004 మధ్య కాలంలో ఉమ్మడి రాష్ట్రాన్ని చంద్రబాబు విశిష్టమైన సేవలు అందించారని ఫలితంగా ప్రపంచ నగరంగా హైదరబాద్ కు గుర్తింపు వచ్చిందన్నారు. సాంకేతిక విద్యకు ప్రాధాన్యతనిస్తూ ఆయన కృషితో ఏర్పాటైన వందలాది ఇంజనీరింగ్ కళాశాలలు ఇప్పటికీ ప్రపంచ అవసరాలకు అనుగుణంగా ఐటీ మేధావులను తయారు చేసే పనిలో నిమగ్నమై ఉన్నాయని అన్నారు. విడిపోయిన రాష్ట్రాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసే క్రమంలో అమరావతి, పోలవరం ప్రాజెక్టులను చంద్రబాబు పరుగులు పెట్టించారని అన్నారు. చంద్రబాబు పిలుపుతో రైతులు స్వచ్ఛందంగా 33 వేల ఎకరాలు భూమిని ఇచ్చారని తెలిపారు. టీడీపీ అధికారంలోకి కొనసాగి ఉంటే పోలవరం సాకారమై రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి కరువు పీడిత ప్రాంతాలను సస్యశ్యామలం అయ్యు ఉండేదన్నారు. ఏపీ ప్రజలు ఇచ్చిన ఒక్క ఛాన్స్‌ను జగన్ రెడ్డి దుర్వినియోగం చేయడమే కాకుండా... ప్రజా వేదిక కూల్చివేతతో మొదలైన విధ్వంసం నేటికీ కొనసాగుతోందన్నారు. వ్యవస్థలను ధ్వంసం చేస్తూ ఆబేదార్లకు పెద్దపీట వేస్తూ జగన్ చేస్తున్న అరాచక పాలన 20 ఏళ్లకు పైగా ఆంధ్రప్రదేశ్ కోలుకోలేని స్థితిలోకి వెళ్లిపోయిందన్నారు. చంద్రబాబు అక్రమ నిర్బంధానికి వ్యతిరేకంగా రాష్ట్రమంతా నిరసనలతో దద్దరిల్లింది. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా ఐటీ మేధావులు రోడ్లపైకి వచ్చి సీబీఎన్‌కి సంఘీభావం తెలుపుతూ ర్యాలీలు నిర్వహిస్తూ 'నేను సీబీఎన్‌తో ఉన్నాను' అంటూ మద్దతు ఇస్తున్నారు. చంద్రబాబు నాయుడు ఏ తప్పు చేయలేదని మనస్ఫూర్తిగా నమ్ముతున్నారు కాబట్టే విదేశాల్లో కూడా వేల సంఖ్యలో 'నేను బాబుతో ఉన్నాను' అంటూ పోరాడుతున్నారు. వైకాపా గన్ గ్యాంగ్ కుట్రల నుంచి కడిగిన ముత్యంలా రాజమండ్రి జైలు నుంచి బయటకు వచ్చే తరుణం కోసం ప్రజలంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

### చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు వ్యతిరేకంగా

# 10వ రోజూ కొనసాగిన నిరసనలు

## తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ - నిరంకుశ పాలనకు త్వరలోనే చరమగీతం పాడతామని హెచ్చరిక






అమరావతి చైతన్యరథం: టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ శ్రేణుల ఆందోళనలు 10వ రోజు శుక్రవారం కూడా కొనసాగాయి. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ బొబ్బిలి నుంచి సింహాచలం వరకు నియోజకవర్గ ఇన్‌చార్జి బేబీనాయన పాదయాత్రకు పిలుపునివ్వగా.. పోలీసులు అడ్డుకున్నారు. విజయనగరం పార్లమెంట్ అధ్యక్షుడు కిమిడి నాగార్జునను అరెస్ట్ చేసి తెర్లం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విజయనగరం బొబ్బిలి కోట నుండి సింహాచలం వరకు మహిళలు తలపెట్టిన పాదయాత్రను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు వారు గులాబీ పూలు ఇచ్చి తమ నిరసన తెలిపారు. ఏలూరు నగరంలో టీడీపీ ఇంఛార్జ్ బడేటి చంటి ప్రజా చైతన్య యాత్ర చేపట్టారు. ఏలూరు బిర్లా భవన్ సెంటర్, మార్కెట్ ఏరియా తదితర ప్రాంతాల్లో పర్యటించారు. అన్ని వర్గాల వారిని కలుసుకొని వైసీపీ అరాచక విధానాలను ప్రజలకు వివరించారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో 10వ రోజు బంధ విమోచన యాగం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతపురం జిల్లా రాయదుర్గంలో చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు అమరణ నిరాహార దీక్షకు దిగారు. సైకో క్రిమినల్ జగన్ ప్రభుత్వాన్ని రద్దు చేయాలి కోరుతూ టిడిపి రాష్ట్ర కార్యదర్శి లోడగల కృష్ణ నేతృత్వంలో విశాఖ బీచ్‌లో వినూత్న నిరసనకు దిగారు. పీకల్లోతు ఇసుకలో నిలిచి నిరసన తెలిపారు. నంద్యాలలో మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ, విఖ్యాత్ రెడ్డి ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారు. రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలం, వెంకటాపురం గ్రామంలోని ఎల్లమ్మ అమ్మవారి సమక్షంలో గ్రామస్తులతో కలసి రాజమండ్రి సబ్ జైలుకు మాజీ మంత్రి పరిటాల సునీత ఉత్తరాలు రాసి పంపారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తూర్పుగోదావరి జిల్లా రావులపాలెంలో బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈ దీక్షలో గీత కార్మికులు తమ బల్లకట్టులతో చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టును నిరసిస్తూ మద్దతు తెలిపారు. అలాగే చేతివృత్తుల వారు తట్టలు, చేటలు, బుట్టలతో, మత్స్యకారులు వేటాడే వలలతో, గంగిరెడ్ల వారు తీసుకువచ్చిన బసవన్నతో నిరసన తెలిపారు. చంద్రబాబు నాయుడు త్వరగా విడుదల కావాలని అకాంక్షించారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలంటూ నెల్లూరు నగరంలోని బట్వాడిపాలెం చర్చిలో మాజీ మంత్రులు నారాయణ, సోమిరెడ్డి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎలమంచిలి నియోజకవర్గంలో కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలియజేశారు. ఈ నిరసన దీక్షలలో చింతకాయల అయ్యన్న పాత్రుడు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కాలవ శ్రీనివాసులు, నక్కా ఆనంద్ బాబు, ఎండీ షరీఫ్, బోండా ఉమామహేశ్వరరావు, ఎన్.ఎండీ ఫరూక్, కొల్లు రవీంద్ర, గుమ్మిడి సంధ్యా రాణి, పార్లమెంట్ అధ్యక్షులు కూన రవికుమార్, బుద్దా నాగజగధీశ్వరరావు, జ్యోతుల నవీన్, కె.ఎస్ జవహార్, గన్ని వీరాంజనేయులు, నెట్టెం రఘురాం, తెనాలి శ్రావణ్ కుమార్, జీవి ఆంజనేయులు, నూకసాని బాలాజీ, మల్లెల రాజశేఖర్ గౌడ్, బి.కె పార్థసారథి, మల్లెల లింగారెడ్డి, గొల్లా నరసింహాయాదవ్, పులివర్తి నాని, నియోజకవర్గ ఇంఛార్జులు, రాష్ట్ర, మండల నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

















బాబుకు తోడుగా నేను సైతం అంటున్న ఓ వృద్ధురాలు







# నేరచరితులు వ్యవస్థలను శాసించడమేమిటి?

నిజాన్ని మార్చే శక్తి ప్రపంచంలో ఎవరికీ లేదు. కానీ ప్రపంచాన్ని మార్చే శక్తి నిజానికి మాత్రమే ఉంది. అబద్ధాలు, అవాస్తవాలు ప్రచారం చేసి న్యాయాన్ని తాత్కాలికంగా శిక్షించినా అంతిమంగా గెలిచేది ధర్మమే. సత్యాన్ని సమాధి చేయలేరు. ప్రభుత్వ విధాన పరమైన నిర్ణయాలకు, తప్పిదాలకు ఆయా శాఖల మంత్రులు, ముఖ్యమంత్రే బాధ్యత వహించాలా, లేక అఖిల భారత సర్వీసు అధికారులు బాధ్యత వహించాలా? రాష్ట్ర సీఐడీ భావిస్తున్నట్లు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబే స్కిల్ డెవలప్ మెంట్ కేసులో బాధ్యుడైతే.. గత నాలుగున్నర సంవత్సరాల్లో రాష్ట్ర ప్రభుత్వ తప్పిదాలకు ఎవరు బాధ్యులు? ఇప్పటివరకు 427 కేసులలో సుమారు వందమంది అధికారులను కోర్టు బోనుల్లో దోషులుగా ఎందుకు నిలబెట్టారు? ఆయా శాఖల్లో జరిగిన నిర్ణయాలకు ఒక్క మంత్రిని కూడా ఎందుకు బాధ్యులుగా చేయలేదు? అలా జరిగితే వైసీపీ ప్రభుత్వంలో ప్రతి మంత్రి, ముఖ్యమంత్రి కోర్టు ముందు దోషులుగా నిలబడాలి. జగన్ రెడ్డి ప్రభుత్వం తీసుకుంటున్న తుగ్లక్ నిర్ణయాల వల్ల వేలకోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అయింది. ఐఏఎస్, ఐపీఎస్,ఇతర ఉన్నతాధికారులు మాత్రమే కోర్టుకు హాజరవుతున్నారు. వారినే శిక్షిస్తున్నారు. చట్టాలు చేయడానికి ఇచ్చే సలహాల నుంచి వాటి అమలు వరకు అధికారులకు విస్తృత అధికారాలు ఉంటాయి.

వైసీపీ ప్రభుత్వ హయాంలో 8మంది సీనియర్ ఐఏఎస్ లకు హైకోర్టు రెండు వారాలు జైలుశిక్ష విధించడం మనం చూశాం. పాఠశాల ప్రాంగణాల్లో గ్రామ, వార్డు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల నిర్మాణం జరగకుండా చూడాలని ఆదేశించినా ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడమే ఇందుకు కారణం. ప్రభుత్వ భవనాలకు రంగులు వేసిన అధికారులను మాత్రమే శిక్షించారు. మంత్రిని ఎందుకు వదిలేశారు? కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించనందున రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్వయంగా కోర్టుకు హాజరయ్యారు. సంబంధిత శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని ఎందుకు బాధ్యులుగా చేయలేదు? కర్నూలు జిల్లాలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌గా తనను ఎంపిక చేయకపోవాన్ని సవాల్ చేస్తూ సుందర్ గౌడ్ అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించడంతో అందుకు తగిన ఉత్తర్వులు ఇవ్వాలని కోర్టు ఆదేశించిన పాటించని కారణంగా ముగ్గురు ఐఏఎస్‌లు వీరపాండియన్, అరుణ్ కుమార్, పూనం మాలకొండయ్యలకు నెల రోజులు జైలు శిక్ష విధించారు. కానీ సంబంధిత శాఖ మంత్రిని ఎందుకు ప్రశ్నించలేదు?

వెబ్ ల్యాండ్‌లో అక్రమాలపై 11మంది తహశీల్దార్లపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు 38 మంది రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకున్నారు. కానీ రెవెన్యూశాఖ మంత్రిపై ఎలాంటి చర్యలు లేవు. వ్యవసాయశాఖ ముఖ్యకార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ఎస్ రావత్‌లపై 70 కోర్టు ధిక్కరణ కేసులు నమోదయ్యాయి. సరైన స్ఫూర్తితో కోర్టు ఉత్తర్వులు అమలుచేయకపోవడం వల్ల వారు కోర్టు ముందు హాజరుకావాల్సిన పరిస్థితి. వీరితో పాటు కమిషనర్ గిరిజా శంకర్, సీఎస్‌గా పనిచేసిన అదిత్యనాథ్ దాస్, నిఘా విభాగాధిపతి పీఎస్ఆర్ ఆంజనేయులు, సమీర్ శర్మ, బి.రాజశేఖర్, వాడ్రేవు చిన వీరభద్రుడు, జె.శ్యామలరావు, వై.శ్రీలక్ష్మి, జి.విజయ్ కుమార్, ఎంఎం నాయక్, ప్రవీణ్ ప్రకాశ్, సంతోషరావు, రేవు ముత్యాలరాజు వంటి ఉన్నతాధికారులు కోర్టు ముందు నిలబడ్డారు. కానీ సంబంధిత మంత్రులు ఒక్కరిని కూడా బాధ్యులుగా చేయలేదు.


మన్నవ సుబ్బారావు

కడప జిల్లా రాజంపేట సబ్ కలెక్టర్ కేతన్ గార్గ్, ఏపీ ఖనిజాభివృద్ధి సంస్థ చీఫ్ ప్రాజెక్ట్ అధికారి ఎం.సుదర్శన్ రెడ్డికి హైకోర్టు ఆరు నెలలు జైలు శిక్ష విధించింది. మైనింగ్ అవసరాల కోసం కడప జిల్లా మంగంపేట ప్రాంతంలోని కొన్ని నిర్మాణాలను అధికారులు కూల్చివేయడమే కారణం. కనీస వేతనాలు చెల్లించేలా అధికారులను ఆదేశించాలని కోరుతూ చిత్తూరు జిల్లాకు చెందిన షిఫ్ట్ ఆపరేటర్లు, జూనియర్ లైన్‌మెన్‌లు, జూనియర్ ఇంజనీర్లు హైకోర్టును ఆశ్రయించగా.. వారికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. కోర్టు ఆదేశాలను పట్టించుకోకపోవడంతో ఏపీఎస్ పీడీసీఎల్ సీఎండీ సంతోషిరావు, ట్రాన్స్ మిషన్ కార్పొరేషన్ పూర్వ సీఎండీ టి.శ్రీధర్ కు నెలరోజుల జైలు శిక్ష విధించారు. సంబంధిత శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఎందుకు బాధ్యులుగా చేయలేదు?

ఎన్ని ప్రయత్నాలు చేసినా.. న్యాయం కనుచూపు మేరలో కనిపించనప్పుడు కత్తి పట్టుకుని పోరాటం చేయడమే మంచిదని గురుగోవింద్ సింగ్ అన్నారు. ఈ సూక్తిని సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా చెప్పడం ప్రజలను ఆలోచింపజేసేలా ఉంది. జగన్ రెడ్డి వికృత క్రీడలు ఆడుతున్నారు. అన్ని వ్యవస్థలను మేనేజ్ చేయవచ్చని ముఖ్యమంత్రికి ఉన్న ప్రగాఢ నమ్మకం. అందుకు తగ్గట్లే ఆయనకు అన్నీ కలిసివస్తున్నాయి. కొన్ని వ్యవస్థలను డబ్బు ద్వారా, మరికొన్నింటిని కులం, ఇంకొన్నింటిని ఇతర ప్రలోభాలతో లొంగదీసుకుంటున్నారు. చివరకు తిరుమల తిరుపతి దేవస్థానాన్ని సైతం వదిలిపెట్టడం లేదు. స్వామివారి తీర్థప్రసాదాలను, బోర్డు సభ్యుల పదవులు ఆశచూపిస్తూ ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నం చేశారు. వివేకానందరెడ్డి హత్య కేసులో కీలకపాత్ర పోషించిన అవినాష్ రెడ్డిని సీబీఐ అరెస్ట్ చేయడం ఖాయమని భావించిన తరుణంలో తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. అందుకు సీబీఐ కూడా సహకరించిందనే అనుమానాలు ప్రజల్లో ఉన్నాయి. జగన్ రెడ్డి అక్రమాస్తుల కేసులో 16 నెలలు జైలు జీవితం గడిపారు. పదేళ్ల నుంచి బెయిల్ పై ఉన్నారు. గత ఐదేళ్ల నుంచి కోర్టుకు హాజరుకాకుండా తప్పించుకు తిరుగుతున్నారు. ఇంతపెద్ద ఆర్థిక నేరగాడు న్యాయదేవత కళ్లుగప్పి ఎలా తప్పించుకు తిరుగుతున్నారు?

విధాన నిర్ణయాలు తీసుకునేంత వరకే ప్రభుత్వానికి బాధ్యత ఉంటుంది. వాటిని అమలు చేయాల్సింది అధికారులే. వారు తప్పు చేస్తే మాజీ ముఖ్యమంత్రిని ఎలా అరెస్ట్ చేస్తారు? గవర్నర్ అనుమతి తప్పనిసరి అంటూ యడ్యూరప్ప తరపున సుప్రీంకోర్టులో ముకుల్ రోహత్గీ వాదించారు. చంద్రబాబు కేసులో గవర్నర్ అనుమతి అవసరం లేదంటూ అదే ముకుల్ రోహత్గి ఏపీ హైకోర్టులో ప్రభుత్వం తరపున భిన్నంగా వాదించారు. కోర్టు కోర్టుకీ, తీర్పు తీర్పుకి ఇంత మార్పుంటే మీ న్యాయస్థానాల్లో న్యాయం ఉన్నట్టా అని ఓ సినిమాలో ఎన్టీఆర్ చెప్పిన డైలాగ్‌లు ఈ సందర్భంగా గుర్తుకువస్తున్నాయి.

స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ల ఏర్పాటులో, నిధుల వినియోగంలో ప్రధాన పాత్ర ఎండీ, కార్యదర్శిదే. కానీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో వారి పేరు ఎక్కడా కనిపించడం లేదు. అప్పటి ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి అజయ్ కల్లం బడ్జెట్‌ను ఆమోదించారు. ఆ శాఖలో అనేక కీలకమైన నిర్ణయాలు తీసుకున్న సంస్థ కార్యదర్శి ప్రేమచంద్రారెడ్డి పేర్లు ఈ కేసులో ఎందుకు లేవు? అధికారుల తప్పులను నాయకులకు ఎలా ఆపాదిస్తారు? నిధుల విడుదలకు సంబంధించి ఆర్థిక శాఖలోని ఈ-ఫైల్స్ ఎలా మాయమయ్యాయి? వాటిని పరిశీలిస్తే నిధుల వినియోగం వివరాలు స్పష్టంగా తెలుస్తాయి. జగన్ రెడ్డికి అత్యంత అప్తులైన నీలం సహాని జీవో నెం.47ను విడుదల చేసి ఏపీఎస్ఎస్ డీసీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. కానీ సీఐడీకి వీళ్లెవరూ కనిపించలేదు. సీఐడీ అధికారులు రాజకీయ నాయకుల్లా వ్యవహరిస్తూ ప్రతిపక్ష నేతపై బురదజల్లుతూ ప్రెస్ మీట్లు పెడుతున్నారు.

ముఖ్యమంత్రి అసంబద్ధమైన నిర్ణయాలకు అధికారులను బాధ్యులను చేస్తూ శిక్షిస్తున్నారు. కానీ స్కిల్ డెవలప్ మెంట్ కేసులో అధికారులను వదిలివేసి మాజీ ముఖ్యమంత్రిని అరెస్ట్ చేయడంలో అంతర్యం ఏమిటి? కేవలం చంద్రబాబుపై కక్షసాధింపు కోసమే దురుద్దేశంతో ఇరికించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా అన్యాయంగా చంద్రబాబును అరెస్ట్ చేసి జైలుపాలు చేశారని ప్రజలు బాధ పడుతున్నారు. కానీ చట్టబద్ధమైన వ్యవస్థలకు ఇవి కనిపించకుండా జగన్ రెడ్డి ప్రాభావితం చేస్తున్నారనే అనుమానాలు ఉన్నాయి. నేరచరితులు వ్యవస్థలను శాసించడమేమిటని ప్రజలు భావిస్తున్నారు. భారత న్యాయవ్యవస్థపై ప్రజల్లో ప్రగాఢమైన నమ్మకం ఉంది. దేశంలో రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని న్యాయస్థానాలే పరిరక్షిస్తున్నాయి. ఆ విశ్వాసం చెక్కుచెదరకూడదు. జగన్‌రెడ్డి లాంటి మ్యానిపులేటర్ల వల్ల పవిత్రమైన వ్యవస్థల ప్రతిష్ట మసకబారే ప్రమాదం ఉంది. అన్ని రాజ్యాంగ వ్యవస్థలు అప్రమత్తంగా ఉండాలి. నిజాయతీగా పనిచేసే వారిని శిక్షిస్తే.. భవిష్యత్‌లో ప్రజాప్రతినిధులు కాని, అధికారులు కాని సక్రమంగా పనిచేసే అవకాశం ఉండదు. ఈ వాస్తవాలను ప్రజలు గుర్తించారు. సరైన సమయం కోసం ఎదురుచూస్తున్నారు. నిరంకుశ పాలనకు చరమగీతం పాడతారు.

## భూమా అఖిల, జగత్ విఖ్యాత రెడ్డి ఆమరణ నిరాహార దీక్ష

### చంద్రబాబు బయటకు వచ్చే వచ్చే వరకూ.... దీక్ష విరమించేది లేదని స్పష్టం




నంద్యాల: టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా నంద్యాలలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, ఆమె సోదరుడు భూమా జగత్ విఖ్యాత రెడ్డి చేపట్టిన అమరణ నిరాహారదీక్ష రెండో రోజు కొనసాగుతోంది. నంద్యాలలో చంద్రబాబును అరెస్టు చేసిన ఆర్కే ఫంక్షన్ హాల్ వద్ద అక్కా తమ్ముడు దీక్ష చేపట్టారు. చంద్రబాబు బయటకు వచ్చే వచ్చే వరకూ.... దీక్ష విరమించేది లేదని అఖిల ప్రియ స్పష్టం చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండానే చంద్రబాబును అరెస్టు చేశారని అఖిల ప్రియ ఆరోపించారు. నంద్యాలలో అమరణ దీక్ష చేస్తున్న మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, జగత్ విఖ్యాత్ రెడ్డికి డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆమరణ నిరాహార దీక్షకు దిగి 30 గంటలు అయిందని, షుగర్ లెవెల్స్ బాగా తగ్గాయని వైద్యులు తెలిపారు. దీక్ష ఇలాగే కొనసాగిస్తే ఆరోగ్యానికి ఇబ్బంది కలుగుతుందని వైద్యులు చెప్పారు. .

## చంద్రబాబు విడుదల కావాలని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి యాగం

నెల్లూరు చైతన్యరథం: మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు విడుదల అవ్వాలని నేడు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి 10వ రోజు బంధ విమోచన యాగం కార్యక్రమాన్ని నిర్వహించారు. చంద్రబాబుకి ఎదురవుతున్న రాజకీయ కుట్రలను తిప్పికొట్టే విధంగా ఆ భగవంతుడు చంద్రబాబుకి, నారా లోకేష్‌కి శక్తిని ఇవ్వాలని, కోట్లాదిమంది ప్రజల ఆశీస్సులతో ప్రపంచలో ఉండే తెలుగువారంతా చంద్రబాబు కోసం చేస్తున్న పోరాటాలు, పూజలు ఫలించాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుడిని కోరుకుంటున్నా అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఆ భగవంతుడి దయ, కోట్లాదిమంది ప్రజల ఆశీస్సులతో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ తడకపల్లి సుధా రవీంద్ర, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, జలదంకి సుధాకర్, కనపర్తి గంగాధర్, గుండాల మధుసూదన్ రెడ్డి, వనజా రెడ్డి, హజరత్ నాయుడు, షంషుద్దీన్, సాబీర్ ఖాన్, చెక్క సాయి సునీల్, బూడిద పురుషోత్తం యాదవ్, ఒట్టూరు సురేంద్ర యాదవ్, వడ్లమూడి రమేష్ చౌదరి, పఠాన్ జాఫర్ ఖాన్, సి.హెచ్. లక్ష్మి రెడ్డి, దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, నుత్తు సింహాచలం, రంగయ్య, మునీర్, అంకోష్ నాయుడు,కాపా భాస్కర్ నాయుడు, రూపక పరదేశి,పద్మ, తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబు చేసిన తప్పు ఏంటీ?

### అమెరికాలోని టంపా నగరంలో ఆందోళన వ్యక్తం చేసిన ఎన్ఆర్ఐలు



టంపా (చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును వ్యతిరేకించాలని టీడీపీ పార్టీ పిలుపునిచ్చింది. 'బాబుతో నేను' అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంలోగల టాంపా నగరంలో ఎన్ఆర్ఐ టీడీపీ టాంపా ఆధ్వర్యంలో 'బాబుతో నేను' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నారై టీడీపీ టాంపా ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ప్రదర్శనకు పెద్ద ఎత్తున యువకులు, టీడీపీ సానుభూతిపరులు, ఐటీ ఉద్యోగులు తరలి వచ్చారు. చంద్రబాబు చేసిన తప్పు ఏంటి? అంటూ ప్రజలకు ప్లకార్డులు సందేశం ప్రదర్శించారు. నైపుణ్య శిక్షణ కేంద్రాలతో మన బిడ్డలకు ఉద్యోగాలు కల్పించడం నేరమా అంటూ ప్లకార్డులు సందేశం ప్రదర్శించారు. కుటుంబం కన్నా ప్రజలే ముఖ్యం అంటూ పగలు, రాత్రి కష్టపడటం తప్పా?.. ప్రజా సమస్యలు కోసం రోడ్డెక్కి ప్రభుత్వాన్ని నిలదీయడం అపరాధమా?.. అవినీతిపై జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం పాపమా? రాజకీయ కక్షతో చంద్రబాబుపై పెట్టిన కేసును ఖండిద్దాం.. తప్పుడు కేసులపై గళమెత్తుదాం.. జగన్ కుట్రను ఎండగడదాం.. 'బాబుతో నేను' అని చాటి చెపుదాం అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు చంద్రబాబు మద్దతుదారులు ఎన్నారై టీడీపీ టాంపా కమిటీ సభ్యుల బృందాన్ని మనస్ఫూర్తిగా అభినందించారు.

# జగన్ పాలనపై జనం తిరుగుబాటు మొదలైంది

**- చిలకలూరిపేటలో 10వ రోజు కొనసాగిన నిరాహార దీక్షలు**
**- రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీలపైనే అట్రాసిటీ కేసులు : ప్రత్తిపాటి**



చిలకలూరిపేట (చైతన్యరథం): సీఎం జగన్ అరాచక పాలనపై ప్రజల తిరుగుబాటు మొదలైందని.. ప్రపంచవ్యాప్తంగా ఉవ్వెత్తున ఎగసి పడుతున్న నిరసనలే అందుకు నిదర్శనమని మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబుపై జగన్ పెట్టిన అక్రమ కేసులపై అన్ని మార్గాల్లో తమ పోరాటం కొనసాగుతుందని ఆయన తెలిపారు. జరుగుతున్న పరిణామాల పట్ల తెలుగుదేశంపార్టీ శ్రేణులెవరూ అధైర్యపడాల్సిన పనిలేదని, అక్రమ కేసులను కొట్టివేయాలంటూ హైకోర్టులను ఆశ్రయించడంతో పాటు ప్రజా పోరాటాలనూ ఉధృతం చేస్తామని వ్యాఖ్యానించారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ చిలకలూరిపేటలో ప్రత్తిపాటి అధ్వర్యంలో పార్టీ శ్రేణులు చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. పట్టణంలోని టీడీపీ కార్యాలయం ప్రాంగణంలో 10వ రోజు ప్రత్తిపాటి పుల్లారావు, ఎస్సీ నాయకులు, కార్యకర్తలు దీక్షలో కూర్చున్నారు. వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. చంద్రబాబుకు అండగా నిలుస్తామంటూ ఎస్సీ నాయకులు, కార్యకర్తలు ప్రతినబూనారు. సాయంత్రం దీక్ష ముగింపు సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ చంద్రబాబును విడిచిపెట్టే వరకు పోరాడతామని పునరుద్ఘాటించారు. ప్రజాక్షేత్రంలో ఎదుర్కోలేక.. అడ్డదారుల్లో అక్రమ కేసులు బనాయించి పైశాచికానందం పొందుతున్నారని దుయ్యబట్టారు. ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి పట్ల అన్ని విషయాల్లోనూ వైసీపీ ప్రభుత్వం వివక్ష చూపిస్తోందన్నారు. వైసీపీ పాలనలో ఎస్సీ, ఎస్టీల పరిస్థితి నానాటికీ దిగజారిపోతోందని.. ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికే వినియోగించాల్సిన ఉపప్రణాళిక నిధుల్ని సీఎం జగన్ ఇతర పథకాలకు మళ్లిస్తూ తీరని అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. నవరత్నాలు పేరు చెప్పి ఉప ప్రణాళిక చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. దశాబ్దాలుగా ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి అమలవుతున్న పథకాలకు జగన్ సీఎం అయ్యాక పాతరేశారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ పిల్లలకు మేనమామ అంటూనే ఏన్నో ఏళ్లుగా వారి కోసమే అమలవుతున్న 27 పథకాలు రద్దు చేశారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలపైనే అట్రాసిటీ కేసులు పెడుతూ వైకాపా ప్రభుత్వం వేధిస్తోందన్నారు. ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టాన్ని వైసీపీ ప్రభుత్వం అడ్డగోలుగా వాడేస్తోందని.. సమస్యలపై ఎవరైనా ప్రశ్నిస్తే ఈ చట్టం కింద కేసులు పెట్టి వేధిస్తోందన్నారు.

## "బాబు కోసం మేము సైతం" బాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ నిరసన

**- రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న తంగిరాల సౌమ్య**

నందిగామ (చైతన్యరథం) : నందిగామ పట్టణం రైతుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శుక్రవారం నాడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం. రిమాండ్ లో ఉన్న చంద్రబాబుకి కనీస సదుపాయాలు కూడా కల్పించకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. చంద్రబాబునాయుడుని వెంటనే విడుదల చేయాలి..ధర్మ పోరాటంలో న్యాయమే గెలుస్తుందని "బాబు కోసం మేము సైతం" అంటూ మాజీ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య అధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలలో భాగంగా పదవరోజు కొనసాగుతున్న దీక్షలో పాల్గొన్న తెదేపా ఐటీడీపీ,తెలుగు యువత నేతలకు జనసేన నేతలతో కలసి స్థానిక తెదేపా నేతలచే దండలను వేసి దీక్షను ప్రారంభింపజేసి వారి దీక్షకు నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావుతో కలసి మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య సంఘీభావం తెలియజేశారు.



# టీడీపీ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయడం దుర్మార్గం

**- చంద్రబాబు జైల్లో భద్రత లేదు... బాలకృష్ణ విమర్శించే స్థాయి ఎంపీ సురేష్‌కు లేదు**
**- టీడీపీ అధికార ప్రతినిధి పాతర్ల రమేష్**



**అమరావతి (చైతన్యరథం):** అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీ సభ్యులను సస్పెండ్ చేయడం దారుణమని, చంద్రబాబు అక్రమ అరెస్టుపై చర్చ చేపట్టాలని పట్టుబట్టిన టీడీపీ సభ్యులను స్పీకర్ నోటికొచ్చినట్లు తులనాడటం, బెదిరింపులకు పాల్పడటం దారుణమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తీవ్రంగా ఖండించారు. అమరావతిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... వైసీపీ సభ్యులు సభా గౌరవ మర్యాదలు పాటించటం లేదన్నారు. అసెంబ్లీలో బాలకృష్ణకు స్పీకర్ వార్నింగ్ ఇవ్వడం బాధాకరమన్నారు. చంద్రబాబు అరెస్టు విషయంలో ప్రజలను తప్పు ద్రోవ పట్టించేందుకే అసెంబ్లీలో వైసీపీ ఎమ్మెల్యేలు స్పీకర్‌తో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయించారని ఆయన విమర్శించారు. అసెంబ్లీ తొలి రోజే తెలుగుదేశం సభ్యులను అన్యాయంగా సస్పెండ్ చేశారని అన్నారు. ఎమ్మెల్యే బాలయ్యను విమర్శించే అర్హత ఎంపీ నందిగామ సురేష్ కు లేదన్నారు. చంద్రబాబు ఏ తప్పు చేయలేదని చేయడని కడిగిన ముత్యాలా బయటకు వస్తారని, ఎలాంటి ఆధారాలు లేని కేసులో చంద్రబాబును జైలుకు పంపించారని అన్నారు. చంద్రబాబుకు జైల్లో భద్రత లేదని, ఆయనకు ఏమైనా జరిగితే అందుకు జగన్ దే బాధ్యత అని అన్నారు. రాజకీయ కక్ష సాధింపుల కోసమే విజనరీ లీడర్ చంద్రబాబుని అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చని అని, వచ్చే ఎన్నికల్లో వైసీపీకి డిపాజిట్లు కూడా రావన్నారు. వైసీపీ పాలకులు ప్రజాస్వామ్యాన్ని అపహాసం చేస్తూ, పోలీసు అధికారులను తమ గుప్పెట్లో పెట్టుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని అన్నారు. ఎప్పుడు ఎన్నికలు వస్తాయని ప్రజలంతా ఎదురుచూస్తున్నారని వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదని పాతర్ల రమేష్ వ్యాఖ్యానించారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా పాదయాత్ర



**- పలమనేరు టీడీపీ నాయకులు**

**పలమనేరు (చైతన్యరథం):** చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా మరియు వెంటనే అయన్ను విడుదల చేయాలని కోరుతూ పలమనేరు తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం పాదయాత్ర నిర్వహించారు. గంగవరం మండల కేంద్రంలోని ఫ్లైఓవర్ (ఎన్టీఆర్ సర్కిల్) నుంచి పాదయాత్రగా కీలపట్లలోని కోనేటి రాయ స్వామి ఆలయం వరకు పాదయాత్ర కొనసాగించారు. ఈ సందర్భంగా ఫ్లైఓవర్ వద్ద వెంకటేశ్వర స్వామి చిత్రపటానికి పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కోనేటి రాయ స్వామి ఆలయంలో స్వామివారి దర్శనానంతరం మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి వెంటనే విడుదల కావాలని ఆకాంక్షిస్తూ టెంకాయలను కొట్టి స్వామివారిని వేడుకున్నారు. తదనంతరం ఆలయం ఎదుట గంగవరం మండల పార్టీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, పలమనేరు పట్టణ అధ్యక్షులు ఆర్బీసీ కుట్టి, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజులు వైకాపా ప్రభుత్వ కక్షపూరిత చర్యలను ఎండగట్టారు. ఈ కార్యక్రమంలోపలమనేరు పట్టణ, గంగవరం మరియు పలమనేరు రూరల్ మండలం నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా

# భూమా ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

**- 10వ రోజు దీక్షల్లో పాల్గొన్న కమ్మ సామాజిక వర్గం నాయకులు**

నంద్యాల (చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి అధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 10 వ రోజుకు చేరుకున్నాయి. ఎంఆర్వో కార్యాలయం ఎదురుగా సాగుతున్న దీక్షల్లో 10 వరోజు శుక్రవారం కమ్మ సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దీక్షను ప్రారంభించిన భూమా బ్రహ్మానంద రెడ్డి, ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్రం లో అందరికి తెలుసు నారా చంద్రబాబు నాయుడు గారిని అక్రమంగా అరెస్ట్ చేసారని, వైస్సార్ సీపీ నాయకులు గడప గడప ప్రోగ్రాం పెట్టుకొని తిరుగుతున్నారు ఎక్కడికి వెళ్ళిన కూడా ప్రజలు వ్యతిరేకంగా, ఏంచేశారు అని ప్రతి వైసీపీ ఎమ్మెల్యేకి ప్రజలు నిలదీయడం, నిరసనలు తెలపడం జరుగుతుంది. దాన్ని తట్టుకోలేకనే వై యస్ జగన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలని, మా నాయకుడు నారా చంద్రబాబు నాయుడు మీద అక్రమ కేసులు పెట్టు ఇబ్బంది పెడుతున్నారు. ఇలా ఇబ్బంది పెట్టినంతమాత్రణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు బయపడ తారనుకోవడం మీ అవివేకం, మూర్ఖత్వం, మీరు ఎంత ఇబ్బందులు పెట్టిన ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త, అభిమాని రెట్టింపుగా పనిచేస్తారని ,2024 లో నారా చంద్రబాబు నాయుడుని సీఎంని చేసుకుంటామని పిలుపు నిచ్చారు.

దీక్షలో కూర్చున్న ప్రతి కమ్మ సామాజిక వర్గం నాయకులకి, ముఖ్యంగా మహిళలకు కృతజ్ఞత తెలియ జేయడం జరిగింది.



దీక్షలో కూర్చు న్న కమ్మ సామాజిక వర్గం వారు కమ్మ సంఘం అధ్యక్షుడు వెంకటరమణ, అధ్యక్షుడు మల్లేశ్వర చౌదరి, అధ్యక్షుడు వాలుకురి కృష్ణ రావు,ప్రధాన కార్యదర్శి చిలుకూరు రవి బాబు,ట్రేసరర్ సాంబశివరావు, వేమసాని శ్రీనివాస చౌదరి,రైతు సంఘం ఉపాధ్యాక్షులు గుంటుపల్లి హరి బాబు, నంద వెంకటేస్వర్లు, గన్నే వెంకటేస్వర్లు, గోపాల కృష్ణ,శ్రీనివాస చౌదరి, గణేష్ కుమార్, విష్ణు చౌదరి, మనోహర్ చౌదరి, విజయ్, శ్రీహరి, భగవత్ రావు,ముప్పవరపు శ్రీను,వుచ్చకాయల యాలమంద రావు,మరియు కమ్మ సామాజిక వర్గం నాయకులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం దీక్ష లో కూర్చున్నవారికి నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.

## జగన్నాటకానికి త్వరలోనే తెర బికె. పార్థసారథి

**- 10 వ రోజు కొనసాగిన సామూహిక నిరాహారదీక్షలు**



పెనుకొండ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా 10వ రోజు సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెనుకొండ నియోజకవర్గం టీడీపీ ఇన్-ఛార్జ్ బికె. పార్థసారథి ఆధ్వర్యంలో తెలుగుయువత, టీఎన్ఎస్ఎఫ్, ఐటీడీపీ కమిటీలతో జనసేన పార్టీ నాయకులతో సామూహిక నిరాహార దీక్ష కొనసాగించారు. పార్థసారథి మాట్లాడుతూ.. ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు టీడీపీ అదరదు... బెదరదని, సంక్షోభాలు తెలుగుదేశం పార్టీకి కొత్తేమీ కాదని అన్నారు.ఇబ్బందులను ఎదుర్కొనే సత్తా తమ పార్టీ శ్రేణులకు ఉందని అన్నారు.

'మా నాయకుడు చంద్రబాబును అరెస్టు చేసి తాత్కాలికంగా రాక్షసానందం పొందొచ్చు త్వరలోనే తగిన మూల్యం చెల్లించుకతప్పదు' అని వైసీపీ నాయకులను హెచ్చరించారు.ప్రభుత్వ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే చంద్రబాబును అరెస్టు చేశారని ప్రజలందరూ ఇప్పటికే నిర్ధారణకు వచ్చారని, దీని ప్రభావం ఏమిటో వైసీపీకి వచ్చే ఎన్నికల్లో తెలిసొస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ గారు, తెలుగు యువత రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పుల్లప్ప చౌదరి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి నరేష్ కుమార్ యాదవ్, మరియు తెలుగుదేశం పార్టీ, నాయకులు కుటుంబసభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీసీలు టీడీపీకి వెన్నెముకే కాదు గుండెకాయ కూడా..

- చంద్రబాబుకు మద్దతుగా కల్లుగీత, చేతి వృత్తులు, మేదర, మత్స్యకారులు, గంగిరెద్ల వారు మొదలగువారి మద్దతు
- 10వ రోజు దీక్షకు సంఘీభావం తెలిపిన కొత్తపేట జనసేనపార్టీ
- రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు



కొత్తపేట (చైతన్యరథం): చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రావులపాలెంలో పదవ రోజు బీసీ సెల్ అద్వర్యంలో రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈ దీక్షలో గీత కార్మికులు తమ బల్లకట్టులతో చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టును నిరసిస్తూ మద్దతు తెలిపారు. అలాగే చేతివృత్తుల వారు తట్టలు, చేటలు, బుట్టలతో, మత్స్యకారులు వేటాడే వలలతో మరియు గంగిరెద్దు వారు తీసుకువచ్చిన బసవన్నతో చంద్ర బాబు నాయుడు త్వరగా విడుదల కావాలని ఆ పరమేశ్వరునికి విన్న వించాలని బసవన్నను రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, కొత్తపేట నియోజకవర్గ ఇంచార్జీ బండారు సత్యానందరావు కోరడం జరిగింది.

ఇటీవల జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ టీడీపీ, జనసేన పొత్తు ప్రకటించడంతో కొత్తపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇంఛార్జ్ బండారు శ్రీనివాస్ తన అనుచరులతో 10వ రోజు దీక్షకు సంఘీభావం తెలిపి, మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేసిన వెంటనే అండగా నిలబడి మద్దతు ప్రకటించిన పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే జనసేనాని పొత్తు ప్రకటనతో మద్దతు తెలియజేయడానికి వచ్చిన బండారు శ్రీనివాస్‌కు, వీర మహిళలకు, జనసేన నాయకులకు, జనసైనికులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ దీక్ష చేయడానికి కదలివచ్చిన ప్రతి ఒక్క నా బీసీ సోదరులకు హృదయపూర్వక ధన్యవాదాలని మేరే తెలుగుదేశం అండా దండా అన్నీ మీరేనని అన్నారు. దానికి నిదర్శనం రెండు తెలుగు రాష్ట్రాలకు టీడీపీ అధ్యక్షులను బీసీ సామాజిక వర్గానికి చెందిన వారిని నియమించిన ఘనత తెలుగు దేశంపార్టీకే చెందిందని సత్యానందరావు అన్నారు. పార్టీ అధికారంలో వుండగా ముఖ్య శాఖలన్నీ బీసీలకే ఇచ్చారని, ఉదాహరణకు ఆర్థికశాఖ యనమల రామకృష్ణుడు, శాసనమండలి డిప్యూటీ చైర్మెన్ రెడ్డి సుబ్రహ్మణ్యంలకు అత్యున్నత పదవులు దక్కాయని, అవిధంగా బీసీలకు పెద్ద పీట చంద్రబాబు వేశారని అన్నారు.

బీసీలకు అన్యాయం జరుగుతుందని ఓ పక్క చంద్రబాబునాయుడు..మరో పక్క లోకేష్ పోరాటం చేసి ఎంతోమందికి బీసీ యువతకు చంద్రబాబునాయుడు స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా ఉపాధి కల్పిస్తే అందులో అవినీతి జరిగిందని వాళ్ల మీద వైసీపీ ప్రభుత్వం వారు అక్రమకేసులు పెట్టి హింసిస్తున్నారని అన్నారు.

దేశంలో మొదటగా బి.సి. సబ్ ప్లాన్ తెచ్చింది తెలుగుదేశం ప్రభుత్వంలోనని గర్వంగా చెప్పుతున్నాను, కానీ అలాంటి బీసీ కార్పొరేషన్‌ను అటకెక్కించి వారి నిధులను దారి మళ్ళిం చి బీసీల కడుపు కొట్టింది జగన్ ప్రభుత్వమని దుయ్యబట్టారు. ఇలా చెప్పుకుంటూ పోతే జగన్ రెడ్డి బీసీలకు చేసిన మోసాలు అన్నీ ఇన్నీ కాదని అన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా దీక్షలో కూర్చున్న బీసీ సోదరులు, దీక్షబూని తెలుగుదేశంపార్టీని అధికార పీఠం ఎక్కించి నీ అహంకారంతో కూడిన గద్దెను దించే సత్తా వున్న వారని, మా కల్లుగీత కార్మికులు కల్లు గీసినట్టు నీ ప్రభుత్వాన్నికి గుండుగీసేస్తారని ఈ దీక్షా శిబిరం సాక్షిగా చెప్తున్నానని అన్నారు. కొత్తపేట జనసేన ఇంచార్జీ బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేన, టీడీపీ కలయిక చాలా శుభ పరిణామమని ఇక కొత్తపేట నియోజకవర్గంలో వైసీపీ పార్టీ తుడిచిపెట్టుకుపోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ టీడీపీ నాయకులతో పాటు, తన అనుచరులతో కొత్త పేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇంఛార్జీ బండారు శ్రీనివాస్, నియోజకవర్గ పరిశీలకులు వాసీ రెడ్డి రాంబాబు, సత్యానందరావు తనయుడు, యువ నాయకుడు బండారు శ్రీసంజీవ్ పాల్గొన్నారు.

## నిరాహారదీక్షలను మరింత ఉద్రిక్తతం చేసిన డోన్ టీడీపీ నాయకులు



డోన్ (చైతన్యరథం): బాబు కోసం మేము సైతం అంటూ డోన్ మండలం టీడీపీ నాయకులు రిలే నిరాహారదీక్షను డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో దీక్షలో కూర్చున్నా వారికి డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మరియు రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ..రాష్ట్రంలో అరాచక ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ ప్రజల మధ్య ఉన్న చంద్రబాబుని అర్ధరాత్రి వేళ అనాగరికంగా అరెస్టు చేసిన విధానం మనమంతా చూసామని, అవినీతి బురదలో నిండా మునిగిన జగన్... ఆ బురదను అందరి కీ అంటించేందుకు పన్నినా కుట్రలో భాగమే ఈ స్కిల్ డెవలప్మెంట్ కేసు, అక్రమ అరెస్ట్ లు అని అన్నారు. సామాన్య ప్రజల ధరలు పెరిగి జీవించడానికి ఇబ్బందులు గురౌతున్నారని, వైసిపి నాయకులు వారి అదాయాల కోసం దౌర్జన్యాలకు , దుర్మార్గాలకు పాల్పడుతున్నా అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఈ వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

సంఘీభావం తెలిపిన వారు: డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, సీనియర్ టీడీపీ నాయకులు టి.ఈ. వెంకటనారాయణ గౌడ్, ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, క్లస్టర్ ఇంచార్జ్ గోవిందు, మల్లెంపల్లె జయ్యన్న,నంద్యాల జిల్లా టీడీపీ తెలుగు యువత కమిటీ నాయకులు శంకర్ మరియు డోన్ నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు సంఘీభావం తెలిపారు.

## 'మీతోనే మేము దేనికైనా' కరపత్రాలను పంచుతున్న టీడీపీ నాయకులు

- చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ నిరసన
- విగ్నేశ్వరుడికి వినతిపత్రం సమర్పణ



విజయవాడ (చైతన్యరథం) : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ సెంట్రల్ మాజీ శాసనసభ్యులు టీడీపీ పోలిట్ సభ్యులు బొండా ఉమాన్న ఆదేశాలు మేరకు కంద్రికలో ఉదయం 7.30 నుండి చంద్రబాబు కి మద్దతుగా 'మీతోనే మేము దేనికైనా' కరపత్రాలను 64 వ డివిజన్ పరిధిలోని ఇంటింటికి వెళ్లి ప్రజలకు పంచుతూ ఈ అరాచక ప్రభుత్వం కక్షపూరితంగా చంద్రబాబుని అరెస్ట్ చేయటాన్ని వివరించటం జరిగింది. ఆ విగ్నేశ్వరుడికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. యువత అందరితో చంద్రబాబు నాయుడుకి మద్దతుగా మిస్డ్ కాల్ చేపించటం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్, 64 డివిజన్ ఇంచార్జ్ పలగాని శివ, ఎన్టీఆర్ జిల్లా నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, సూరవరపు. నాగరాజు. జిల్లా పార్లమెంటు అధికార ప్రతినిధి ,డివిజన్ తెలుగు మహిళా అధ్యక్షురాలు తేళ్ల భవాని, కంకణాల బాబు. కోరాడ రమణ ఇందుర్తి లక్ష్మణ. బలుగూరి. రాజేంద్ర ప్రసాద్, గోల్డ్ షాప్ రాజేష్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

సైకో కిమినల్ జగన్ ప్రభుత్వాన్ని

## రద్దు చేయాలి కోరుతూ విశాఖ బీచ్‌లో వినూత్న నిరసన

- టీడీపీ రాష్ట కార్యదర్శి లోడగల కృష్ణ నేతృత్వంలో చంద్రబాబు అక్రమ అరెస్ట్ నిరసిస్తూ బీచ్ లో నిరసన
- పీక లోతు ఇసుక నిలిచి నిరసన తెలిపిన, నోడగల కృష్ణ,తమ్మినేని మోహన్ లు
- భారత రాజ్యాంగాన్ని సజీవ సమాధి చేస్తున్న సైకో గ్యాంగ్




విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖ ఆర్ కె బీచ్ లో రాష్ట్ర కార్యదర్శి లొడగల కృష్ణ అధ్వర్యంలో వినూత్న నిరసన జరిగింది. శుక్రవారం ఉదయం విశాఖ బీచ్ లో రాష్ట్రంలోరాజ్యాంగ విలువలు పాతర వేశారని నినాదిస్తూ పీక లోతు ఇసుకలో నిలిచి టీడీపీ నేతలు నిరసన చేశారు.ఈ నిరసన లో నోడగల కృష్ణ, తమ్మినేని మోహన్ లు చంద్రబాబు అరెస్టు వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ఈ నిరసన లో రాష్ట్ర కార్యదర్శి లోడగల కృష్ణ మాట్లాడుతూ ఎన్ని అక్రమ కేసులు పెట్టిన చంద్రబాబు కడిగిన ముత్యం లా బయటకి వస్తారని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు కు అండగా మేము సైతం ప్ల కార్డ్ పట్టి నినాదాలు చేశారు. విశాఖ టీడీపీ కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో ఈ వినూత్న నిరసన లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వర కుమార్, కుమార్ స్వామి, పసుపులేటి శ్రీనివాస్, కోనేటి సురేష్ ,ముక్కాశివ, సతీష్ లు, ధనజీ, తాతినేని యర్రబోలు శ్రీను ,పాల్గొన్నారు.

సైకో సీఎం జగన్

## అరాచక పాలనపై ప్రజా తిరుగుబాటు మొదలైంది

- నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బడేటి చంటి



ఏలూరు (చైతన్యరథం) : సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అరాచక పాలన పై ప్రజా తిరుగుబాటు మొదలైందని, అయన అక్రమ అరెస్టును ఖండిస్తూ స్వచ్ఛందంగా ఎంతోమంది రోడ్డు ఎక్కడమే దీనికి నిదర్శనమని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బడేటి చంటి పేర్కొన్నారు. టిడిపి అధినేత చంద్రబాబుపై అక్రమ కేసు బనాయించి జైలు పాలు చేయడాన్ని నిరసిస్తూ టిడిపి అధ్వర్యంలో ఏలూరులో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాటికి 11వ రోజుకు చేరుకున్నాయి. స్థానిక చేపల తూము సెంటర్లో ఈ దీక్షా శిబిరాన్ని బడేటి చంటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కక్ష సాధింపు చర్యలు ప్రజాస్వామ్య మనుగడకే పెనుముప్పుగా మారే ప్రమాదం ఉందన్న విషయాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారని చెప్పారు. అక్రమాలపై పాలకులను నిలదీయాల్సిన సమయం ఆసన్నమైందని అన్ని వర్గాల ప్రజలు భావిస్తున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు ఎంతగా కృషి చేశారో అందరికీ తెలుసునని, ప్రభుత్వం కుట్రపూరితంగా చేసిన అరెస్టు ముమ్మాటికి అక్రమమేనని ప్రజలు ముక్తకంఠంతో పేర్కొంటున్నారని చెప్పారు. గతంలో తెలుగుదేశం పార్టీ భిక్షతో గెలిచిన నాయకులు నేడు వైసిపి పంచన చేరి రాష్ట్ర శాసనసభలో నిస్సిగ్గుగా మాట్లాడడాన్ని చూసి ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని బడేటి చంటి పేర్కొన్నారు. ముఖ్యంగా రోజా లాంటి వ్యక్తులు సభ్య సమాజం తలదించుకునే రీతిలో వ్యాఖ్యలు చేయటం క్షమించరాని నేరమని అన్నారు. టిడిపి అధినేతను అరెస్టు చేసి పార్టీ శ్రేణుల్లో, నాయకుల్లో మనోధైర్యం కోల్పోయేలా చేయాలనుకున్న సీఎం జగన్మోహన్ రెడ్డికి రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా చివరకు గెలిచేది న్యాయమేనన్న నిజం తెలుసుకోవాలన్నారు. వైసీపీ అరాచకాలను ప్రజలంతా కలిసికట్టుగా అరికట్టాల్సిన సమయం అసన్నమైందని, ఆ దిశగా ప్రజా చైతన్యం కోసం అన్ని వర్గాలను కలుసుకొని వాస్తవాలను వివరిస్తున్నట్లు బడేటి చంటి స్పష్టం చేశారు .

## చంద్రబాబు ఆరోగ్యం బాగుండాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు

- దుర్గమ్మకు 101 టెంకాయలు సమర్పించిన నాయకులు
- 10 రోజు కొనసాగిన రిలే నిరాహారదీక్షలు



ధర్మవరం (చైతన్యరథం): రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ధర్మవరం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పరిటాల శ్రీరామ్ సూచనల మేరకు రిలే నిరాహారదీక్షలు పదవరోజు వాల్మీకి (బోయ)సామాజిక వర్గం తరపున చంద్రబాబు నాయుడు ఆరోగ్యం బాగుండాలని కోరుకుంటూ,స్థానిక దుర్గమ్మ దేవాలయం నందు పూజలు జరిపించి 101 టెంకాయలు కొట్టారు, అనంతరం వాల్మీకి విగ్రహానికి పూల మాల వేచి,స్థానిక ఎమ్మార్వో కార్యాలయం పక్కన ఉన్నటువంటి దీక్షాస్థలికి వచ్చి అక్కడ రిలే నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది, ఈ కార్యక్రమంలో వాల్మీకి, నాయకులు, కుటుంబం సభ్యులు పాల్గొనడం జరిగింది.

# మంగళగిరిలో తొమ్మిది రోజులుగా కొనసాగుతున్న రిలే నిరహార దీక్షలు

- 9 రోజు నియోజకవర్గ వాణిజ్య, టీఎన్‌టీయూసీ అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో రిలే నిరహారదీక్షలు
- సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మినీ లారీ ట్రాన్స్పోర్ట్ అసోషియేషన్ సభ్యులు, పలువురు వర్తకులు




మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి నియోజక వర్గంలో టీడీపీ నాయకులు చేపట్టిన రిలే నిరహార దీక్షలు తొమ్మిదవ రోజుకు చేరుకున్నాయి. మంగళగిరి పట్టణంలోని వైష్ణవి కళ్యాణ మండపం పక్కన టీడీపీ నాయకులు చేపట్టిన సామూహిక రిలే నిరహారదీక్షలు కొనసాగుతున్నాయి. "బాబుతో -నేను" పేరుతో నియోజవర్గ వాణిజ్య, టీఎన్‌టీయూసీ అనుబంధ విభాగాల అధ్వర్యంలో శుక్రవారం దీక్షలు చేపట్టారు. నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావులు దీక్షలను ప్రారంభించారు. చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, మినీ లారీ ట్రాన్స్పోర్ట్ అసోషియేషన్ సభ్యులు, పలువురు వర్తకులు దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలియజేశారు. సాయంత్రం రాష్ట్ర మాజీ మహిళ కమిషన్ చైర్ పర్సన్ నన్నపనేని రాజకుమారి, రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యాలరావులు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.

రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యాలరావు మాట్లాడుతూ చంద్రబాబు చేసిన అభివృద్ధి ఏంటో దేశంలోని నలు మూలల నుండి ప్రజలు రోడ్డెక్కి చెబుతున్నారని అన్నారు. ప్రపంచ స్థాయిలో చంద్రబాబు కారణంగా ప్రయోజనం పొందిన విద్యార్థులు మద్దతుగా ర్యాలీలు చేపడుతున్నట్లు తెలిపారు. నాలుగు దశాబ్దాలుగా చంద్రబాబు మచ్చలేని చంద్రుడిలా బతికారని చెప్పారు. నాలుగున్నర ఏళ్ల పాలనంతా అవినీతి మయమైన జగన్ రెడ్డి చంద్రబాబుపై అవినీతి ముద్ర వేసేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. జగన్ రెడ్డి తలకిందులుగా తపస్సు చేసినా చంద్రబాబుకు రూపాయి కూడా అవినీతిని అపాదించలేరంటూ పేర్కొన్నారు. జగన్ రెడ్డి తన స్వభావంతో కోర్టులలో ఉన్న వ్యక్తులకు కూడా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.

రాష్ట్ర మాజీ మహిళ చైర్ పర్సన్ నన్నపనేని రాజకుమారి మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని వైసీపీ ప్రభుత్వం సజీవ సమాధి చేసిందని విమర్శించారు. జగన్ రెడ్డి 36 కేసుల్లో ప్రధాన ముద్దాయని, 16 నెలలు జైల్లో ఉండి బెయిల్‌పై తిరుగుతున్న వ్యక్తి అని అన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైల్లో వేశారని మండిపడ్డారు. రాజకీయ కక్షతో చంద్రబాబును అప్రతిష్ఠ పాలు చేయడానికి బూటకపు కేసు అయనపై రుద్దారన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలు వైసీపీని బంగాళాఖాతంలో కలిపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. నియోజకవర్గ వాణిజ్య, టీఎన్‌టీయూసీ అనుబంధ విభాగాల నాయకులు మాట్లాడుతూ కొండను తవ్వి ఎలుక తోకను కూడా పట్టుకోలేని చందంగా, నాలుగున్నరేళ్ళుగా చంద్రబాబును ఇరికించాలని నానా ప్రయత్నాలు చేసి చివరికి ఏమీ లేని కేసులో ఏదో జరిగిపోయిందంటూ నానా యాగీ చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబుకు జైల్లో కనీస సదుపాయాలు కూడా కల్పించకుండా చిత్రహింసలు పెట్టి జగన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బాలకృష్ణను విమర్శిస్తే సహించం..!

- అవినీతికి మారుపేరు వైసిపి..!!
- 2024లో వైకాపాకు గుణపాఠం తప్పదు..!!!
- టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహా యాదవ్..



తిరుపతి (చైతన్యరథం): ప్రజాసేవకు.., నీతి నిజాయితీకి మారుపేరు నందమూరి కుటుంబం..,అటువంటి కుటుంబం నుంచి వచ్చిన బాలకృష్ణ పై అవాకులు చావాకులు పేలితే సహించబోమని టీడీపీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహా యాదవ్ హెచ్చరించారు. అవినీతికి మారుపేరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని, 2024 లో ఆ పార్టీకి గుణపాఠం చెప్పడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు వ్యతిరేకంగా తిరుపతి జిల్లాలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం టీడీపీ నేత నరసింహ యాదవ్..,కేంద్ర మాజీ మంత్రి పనబాగలక్ష్మి ,మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు యశ్వంత్ రెడ్డి, చంగయ్య తదితరులతో కలిసి తిరుపతి, శ్రీ కాళహస్తి, సత్యవేడులలో కొనసాగుతున్న దీక్ష శిబిరాలకు చేరుకొని, తెలుగు తమ్ముళ్లకు సంఘీభావం తెలిపారు. వారిలో నూతన ఉత్సాహాన్ని నింపి, తమ అధినేత చంద్రబాబు విడుదల అయ్యేంతవరకు దీక్షలను కొనసాగించాలని, వైకాపా విమర్శలను తిప్పుకొట్టాలని ఆయన సూచించారు. ఇటీవల దేశంలోనే కాక, ప్రపంచ వ్యాప్తంగా టిడిపి అధినేత నారా చంద్రబాబుకు పెరుగుతున్న ఆదరణ చూసి వైసిపి ఓర్వలేకపోతుందన్నారు. అందుకే అడ్డ మార్గాలను ఎంచుకుంటూ టిడిపి పై బురద చల్లుతోందని నరసింహా యాదవ్ ఆరోపించారు.

చంద్రబాబును ఎందుకు అక్రమంగా అరెస్ట్ చేశారో ప్రపంచానికి చెప్ప లేక, దాటవేసే ధోరణితో వ్యవహరిస్తూ, కుంటి సాకులు చెబుతూ కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తారు. టిడిపి ఆవిర్భావం నుంచి కూడా ఇప్పటివరకు అవినీతికి దూరంగా ఉంటూ..,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని ఆయన గుర్తు చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని నరసింహా యాదవ్ హెచ్చరించారు.

# జగన్ సైకోయిజానికి చంద్రబాబు అరెస్టు నిదర్శనం

- నియంతపై పోరాటానికి "మేము సైతం" అంటూ భారీ కార్ల ర్యాలీ .. అడ్డుకున్న పోలీసులు
- ప్రజల నిరసనల వెల్లువలో వైసీపీ ప్రభుత్వం తుడిచిపెట్టుకుపోవడం ఖాయం..!
- చంద్రబాబు యువతలో స్కిల్స్ బయటకు తెస్తే జగన్ కిల్ చేస్తున్నాడు...
- మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి , టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ మూర్తి



కాకినాడ (చైతన్యరథం) : రాష్ట్రంలో ప్రజాస్వామ్య ప్రమాదం లో పడిందని, జగన్ కి ఉన్న అవినీతి మరకలను ఎదుటివారికి అంటించాలనే ప్రయత్నంలో భాగంగానే చంద్రబాబును అరెస్ట్ చేసినట్లు కనబడుతుందే తప్ప ఈ కేసులో ఎంత మాత్రం వాస్తవం లేదని, జగన్ సైకోయిజానికి చంద్రబాబు అరెస్ట్ నిదర్శనమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి, కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా "పిల్లి" అధ్వర్యంలో వినూత్నంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగా వలసపాకల గ్రామం లో నిరసన దీక్షా లో పాల్గొని అనంతరం దీక్ష శిబిరం నుండి వాకలపూడి లోని అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర, కార్ల ర్యాలీ చేపట్టి అంబేద్కర్ విగ్రహం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సుమారు 500మంది కార్యకర్తలు, భారీ స్థాయిలో కార్ల ర్యాలీ తో కాకినాడ రూరల్ నియోజక వర్గంలోని రూరల్ , కరప మండ లాలలో ప్రతీ గ్రామం మీదుగా కార్ల ర్యాలీ తలపెట్టగా పోలీసులు ఆప్రయత్నాన్ని అడ్డుకు న్నారు.ఈ సందర్భంగా "పిల్లి" దంపతులు మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధి రెండు కళ్ళుగా భావిస్తున్న చంద్రబాబుపై జగన్ కక్షసాధింపు చర్యలు చేపట్టడన్నారు.

# జగన్ కక్ష రాజకీయాలకు ఓటుతో బుద్ధి చెబుదాం

- యువత జీవితాలు మెరుగుపర్చిన బాబుపై దుర్మార్గంగా అక్రమ కేసు
- అక్రమ కేసును నిరసిస్తూ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

పామర్రు (చైతన్యరథం) : రాష్ట్రంలో 42 స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలున్నాయి. అందులో వందల కోట్ల విలువైన పరికరాలు న్నాయి. రెండున్నర లక్షల మంది విద్యార్థులు శిక్షణ పొందారు. దాదాపు లక్ష మందికి రూ.లక్షల వేతనాలతో ఉద్యోగాలొచ్చాయి. ఇన్ని నిజాలు, ఇంత మంది జీవితాలు కళ్ల ముందు కనిపిస్తున్నా ఇంకా చంద్రబాబు గారు అవినీతి చేశారని జగన్ రెడ్డి, ఆయన ముఠా సిగ్గులేకుండా ఆరోపణలు చేయడం సిగ్గుచేటని పామర్రు టీడీపీ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా ఆగ్రహం వ్యక్తం చేశారు. పమిడిముక్కల మండలం వీరంకిలాకు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చింతపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన అక్రమ అరెస్టును నిరసిస్తూ 'బాబుతో నేను' రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. జగన్ రెడ్డికి కక్ష సాధించడం తప్ప రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం చేతకాదు. చంద్రబాబు యువతకు శిక్షణ ఇచ్చి, ఉద్యోగాలిస్తే.. జగన్ రెడ్డి యువత జీవితాలను పణంగా పెట్టి చంద్రబాబుపై కక్ష సాధింపులకు దిగాడు. హెూదా హామీని తుంగలో తొక్కారు. ఏటా జాబ్ క్యాలెండర్ లేదు. ఉద్యోగాల భర్తీ లేదు.

ఒక్కటంటే ఒక్క పరిశ్రమ తెచ్చింది లేదు. ఒక్కరికి ఉద్యోగ ఉపాధి అవకాశం కల్పించిందిలేదు. దోచుకోవడం, దాచుకోవడంలో ఆరితేరి, క్విడ్ ప్రో కో అనే వినూత్న దోపిడీ విధానాన్ని ప్రజలకు తెలియజేసిన జగన్ రెడ్డి అందరూ తనలానే ఉంటారనుకోవడం సిగ్గుచేటు. చంద్రబాబుపై ఆరోపణలు చేసే ముందు జగన్ రెడ్డిపై ఉన్న రూ.43వేల కోట్ల అవినీతి కేసుల గురించి సమాధానం చెప్పగలడా? కనీసం కోర్టు విచారణలకు ఎందుకు హాజరవ్వడం లేదో సమాధానం చెప్పాలి.



# రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న నిమ్మక జయకృష్ణ



పాలకొండ (చైతన్యరథం): నియోజకవర్గ ఇంచార్జ్ నిమ్మక జయక్రిష్ణ, భామిని మండల నాయుకులు, భామిని మండల జనసేన నాయుకులు ఆధ్వర్యంలో చంద్రబాబుకు తోడుగా మేము సైతం కార్యక్రమంలో భాగంగా రిలే నిరాహార దీక్షలు పాల్గొన్నారు. ఇటీవల జరిగిన తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ 10వ రోజు భామిని మండల కేంద్రంలో "బాబుకి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం"అంటూ చేపడుతున్న రిలే నిరాహారదీక్షలో తెలుగుదేశం పార్టీ భామిని మండల నాయకులతో,కార్యకర్తలతో కలసి పాల్గొన్న పాలకొండ నియోజకవర్గ ఇంచార్జ్ నిమ్మక జయక్రిష్ణ. ఈ సందర్భంగా జయకృష్ణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్న జగన్ రెడ్డి అధికారాన్ని అడ్డం పెట్టుకొని పోలీసులను సొంతపార్టీ కార్యకర్తల్లా వాడుకుంటూ ప్రతిపక్షనాయకులపై అక్రమ కేసులు నమోదు చేస్తూ వికృతనానందం పొందుతున్నజగన్మోహన్ రెడ్డి శాడిజాన్ని ప్రపంచమంతా గమనిస్తోందని పాలకొండ నియోజకవర్గ ఇంచార్జ్ నిమ్మక జయక్రిష్ణ తెలిపారు.

చైతన్యరథం

# సడలని పట్టు... బాబుతో నేను



అధినేత చంద్రబాబు అక్రమ కేసుల నుంచి బయట పడాలని మైనార్టీ సోదరులతో కలిసి ప్రార్థనలు చేస్తున్న కొల్లురవీంద్ర



నెల్లూరులోని 47వ డివిజన్ లో కరపత్రాలు పంపిణీ చేస్తున్న జీసీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు



సత్తెనపల్లిలో శ్రేణులతో కలిసి ఆందోళన చేపట్టిన మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ



కాకినాడ రూరల్ వరసపాకల మెయిన్ రోడ్డు వద్ద ఆందోళన వ్యక్తం చేస్తున్న శ్రేణులు



మైదుకూరులో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపట్టిన పుట్టా సుధాకర్ రెడ్డి



బొబ్బిలి టు సింహాచలం పాదయాత్ర చేపట్టిన బేబినాయనను అరెస్టు చేయడంతో స్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న దృశ్యం



అవనిగడ్డలో అధినేత అరెస్టుపై ఆందోళన వ్యక్తం చేస్తూ రిలే నిరాహార దీక్ష చేపట్టిన టీడీపీ శ్రేణులు



చీపురుపల్లిలో కిమిడి నాగార్జునను అరెస్టు చేస్తున్న పోలీసులు



బద్వేలులో రిలే నిరాహార దీక్ష చేపట్టిన శ్రేణులు



నిడదవోలులో బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో నిరసన




పులివెందుల నియోజకవర్గంలోని లింగాల గ్రామంలో రిలే నిరాహార దీక్ష చేపట్టిన బీటెక్ రవి తదితరులు



కోడూరులో రిలే నిరాహార దీక్ష చేపట్టిన టీడీపీ కార్యకర్తలు



బాబు బయటకు రావాలని కోరుతూ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు



ఉదయగిరిలో అఖిలపక్ష నేతలతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపట్టిన బొల్లినేని వెంకట రామారావు




జమ్మలమడుగులో ఆందోళన వ్యక్తం చేస్తున్న శ్రేణులు

# సడలని పట్టు... బాబుతో నేను


హిందూపురంలో అధినేత అరెస్టుకు నిరసనగా రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలు, నాయకులు



అనపర్తిలో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న నల్లమిల్లి రామకృష్ణారెడ్డి


గుడివాడలో కార్యకర్తలతో కలిసి పోస్టు కార్డుల ఉద్యమం చేపడుతున్న రావి వెంకటేశ్వరరావు


శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరులో నిరసన తెలుపుతున్న టీడీపీ శ్రేణులు


బనగానేపల్లిలో సంతకాల సేకరణ చేస్తున్న టీడీపీ శ్రేణులు


కమలాపురంలో ఆందోళన వ్యక్తం చేస్తున్న నేతలు, కార్యకర్తలు


పెందుర్తిలో ఆందోళన వ్యక్తం చేస్తున్న వారికి సంఘీభావం తెలుపుతున్న బండారు సత్యనారాయణమూర్తి


తిరువూరులో రిలే నిరాహార దీక్ష చేపట్టిన శ్రేణులు


రాయచోటిలో రమేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పోస్టు కార్డుల ఉద్యమం


కొవ్వూరులో ద్విసభ్య కమిటీ సభ్యుల రిలే నిరాహార దీక్ష


అమరావతి రాజధాని ప్రాంతంలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న తెనాలి శ్రావణ్ కుమార్


పొన్నూరులో ధూళిపాళ్ళ నరేంద్ర చేపట్టిన రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలుపుతున్న నక్కా ఆనందబాబు


బాబుతో మేము సైతం అంటూ గుంటూరులో ఆందోళన చేపడుతున్న శ్రేణులు


నందిగామలో ఆందోళన వ్యక్తం చేస్తున్న శ్రేణులకు సంఘీభావం తెలుపుతున్న తంగిరాల సౌమ్య


ఆలూరులో నిరసన తెలుపుతున్న టీడీపీ కార్యకర్తలు

# సడలని పట్టు... బాబుతో నేను



ధర్మవరం నియోజకవర్గంలోని కనగానపల్లి మండలం వేపకుంట పంచాయతిలో కొబ్బరికాయలు కొడుతున్న శ్రేణులు



నంద్యాలలో నిరాహార దీక్ష చేపట్టిన భూమా అఖిలప్రియకు సంఘీభావం తెలుపుతున్న కోట్ల దంపతులు



మంత్రాలయంలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న శ్రేణులు



చోడవరంలో పోస్టు కార్డుల ఉద్యమం చేపడుతున్న టీడీపీ శ్రేణులు



జగ్గయ్యపేటలో రిలే నిరాహార దీక్ష చేపట్టిన శ్రేణులు



పాణ్యంలో ఆందోళన చేపట్టిన శ్రేణులకు మద్దతు పలుకుతున్న గౌరుచరితా రెడ్డి



పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరులో రిలే నిరాహార దీక్ష చేపట్టిన కార్యకర్తలు




విశాఖ బీచ్‌లో వినూత్న రీతిలో నిరసన



గోపాలపురంలో రిలే నిరాహార దీక్ష చేపట్టిన శ్రేణులు



ధర్మవరంలో ఆందోళన చేపడుతున్న శ్రేణులు



మదనపల్లిలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలు



అమలాపురంలో బండారు సత్యనందరావు



మడకశిరిలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న శ్రేణులు



డోన్‌లో మన్నె సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిరసన



నెల్లూరులో నిరసన వ్యక్తం చేస్తున్న నారాయణ, సోమిశెట్టి

# సడలని పట్టు... బాబుతో నేను





చంద్రగిరిలో ఆందోళన వ్యక్తం చేస్తున్న శ్రేణులకు పులివర్తి నాని



చంద్రబాబు విడుదల కావాలంటూ పలమనేరులో నిరసన ర్యాలీ చేపడుతున్న శ్రేణులు



జీడీ నెల్లూరులో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న శ్రేణులు



కుప్పంలో పదోవ రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టిన కార్యకర్తలు



చిత్తూరు పార్లమెంట్ పరిధిలో శ్రేణుల నిరసన



నగిరిలో సైకో పోవాలి... సైకిల్ రావాలని రిలే నిరాహార దీక్ష



పూతలపట్టులో టీడీపీ శ్రేణుల ఆందోళన



ఏలూరులో ఒంటికాలుపై నిరసన తెలుపుతున్న చిత్రం



మార్కాపురంలో రిలే నిరాహార దీక్ష చేపట్టిన కందుల నారాయణ రెడ్డి



కనిగిరిలో ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిరసన



జగ్గంపేటలో జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



గద్దె అనురాధ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో శ్రేణుల నిరసన ర్యాలీ



ఎమ్.ఎస్ బేగ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేపడుతున్న చిత్రం



తునిలో ఆందోళన వ్యక్తం చేస్తున్న యనమల దివ్య తదితరులు

చైతన్యరథం

# సడలని పట్టు... బాబుతో నేను


పెద్దాపురం రూరల్ ప్రాంతంలో నిరసన తెలుపుతున్న శ్రేణులు


గుంటూరులో రిలే నిరాహార దీక్ష లో కూర్చున్న మొహ్మద్ నసీర్ అహ్మద్ తదితరులు



మైలవరం కొండపల్లిలో శ్రేణుల రిలే నిరాహార దీక్ష


నరసరావుపేటలో రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న జీవీ ఆంజనేయులు, చదలవాడ అరవిందబాబు


నంద్యాలలో భూమా బ్రహ్మానందారెడ్డి, ఫరూక్ రిలే నిరసన


అనపర్తి నియోజకవర్గం పులగుర్తలో శ్రేణులకు నిమ్మరసం అందజేస్తున్న నల్లమిల్లి మనోజ్


పుట్టపర్తిలో శ్రేణులకు సంఘీభావం తెలియజేసి సిల్క్ స్కీమ్ గురించి వాస్తవాలు తెలుపుతున్న పల్లె రఘునాథ్ రెడ్డి


పెనుకొండలో బీకే పార్థసారథి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష


ఒంగోలులో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపట్టిన దామచర్ల జనార్ధన్


సంతనూతలపాడులో శ్రేణులచే దీక్ష విరమింప చేస్తున్న నూకసాని బాలాజీ


యర్రగొండపాలెంలో ఆందోళన వ్యక్తం చేస్తున్న ఎరిక్షన్ బాబు


దర్శిలో ఆందోళన వ్యక్తం చేస్తున్న శ్రేణులు


గోపాలపురంలో మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో భారీ కాగడాల నిరసన ర్యాలీ


చంద్రబాబు క్షేమం కోరుతూ శ్రీకాళహస్తిలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న టీడీపీ కార్యకర్తలు


వెంకటగిరిలో శ్రేణుల రిలే నిరాహార దీక్ష

# అరుణాచల్ అథ్లెట్లకు వీసాలు నిరాకరించిన చైనా

**- డ్రాగన్ కు షాకిచ్చిన భారత్**




**ఢిల్లీ :** అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన అథ్లెట్లకు వీసాలు మరియు అక్రిడిటేషన్‌ను చైనా నిరాకరించింది. చైనా "ఉద్దేశపూర్వకంగా ఎంపిక చేసిన క్రీడాకారులను అడ్డుకోవడం'పై భారతదేశం శుక్రవారం అధికారిక నిరసనను దాఖలు చేసింది. కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ కూడా తన చైనా పర్యటనను రద్దు చేసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. "చైనాలోని హాంగ్‌జౌలో జరిగిన 19వ ఆసియా క్రీడల్లో అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన కొంతమంది భారతీయ క్రీడాకారుల పట్ల చైనా అధికారులు వివక్ష చూపారని భారత ప్రభుత్వం తెలుసుకున్నది".

అరుణాచల్ ప్రదేశ్ భారత దేశంలో అంతర్భాగం అని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి అరిందమ్ చెప్పారు. ఈ చర్యలు "ఆసియా క్రీడల స్ఫూర్తిని, వాటి ప్రవర్తనను నియంత్రించే నియమాలను ఉల్లంఘిస్తున్నాయని" ఆయన అన్నారు. భారతదేశం "(తన) ప్రయోజనాలను కాపాడుకోవడానికి తగిన చర్యలు తీసుకునే హక్కును కలిగి ఉంది" అని అన్నారు. దక్షిణ టిబెట్‌గా పిలిచే అరుణాచల్ ప్రదేశ్‌ను చైనా తన భూభాగంగా పేర్కొంది. గత నెలలో, అంతర్జాతీయ విమర్శలను ఆకర్షించే చర్యలో, చైనా ప్రభుత్వం ఈశాన్య రాష్ట్రాన్ని మరియు తూర్పు లడఖ్‌లోని అక్సాయ్ చిన్ ప్రాంతాన్ని దాని సరిహద్దుల్లో చేర్చే కొత్త "ప్రామాణిక" మ్యాప్‌ను విడుదల చేసింది. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ "మ్యాప్" ను తోసిపుచ్చారు, బీజింగ్‌కు అటువంటి మ్యాప్‌లను విడుదల చేసే "అలవాటు" ఉందని జాతీయ మీడియాకు ఇచ్చిన ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో చెప్పారు. " ఇది మారదు. మన భూభాగం ఏది అనే విషయంలో ప్రభుత్వం చాలా స్పష్టంగా ఉంది," అని ఆయన అన్నారు.

## ముంబైలోని హీరా పన్నా మాల్‌లో భారీ అగ్నిప్రమాదం



**ముంబై:** మహారాష్ట్ర రాజధాని ముంబైలోని హీరా పన్నా మాల్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. అంధేరీ ప్రాంతంలో ఉన్న ప్రముఖ షాపింగ్ మాల్‌లో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు భారీగా మంటలు ఎగసిపడ్డాయి. ఈ నేపథ్యంలో దట్టమైన పొగలు పరిసర ప్రాంతాలకు వ్యాపించాయి. సమాచారం అందుకున్న వెంటనే 25 అగ్నిమాపక వాహనాలు సంఘటనా స్థలానికి చేరుకు న్నాయి. మంటలను ఆర్పేందుకు ఫైర్ సిబ్బంది ప్రయత్నించారు. ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపింది. కాగా, అగ్ని ప్రమాదం సమయంలో ఆ షాపింగ్ మాల్‌లో పలువురు చిక్కుకున్నారు. అయితే అందరినీ రక్షించి సురక్షిత ప్రాంతానికి చేర్చినట్లు బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తెలిపారు. భారీ అగ్ని ప్రమాదం వల్ల ఇప్పటి వరకు ఎవరికీ ఏమీ కాలేదని చెప్పారు. బీఎంసీతోపాటు ఫైర్ అధికారులు అక్కడకు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.

# జీ-20 విజయోత్సవ విందుకు మోదీ అతిథ్యం



**న్యూఢిల్లీ:** జీ-20 సదస్సు హస్తినలో విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన 2,500 మంది అధికారులు, సిబ్బందికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం డిన్నర్ ఏర్పాటు చేశారు. భారత ప్రభుత్వానికి చెందిన 22 శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది ఈ విందులో పాల్గొనున్నారు. వీరిలో విదేశాంగ మంత్రిత్వ శాఖకు చెందిన 700 మంది సిబ్బంది, 300 మంది ఢిల్లీ పోలీసులు, ఎస్పీజీపీ, రాజ్‌ఘాట్, సీఐఎస్ఎఫ్, బిఏఎఫ్, ఇతర శాఖల సిబ్బంది ఉన్నారు. ఈ సందర్భంగా గ్రూప్ ఫోటో సెషన్ కూడా ఏర్పాటు చేశారు. ఢిల్లీ పోలీసు విభాగానికి చెందిన స్పెషల్ సీపీలు, ఇతర సీనియర్ అధికారులు ఇందులో పాల్గొంటారని ఢిల్లీ పోలీసు అధికారి ఒకరు తెలిపారు.

ఢిల్లీ ప్రగతి మైదాన్‌లోని భారత్ మండపంలో సెప్టెంబర్ 9, 10 తేదీల్లో అత్యంత వైభవంగా జరిగిన జీ-20 సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇచ్చింది. ప్రపంచవ్యాప్తంగా 40కి పైగా దేశాల ప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు. "వన్ ఎర్త్ వన్ ఫ్యామిలీ వన్ ఫ్యూచర్" అనే థీమ్‌తో ఈ సదస్సును నిర్వహించారు. సదస్సులో జీ-20 గ్రూప్‌లో ఆఫ్రికన్ యూనియన్‌కు శాశ్వత సభ్యత్వం కల్పిస్తూ చారిత్రక నిర్ణయం తీసుకున్నారు.

## సనాతన ధర్మం వివాదంపై కమల్ రియాక్షన్



**చెన్నై:** తమిళనాడు మంత్రి స్టాలిన్ కుమారుడు, మంత్రి ఉదయనిధి స్టాలిన్ ఇటీవల సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలపై సీనియర్ నటుడు, మక్కల్ నీదీ మయ్యం పార్టీ అధ్యక్షుడు కమల్ హాసన్ స్పందించారు. సనాతన ధర్మంపై గతంలోనూ చాలా మంది మాట్లాడారని, ఆ అంశంపై మాట్లాడినందుకు చిన్నపిల్లవాడైన ఉదయనిధి వెంట పడుతున్నారని అన్నారు.

శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సనాతన్ అనేది పెరియార్ నుంచి వచ్చిందని.. పెరియార్ వల్లే అందరికీ సనాతన అనే పదం తెలిసిపోయిందని అన్నారు. ఆయన్ని తమ పార్టీ వాడని ఏ పార్టీ కూడ చెప్పుకోదని, తమిళనాడుకు ఆయన సొంతమని పేర్కొన్నారు. సనాతన ధర్మంపై ఉదయనిధి చేసిన వ్యాఖ్యలపై గతంలోనూ కమల్ స్పందించారు. సనాతన ధర్మాన్ని డెంగ్యూ, మలేరియాతో పోల్చడం, దానిని నిర్మూలించాలని పిలుపునివ్వడం ఉదయనిధి వ్యక్తిగత అభిప్రాయమని ఆయన కామెంట్స్ చేశారు.

# జమ్మూ కశ్మీర్ లేకుండా భారత్ మ్యాప్... క్షమాపణలు చెప్పిన మోటో జీపీ

- భారత్ లో మోటో గ్రాండ్ ప్రిక్స్ ఈవెంట్
- సెప్టెంబరు 21 నుంచి 24 వరకు రేసింగ్
- భారత్ లో తొలిసారిగా మోటో జీపీ బైక్ రేసింగ్




**ఢిల్లీ :** భారత్ లో తొలిసారి అంతర్జాతీయ బైక్ రేసింగ్ (మోటో జీపీ) జరుగుతున్న నేపథ్యంలో తీవ్ర వివాదం చోటుచేసుకుంది. మోటో జీపీ లైవ్ స్ట్రీమింగ్ సందర్భంగా నిర్వాహకులు భారతదేశ మ్యాప్ ను ప్రదర్శించారు. అందులో జమ్మూ కశ్మీర్, లడఖ్ లేకపోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ చర్య భారత వర్గాలను ఆగ్రహానికి గురిచేసింది.
సోషల్ మీడియాలో యూజర్లు మోటో జీపీ పేర్కొన్న మ్యాప్ ను తప్పుబట్టారు. సర్వత్రా దీనిపై విమర్శలు వస్తుండడంతో మోటో జీపీ యాజమాన్యం వెంటనే స్పందించింది. భారత్ లోని అభిమానులకు క్షమాపణలు చెబుతున్నామని ఓ ప్రకటన విడుదల చేసింది. తమ పోటీలకు అతిథ్యమిస్తున్న దేశాన్ని కించపర్చాలన్న ఉద్దేశం తమకు ఎంత మాత్రం లేదని స్పష్టం చేసింది. ఆతిథ్య దేశానికి మద్దతు, అభినందనలు లభించాలనే తాము కోరుకుంటామని మోటో జీపీ పేర్కొంది.

కాగా, మోటో గ్రాండ్ ప్రిక్స్ బైక్ రేసింగ్ ఈవెంట్ లో భాగంగా సెప్టెంబరు 21న రేసింగ్ పోడ్ కాస్ట్ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. సెప్టెంబరు 22, 23 తేదీల్లో ప్రాక్టీస్ రేసులు, సెప్టెంబరు 24న మెయిన్ రేసు జరగనున్నాయి. అగ్రశ్రేణి రేసర్లు, టీమ్ లు పాల్గొంటున్న ఈ పోటీలకు గ్రేటర్ నోయిడాలోని బుద్ధ ఇంటర్నేషనల్ రేసింగ్ సర్క్యూట్ వేదికగా నిలుస్తోంది.

## అల్యూమినియం ఫ్యాక్టరీలో భారీ పేలుడు..

- ఇద్దరు కార్మికుల దుర్మరణం



**రాంచీ :** జార్ఖండ్ రాజధాని రాంచీకి 120 కి.మీ.ల దూరంలో ఉన్న ఓ అల్యూమినియం ఫ్యాక్టరీలో జరిగిన పేలుడు ఘటనలో ఇద్దరు కార్మికులు దుర్మరణం చెందారు. ఎస్పీ మనోజ్ రతన్ చోటే తెలిపిన వివరాల ప్రకారం.. హజారీబాగ్ జిల్లాలోని దుమోదిహ్ వద్ద అల్యూమినియం ఫ్యాక్టరీలో మంటలు చెలరేగాయి. ఇవి అంతకంతకు పెరిగి అకస్మాత్తుగా భారీ పేలుడు సంభవించింది. ఆ సమయంలో విధుల్లో ఉన్న ఇద్దరు కార్మికులు అక్కడిక్కడే మృతి చెందారు. మృతులను బీహార్‌లోని గయా జిల్లాకు చెందిన దిహారి నివాసి రంజీత్ ఠాకూర్ (26), సుఖ్‌దేవ్ సాహు (48)గా గుర్తించారు. కార్మికులు స్క్రాప్‌ను కరిగిస్తుండగా, బాయిలర్‌కు సమీపంలో మంటలు చెలరేగి మధ్యాహ్నం 1 గంటలకు ప్రమాదం జరిగిందని పలువురు చెప్పారు. "పేలుడు ప్రభావం చాలా ఎక్కువగా ఉంది, ఫ్యాక్టరీ ఇనుప షీట్ పైకప్పు ఎగిరిపోయింది. బాయిలర్‌కు దగ్గరగా ఉన్న గోడ 10 చదరపు అడుగుల మేర ధ్వంసం అయింది. సమీపంలో పనిచేస్తున్న ఇద్దరు మహిళా కూలీలు ఆ తాకిడికి స్పృహ కోల్పోయారు" అని వివరించారు.

# డానిష్ అలీని కలిసిన రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ:** బహుజన్ సమాజ్ పార్టీ ఎంపీ డానిష్ అలీపై బీజేపీ ఎంపీ రమేష్ బిధూడీ లోక్‌సభలో చేసిన అభ్యంతరకర వ్యాఖ్యల దుమారం తగ్గుముఖం పట్టలేదు. ఈ నేపథ్యంలో డానిష్ అలీని ఆయన నివాసంలో కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ శుక్రవారం కలుసుకున్నారు. రమేష్ బిధూడీపై చర్యలు తీసుకోవాలని కోరుతూ లోక్‌సభ స్పీకర్‌కు డానిష్ అలీ లేఖ రాసిన కొద్దిగంటలకే ఆయనను రాహుల్ కలుసుకోడవం ప్రాధాన్యత సంతరించుకుంది.

**లోక్‌సభకు రాజీనామా చేస్తా...**

బీజేపీ ఎంపీ బిధూడీపై చర్యలు తీసుకోని పక్షంలో లోక్‌సభ సభ్యత్వం నుంచి వైదొలిగే విషయాన్ని పరిశీలిస్తానని శుక్రవారం ఉదయం డానిష్ అలీ స్పీకర్‌కు రాసిన లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. 'ముల్లా టెర్రరిస్ట్' అంటూ బిధూడీ లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలు తీవ్ర కలకలం రేపగా, ఈ వ్యాఖ్యలు లోక్‌సభ రికార్డుల్లో నమోదయ్యాయని, స్పీకర్‌గా మీ నేతృత్వంలో కొత్త పార్లమెంటు భవనంలో ఈ ఘటన చోటుచేసుకోవడం దురదృష్టకరమని ఓంబిర్లాకు రాసిన లేఖలో అలీ పేర్కొన్నారు. ప్రజలు ఎన్నుకున్న ఎంపీగా, ఒక మైనారిటీ సభ్యుడిగా ఈ పరిణామం తనకెంతో ఆవేదన కలిగించిందని, సభా నిబంధనల ప్రకారం 227వ నిబంధన కింద ఈ అంశంపై విచారణ జరిపించి నివేదికకు ఆదేశించాలని, బీజేపీ ఎంపీపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని స్పీకర్‌ను ఆయన కోరారు. తగిన చర్యలు తీసుకున్నప్పుడే ఈ తరహా వాతావరణంలో దేశంగా బలపడకుండా చూసినట్టవుతుందన్నారు. కాగా, బిధూడీ వ్యాఖ్యలను ఓం బిర్లా తీవ్రంగా పరిగణించడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి ప్రవర్తన పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. పార్లమెంటరీ రికార్డుల నుంచి ఆ వ్యాఖ్యలను తొలగించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సైతం బిధూడీ వ్యాఖ్యలపై విచారం వ్యక్తం చేశారు. పరిస్థితి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని బిధూడీకి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా షోకాజ్ నోటీసు పంపారు.

# యుక్రెయిన్‌కు అమెరికా మద్దతు..

## సైనిక సహాయానికి జో బిడెన్ భరోసా

యుక్రెయిన్ దేశానికి మరింత సైనిక సహాయానికి అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ భరోసా ఇచ్చారు. రష్యా, ఉక్రెయిన్ మధ్య 19 నెలలుగా సాగుతున్న యుద్ధం ఆగే సూచనలు కనిపించడం లేదు. దీంతో ఉక్రెయిన్‌కు అమెరికా నుంచి మరోసారి సైనిక సాయం అందింది. కొత్త భద్రతా సహాయంలో భాగంగా ఉక్రెయిన్‌కు128 మిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలు, సామగ్రిని అమెరికా అందిస్తుంది. ఈ విషయాన్ని అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ గురువారం వెల్లడించారు. రష్యాతో సాగుతున్న యుద్ధంలో యుక్రెయిన్ దేశానికి అమెరికా మద్దతు ఇస్తోంది. ఆయుధాలు, వైమానికి రక్షణ కోసం మిలియన్ డాలర్ల సైనిక ప్యాకేజీ ఇచ్చినందుకు జెలెన్స్కీ బిడెన్ కు కృతజ్ఞతలు తెలిపారు. రష్యన్ దిగ్బంధనం అనంతరం పొరుగున ఉన్న పోలాండ్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో యుక్రెయిన్ నుంచి ధాన్యం ఎగుమతిని విస్తరించడానికి బిడెన్ అంగీకరించారని జెలెన్స్కీ చెప్పారు. యూఎస్ ప్రెసిడెంట్ జో బిడెన్ వైట్ హౌస్ ఓవల్ కార్యాలయంలో ఉక్రేనియన్ అధ్యక్షుడు వోలోడ్మిర్ జెలెన్స్కీతో సమావేశమయ్యారు. వాషింగ్టన్ యుక్రెయిన్‌కు రెండవ రేథియాన్



నిర్మించిన హాక్ ఎయిర్ డిఫెన్స్ బ్యాటరీ, సంబంధిత పరికరాలను కూడా పంపుతుందని బిడెన్ చెప్పారు. జెలెన్స్కీ యూఎస్ రక్షణ కార్యదర్శి లాయిడ్ ఆస్టిన్, ఇతర సీనియర్ పెంటగాన్ నాయకులతో చర్చలు జరిపారు. అదే సమయంలో అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ విడుదల చేసిన ప్రకటనలో రక్షణ శాఖ ఇప్పటికే నిర్దేశించిన మాఫీ కింద $197 మిలియన్ల విలువైన అయుధాలు, సామగ్రిని కూడా అందిస్తుంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొడిమిర్ జెలెన్‌స్కీ అమెరికా పర్యటన తర్వాత భద్రతా సహాయానికి సంబంధించి బ్లింకెన్ ఈ ప్రకటన వెలువడిన సంగతి తెలిసిందే. అంతకుముందు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌ను వైట్‌హౌస్‌లో వొలొదిమిర్ జెలెన్‌స్కీ కలిశారు. అమెరికా సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఆంటోనీ బ్లింకెన్ ప్రకారం.. ఉక్రెయిన్‌కు అందించిన సహాయంలో రష్యా వైమానిక దాడులకు వ్యతిరేకంగా ఉక్రెయిన్ వైమానిక రక్షణను బలోపేతం చేయడంలో సహాయపడే అనేక ఆయుధాలు, పరికరాలు ఉన్నాయి. భద్రతా సహాయంలో ఆర్టిలరీ మందుగుండు సామాగ్రి, యాంటీ ఆర్మర్ సామర్థ్యాలు కలిగిన అనేక ఇతర ఆయుధాలు ఉంటాయి.అలాగే ఉక్రెయిన్‌కు అమెరికా అందించిన అయుధాలలో అదనపు వాయు రక్షణ అయుధాలు ఉన్నాయి. ఇవి రాబోయే శీతాకాలంలో రష్యా వైమానిక దాడులకు వ్యతిరేకంగా ఉక్రెయిన్ వైమానిక రక్షణను బలోపేతం చేయడానికి సహాయపడతాయి.

## ట్యాబ్లెట్స్ బదులు ఎయిర్ పాడ్స్ మింగిన మహిళ



ఓ మహిళకు వింత పరిస్థితి ఎదురైంది. విటమిన్ ట్యాబ్లెట్‌లాగా ఎయిర్‌పాడ్‌లను మింగిన మహిళ. ఈ ఘటన అమెరికాలో చోటుచేసుకుంది. మో కెన్నెడీ అనే మహిళ రోజూ విటమిన్ మాత్రలు వేసుకుంటుంది. అయితే తాజాగా అమె మాత్ర వేసుకుంటున్న సమయంలో ఏదో లోపం వచ్చింది. అందుకే విటమిన్ ట్యాబ్లెట్ లాగా ఎయిర్ పాడ్స్ మింగేసింది. అయితే అప్పుడు కూడా ఆమెకు అనుమానం రాలేదు. అప్పుడు నిద్ర మధ్యలో హఠాత్తుగా ఆమె గుర్తుకు వచ్చింది. టాబ్లెట్‌కు బదులుగా ఎయిర్‌పాడ్‌లను మింగినట్లు గుర్తించిన అమె భయాందోళనకు గురైంది. బలవంతంగా బయటకు తీసేందుకు ప్రయత్నించాడు. కానీ అది బయటకు రాలేదు. దీంతో ఆమె ఆసుపత్రిలో చేరింది. వైద్యులు ఆమెకు స్కానింగ్ చేయగా, ఆమె కడుపులో ఎయిర్ పాడ్స్ ఉన్నట్లు గుర్తించారు. వెంటనే ఆమెకు ఆపరేషన్ చేయాలని నిర్ణయిం చారు. ఎట్టకేలకు తొమ్మిది గంటల పాటు ఎయిర్ పాడ్ కెన్నెడీ కడుపులో నుంచి బయటపడింది. ఇటువంటి ఘటనల వల్ల ఒక్కోసారి ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.



అగ్నిపర్వతం విషపూరిత వాయువులను వెదజల్లడంతో

## ఫిలిప్పీన్స్ పాఠశాలలు మూసేశారు

ఫిలిప్పీన్స్ దేశంలో ఓ అగ్నిపర్వతం ప్రజలను భయపెడుతోంది. అది రగులుతూ.. విష వాయువులు వెదజల్లుతోంది. దీంతో ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని జీవిస్తున్నారు. ఆ దేశ రాజధాని మనీలాకు సమీపంలో ఉన్న తాల్ అనే అగ్నిపర్వతం ఉంది. ఇటీవలి కాలంలో లావా ఉప్పొంగుతోంది. దీనికి తోడు సల్ఫర్ డై ఆక్సైడ్ వాయువు వెదజల్లుతూ జనావాసాలను పొగతో కమ్మేస్తోంది. ఈ పొగతో 5 నగరాలు, చాలా పట్టణాల్లో బడులను మూసేశారు. అందరూ ఇళ్లలోనే ఉండాలని అధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నారు. మనీలా సమీపంలోని బటాంగాస్ ప్రావిన్స్‌లోని ఒక సుందరమైన సరస్సులో తాల్ అగ్ని పర్వతం 311 మీటర్ల పొడవుతో ఉంది. 2020 జనవరిలో, ఇది 15 కిమీ ఎత్తు వరకు బూడిద, ఆవిరి వెదజల్లింది. ఆ టైంలో లక్ష మందికి పైగా నిరాశ్రయులయ్యారు. మనీలా వరకు బూడిద పడటంతో పదుల సంఖ్యలో విమానాలు రద్దు అయ్యాయి. ఈ బూడిదతో శ్వాసకోశ వ్యాధులు పెరిగాయని అధికారులు చెప్పారు. అగ్నిపర్వతం ద్వారా వెలువడే వాయువుతో కళ్ళు, గొంతు, శ్వాసనాళ సమస్యలు వస్తాయి. అయితే ఫిలిప్పీన్స్ భూకంపాలు రావడం, అగ్నిపర్వతాలు బద్దలవడం సాధారణమే అంటున్నారు నిపుణులు.

## కెనడా దౌత్యవేత్తలకు భారత్ కీలక ప్రకటన..



భారత్, కెనడాల మధ్య దౌత్యపరమైన వివాదం ఇప్పుడు తీవ్రరూపం దాల్చింది. ఖలీస్థానీ ఉగ్రవాది హతమార్చడంపై ఇరు దేశాల మధ్య ఈ వాగ్వాదం చెలరేగింది. ఈ కారణంగా భారతదేశంలోని దౌత్య కార్యలయాల్లో కెనడా ఉద్యోగస్తులను తగ్గించుకోవాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. కెనడా పౌరులకు వీసా సేవలను నిలిపేస్తున్న కొన్ని గంటల్లోనే కేంద్ర ప్రభుత్వం ఈ ప్రకటన చేయడం గమనార్హం. ఈ ప్రకటన వల్ల ఇరు దేశాల మధ్య రాకపోకలపై ప్రభావితం అయ్యే అవకాశం ఉంది. భారత్‌లో కెనడా దౌత్యపరమైన జోక్యం ఎక్కువగా ఉందని.. దాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి అరిందమ్ బాగ్చి అన్నారు. దౌత్యపరమైన విషయాల్లో సమానత్వాన్ని పాటించాలని కెనడా ప్రభుత్వానికి తెలియజేశాం. దౌత్య కార్యాలయాల్లో కెనడా అధికారులతో పోలిస్తే మా అధికారులు తక్కువ మంది ఉన్నారు. భద్రత పరమైన హెచ్చరికలు వస్తున్న క్రమంలో అధికారులను తగిన భద్రత కల్పించడం సహా వారి సంఖ్య తగ్గించమని సూచించాం. మా అంతర్గత విషయాల్లో కెనడా దౌత్యపరమైన జోక్యం మరో అంశం అని అరిందమ్ బాగ్చి స్పష్టం చేశారు. కెనడాలో వీసా దరఖాస్తులను సస్పెండ్ చేయడంతో విదేశాంగ అధికారులకు భద్రతా బెదిరింపులకు లోనయ్యారు. ఇదే విషయాన్ని భారత విదేశాంగ ప్రతినిధి అరిందమ్ బాగ్చి వెల్లడించారు. ఇలాంటి పరిస్థితుల్లో సిబ్బంది వీసా విధులను నిర్వహించలేక పోతున్నారని ఆయన అన్నారు. ప్రస్తుతం, కెనడాలో సెక్యూరిటీ పరిస్థితులతో పాటు కెనడియన్ ప్రభుత్వం తగిన చర్యలను తీసుకోని కారణంగా మేము వీసా సేవలను తాత్కాలికంగా నిలిపేస్తున్నాం అని అరిందమ్ బాగ్చి స్పష్టం చేశారు.

## చైనాను అడ్డుకోవాలంటే భారత్‌తో బంధం బలపరుచుకోవాల్సిందే: వివేక్ రామస్వామి



అమెరికా అధ్యక్ష ఎన్నికల అభ్యర్థిత్వ రేసులో ఉన్న భారత సంతతి వ్యాపారవేత్త వివేక్ రామస్వామి భారత్‌తో సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ వంటి దేశాలతో సంబంధాలను పెంచుకునేందుకు ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. చైనా నుంచి అమెరికా వాణిజ్య స్వాతంత్య్రం పొందాలంటే భారత్, ఇజ్రాయెల్, బ్రెజిల్, చిలీ వంటి దేశాలతో సంబంధాలను బలోపేతం చేసుకోవాలని వివేక్ రామస్వామి చెప్పినట్లు న్యూయార్క్ పోస్ట్ ఓ కథనంలో పేర్కొంది. చైనా ఆధిపత్యాన్ని అడ్డుకునేందుకు ఆయన నాలుగు అంశాలతో ప్రణాళికను రూపొందించినట్లు వెల్లడించింది. అమెరికా ఫార్మా రంగం చైనాపై అధారపడటాన్ని తగ్గించేందుకు భారత్, ఇజ్రాయెల్తో సంబంధాలను విస్తరించాలని ఆయన అభిప్రాయపడ్డారు. కంప్యూటర్ చిప్స్ తయారీ కోసం ఉపయోగించే లిథియం వంటి ఖనిజాల దిగుమతి కోసం చైనాకు బదులుగా భారత్, బ్రెజిల్, చిలీ వంటి దేశాలను ఆశ్రయించాలని సూచించారు. ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల తయారీ కోసం ఉపయోగించే ఖనిజాల కోసం అమెరికా అధికంగా చైనాపైనే అధారపడుతోందని, ఫలితంగా ఎలక్ట్రిక్ వాహనాలపై అమెరికా అందించే సబ్సిడీలతో పరోక్షంగా చైనాకు లబ్ధి చేకూరుతుందని వివేక్ రామస్వామి తెలిపారు. దానికి బదులుగా ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల తయారీకి అవసరమైన మినరల్స్ను భారత్, 'బ్రెజిల్, చిలీ వంటి దేశాల నుంచి దిగుమతి చేసుకోవచ్చని సూచించారు. చిప్స్ తయారీలో చైనా ఆధిపత్యాన్ని తగ్గించేందుకు జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలతో వాణిజ్య సంబంధాలను పునర్వ్యవస్థీకరించుకోవాలని అభిప్రాయపడ్డారు.

## 6 నెలల చిన్నారిని సజీవంగా తినేసిన ఎలుకలు



అమెరికా ఇండియానాలో దారుణ చోటుచెసుకుంది. 6 నెలల చిన్నారిపై ఎలుకల గుంపు దాడి చేసింది.. సజీవంగా కొరికి చంపేసింది. పిల్లవాడు తన ఊయలలో హాయిగా నిద్రపోతున్నా సమయంలో పసిబాలుడిపై ఎలుకలు దాడి చేశాయి. పిల్లాడిని ఎలుకలు దాదాపు 50సార్లకు పైగా కరిచాయని.. కొరికివేయడమే కాకుండా శరీరాన్ని దారుణంగా తినేశాయని తెలుస్తోంది. మరుసటి రోజు ఉదయం రక్తం మడుగులో తడిసిన చిన్నారిని తల్లిదండ్రుల గమనించారు.

ఈ సంఘటన బుధవారం జరిగింది. పిల్లల తల్లిదండ్రులు డేవిడ్, ఏంజెల్ షోనాబామ్ రక్తం మడుగులో ఉన్న తమ కొడుకును చూసి అశ్చర్యపోయారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని తల్లిదండ్రులిద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. చిన్నారిని సరైన రీతిలో పట్టించుకోలేదని, నిర్లక్ష్యం చేస్తున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనలో నిందితుల్లో తల్లిదండ్రులే కాకుండా చిన్నారి అత్త డెలానియా థుర్మాన్ పేరు కూడా చేర్చారు. అదే ఇంట్లో నివసిస్తున్న డెలానియాను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

పిల్లాడి చెంపలు, ముక్కు, నుదురు, కాళ్ళు, చేతులు, తొడలు, కాలి వేళ్లపై ఎలుకలు కరిచిన గుర్తులు చాలా ఉన్నాయి.దీంతో చిన్నారికి చాలా రక్తస్రావం జరిగింది. పిల్లాడి కుడిచేతిని మోచేతి వరకు ఎలుకలు కొరికేశాయని పోలీసులు తెలిపారు. అతని వేళ్లలోని కొన్ని భాగాలకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఎముకలు బయటకు వచ్చాయి. ఈ సంఘటన తర్వాత.. పిల్లవాడిని వెంటనే ఇండియానాపొలిస్‌లోని ఆసుపత్రిలో చేర్చారు. ఈ ఘటన తర్వాత పోలీసులు పలు ఆశ్చర్యమైన విషయాలను బయట పెట్టారు. వారికి ఈ బాలుడి కంటే ముందు నలుగురు పిల్లలు ఉన్నట్లుగా గుర్తించారు. వీరు మాత్రమే కాకుండా మరో ఇద్దరు బంధువుల పిల్లలు కూడా వీరితోనే ఉంటున్నారు. ఈ కుటుంబం నివసించే ఇంట్లో చాలా అపరిశుభ్రత ఉందని తెలిపారు. ఇల్లంతా చెత్తాచెదారం, ఎలుకల గుట్టలతో నిండిపోయింది. ఇంట్లో ఉన్న చిన్నారిని ఎలుక కాటు వేయడం ఇదే మొదటిసారి కాదు. అంతకుముందు ఇంట్లోని మరో ఇద్దరు పిల్లలను నిద్రిస్తున్న సమయంలో ఎలుకలు తీవ్రంగా కరిచినట్లుగా పోలీసులు తెలిపారు.